

16లో

## రైతు అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 03, ఏప్రిల్ 2026 | 16 పేజీలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో వివాదాస్పద నిర్ణయాలు,ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గురువారం యూనివర్సిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు తరగతులను బహిష్కరించేందుకు ప్రయత్నించడం చర్చనీయాంశంగా మారినట్లు సమాచారం... అయితే విద్యార్థుల నిరసనను అణచివేసేందుకు కొందరు నాయకుల ముసుగులో ఉన్న వ్యక్తులు బెదిరింపులకు దిగినట్లు ఆరోపణలు లేకపోలేదు.



# కొలువు...

2లో

*శాతవాహనలో తరగతుల బహిష్కరణ సెగ...!*

*విద్యార్థుల స్వచ్ఛంద పోరాటం..*

*అడ్డుకునే ప్రయత్నంలో వైస్ చాన్సలర్....?*

*విద్యార్థులకు నయానా భయానా హితబోధ...!*

*ఎందుకా తాపత్రయం....?*



# తెలుపు...

## దళితులకు దక్కిన గౌరవం ఇదేనా.....?

యూనివర్సిటీ కేంద్రంగా వేధింపులు...!

కమిషన్‌ను ఆశ్రయించిన ప్రొఫెసర్



కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: దేశానికి స్వతంత్రం వచ్చి 80 ఏళ్ళు గడిచినా.. ప్రతి ఒక్కరికి సమోన్నత స్థాయి ఇవ్వాలని రాజ్యాంగం రచించి 75 ఏళ్లు గడిచినా.. సమాజంలో కుల మత వర్గ విభేదాలు ఉండ కూడదు అని పాఠ్య పుస్తకాల్లో ముద్రించినా.. నేటికీ పరిస్థితి మారడం లేదనే ఘటనలు తారసపడుతున్నాయి. సమాజంలో ఉన్నతంగా బ్రతకడానికి విజ్ఞానం అవసరమని, ప్రతి ఒక్కరు అక్షరాస్యత కలిగి ఉంటే బేధ భావాలు ఉండవని పాఠ్య పుస్తకాల్లో నూరిపోస్తున్న విద్యాలయాల్లో నేటికీ పరిస్థితి మారడం లేదు.

2లో



2లో

ధర్మపురి,ప్రభాతవార్త. మరో పది నిమిషాల్లో తమ ఇండ్లకు చేరుకొని,కుటుంబ సభ్యులతో కలిసి నిద్రించాల్సిన యువకులు రోడ్డు ప్రమాదానికి గురై, అక్కడికక్కడే ముగ్గురు యువకులు మరణించిన విషాద సంఘటన బుధవారం రాత్రి ధర్మపురి పట్టణంలో చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ధర్మపురికి చెందిన మాదాసు అమర్ నాథ్, అబ్బాపూర్ గ్రామానికి చెందిన పడాల రిశ్వంత్(16), రేచపల్లి గ్రామానికి చెందిన కోల మయాంక్ (15) అనే ముగ్గురు స్నేహితులు కలిసి జగిత్యాల్లో ఉంటున్న తమ స్నేహితులను కలవడానికి బుధవారం ఉదయం జగిత్యాల్ వెళ్లారు.

*ముగ్గురు యువకుల దుర్మరణం...*

*మరో 8మందికి గాయాలు*

# ధర్మపురిలో రోడ్డు ప్రమాదం...



## పవన సుతునికి పంచామృతాలు, పాలాభిషేకాలు

కొండగట్టులో ఘనంగా హనుమాన్ చిన్న జయంతి

అంజన్న సన్నిధిలో వేలాదిగా దీక్షా స్వాముల మాల విరమణలు

మల్యాల/ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో గురు వారం హనుమాన్ చిక జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక అలంకరణ జరిపి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.

2లో

## కొలుపు...

మొదటిపేజీ తరువాయి

### స్వచ్ఛందంగా విద్యార్థుల నిరసన:

గతంలో లైంగిక ఆరోపణలు, ఆర్థిక నేరాలకు పాల్పడి పోలీస్ రికార్డుల్లోకెక్కిన ఓ వ్యక్తిని తిరిగి విధుల్లోకి తీసుకోవడంపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.నేర చరిత్ర ఉన్న వ్యక్తి మాకు విద్యాబుద్ధులు ఎలా నేర్పుతారు.. అంటూ విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతుల బహిష్కరణకు పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది..ముఖ్యంగా విద్యార్థినిలు సదరు వ్యక్తి రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం.

### రంగంలోకి వీసి.. బుజ్జగింపులు, బెదిరింపులు..?

విద్యార్థులు నిరసనకు సిద్ధమవుతున్నారనే సమాచారం అందగానే యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ హుటాహుటిన కళాశాల ఆవరణకు చేరుకున్నట్లు తెలుస్తోంది. తరగతులను బహిష్కరించి బయటకు వస్తున్న విద్యార్థులను అడ్డుకుని,వారికి నయానా భయానా నచ్చజెప్పి తిరిగి తరగతి గదుల్లోకి పంపినట్లు తెలుస్తోంది. విద్యార్థులు సదరు వ్యక్తిని వద్దని మొత్తుకుంటున్నా.. బోధనా బాధ్యతలు అప్పగించమని మౌఖిక హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

### అసలు ఎందుకీ తాపత్రయం..?

కేవలం ఒకే ఒక్క వ్యక్తిని కాపాడేందుకు సాక్షాత్తు యూనివర్సిటీ అధికారి స్వయంగా రంగంలోకి దిగడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిన్నగాక మొన్న యూనివర్సిటీలో స్వయం ప్రకటిత నాయకులు హంగామా చేసినా పట్టించుకోని అధికార యంత్రాంగం, ప్రస్తుతం విద్యార్థుల నిరసనను ఆపేందుకు ఇంతలా తాపత్రయపడటం వెనుక ఆంతర్యం ఏమిటని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు.

భవిష్యత్తు తారలను తీర్చిదిద్దాల్సిన యూనివర్సిటీలో గత కొన్ని నెలలుగా జరుగుతున్న పరిణామాలు కేవలం ఒకే వ్యక్తి చుట్టూ తిరగడం చూస్తుంటే..ఆ ఏడుకొండలపై మమకారం కోసమేనా అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి... ఇప్పటికైనా ఈ విష యంపై ప్రభుత్వంతో పాటు,ఉన్నత విద్యా మండలి ప్రత్యేక దర్యాప్తు జరిపితే పూర్తి నిజానిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని శాతవాహన యూని వర్సిటీలో చర్చ కొనసాగుతుంది..ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపిస్తారో లేదో చూడాలి మరి...

### స్పందించని వైస్ చాన్స్‌లర్:

యూనివర్సిటీలో చోటుచేసుకున్న తాజా పరిణామాలపై వివరణ కోరేందుకు ప్రభాతవార్త వైస్ చాన్స్‌లర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా, ఫోన్ కాల్‌కు స్పందించలేదు.. అనంతరం ఈ విషయంపై యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ను ఫోన్‌లో సంప్రదించగా సైన్స్ విభాగంలో తరగతుల బహిష్కరణ జరగలేదని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు యథావిధిగా తరగతులకు హాజరవుతున్నారని,ఎటువంటి ఆటంకాలు లేవని ఆయన స్పష్టం చేశారు.

## తలుపు...

### దళితులకు దక్కిన గౌరవం ఇదేనా.....?
### యూనివర్సిటీ కేంద్రంగా వేధింపులు...!
### కమిషన్‌ను ఆశ్రయించిన ప్రొఫెసర్

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** దేశానికి స్వతంత్రం వచ్చి 80 ఏళ్ళు గడిచినా....ప్రతి ఒక్కరికి సమోన్నత స్థాయి ఇవ్వాలని రాజ్యాంగం రచించి 75 ఏళ్ల గడిచినా....సమాజంలో కుల మత వర్గ విభేదాలు ఉండకూడదు అని పాఠ్య పుస్తకాల్లో ముద్రించినా.. నేటికీ పరిస్థితి మారడం లేదనే ఘటనలు తారసపడుతున్నాయి. సమాజంలో ఉన్నతంగా బ్రతకడానికి విజ్ఞానం అవసరమని, ప్రతి ఒక్కరు అక్షరాస్యత కలిగి ఉంటే బేధ భావాలు ఉండవని పాఠ్య పుస్తకాల్లో నూరిపోస్తున్న విద్యాలయాల్లో నేటికీ పరిస్థితి మారడం లేదు.. విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన అధ్యాపకులు, ప్రొఫెసర్లకు సైతం అవమానం తప్పడం లేదు. యూనివర్సిటీ కేంద్రంగా గత మూడు రోజులుగా చోటు చేసుకుంటున్న దళిత ప్రొఫెసర్ పై వేధింపుల విషయం ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కి ఫిర్యాదు చేసేంతవరకు వెళ్ళింది. దళిత మహిళను అయినందుకే తనపై అర్బన్ నక్సలైట్ ముద్ర వేసి ఎదగకుండా చేస్తున్నారని కమిషన్‌కు గురువారం ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో ఆ ప్రొఫెసర్ పేర్కొన్నారు...

**ఆ పిర్యాదులోని పూర్తి సారాంశం ఆమె మాటల్లోనే..**

నేను,అనగా డాక్టర్ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో సోషియాలజీ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా విధులు నిర్వర్తిస్తున్నాను. గతంలో యూనివర్సిటీలో బాటనీ విభాగంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన పెంచాల శ్రీనివాస్ కొంతకాలంగా యూనివర్సిటీలో అశాంతికి కారణమవుతున్నాడు. పాఠాలు చెప్పాల్సిన పెంచాల శ్రీనివాస్ విద్యార్థినులను వేధించాడన్న ఆరోపణలపై కమిటీ వేసి, విచారణ జరిపి మెమో జారీ చేశారు. అలాగే వర్సిటీకి 12బీ హోదా రాకూడదంటూ యూజీసీకి లేఖ రాశాడు. ఈ విషయంపై వర్సిటీ ఉన్నతాధికారులు వేసిన విచారణ కమిటీలో రుజువు అయింది. దీంతో అతన్ని 2021లో యూనివర్సిటీ నుంచి తొలగించారు. తనకున్న రాజకీయ పలుకుబడితో తిరిగి యూనివర్సిటీలో 2026 ఏప్రిల్‌లో పార్ట్ టైం లెక్చరర్‌గా ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా విధుల్లో చేరాడు. గతంలో తను చేసిన తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకోకపోగా.. తనను ఉద్యోగం నుంచి తొలగించడానికి పలువురు దళిత ప్రొఫెసర్లు, దళిత విద్యార్థులు కారణమన్న అపోహలు పెంచుకుని కక్ష గట్టాడు.అదే కక్షతో కొన్ని వారాలుగా దళిత ప్రొఫెసర్లు, దళిత విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. దళిత ప్రొఫెసర్లు, దళిత విద్యార్థులను అర్బన్ నక్సలైట్లంటూ తనకు అనుకూలంగా ఉన్న పలువురు విద్యార్థి నాయకుల సాయంతో కిరాయి ఉద్యమాలు చేయిస్తున్నాడు. పెంచాల శ్రీనివాస్ చేరికను యూనివర్సిటీ విద్యార్థులు ముక్తకంఠంతో వ్యతిరేకించినా, యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఉమేశ్‌కుమార్ పట్టించుకోలేదు. పైగా వైస్ చాన్సలర్ సైతం పెంచాల శ్రీనివాస్‌ను ఈ విషయంలో ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తూ..సూరేపల్లి సుజాత, విద్యార్థి కరికె మహేశ్‌లకు దూరంగా ఉండాలంటూ స్వయంగా యూనివర్సిటీ హాస్టళ్ల తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. కొంతమంది విద్యార్థులను తన ఛాంబర్‌లోకి పిలిపించుకుని సూరేపల్లి సుజాత, కరికె మహేశ్ ల గురించి దుష్ప్రచారానికి పాల్పడుతున్నారు. ఇటీవలి కాలంలో నాకు వర్సిటీలో అదనపు బాధ్యతలుగా ఉన్న డీన్,ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పోస్టుల నుంచి అవమానకర రీతిలో వీసీ ఉమేశ్ కుమార్ తప్పించాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫోన్ చేసి దళిత ప్రొఫెసర్లు, విద్యార్థులను వేధించడం మానుకోవాలంటూ వీసీని హెచ్చరించినా.. వీసీ ఉమేశ్‌కుమార్ వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు రాలేదు. ఇంటర్నల్ రిజిస్ట్రార్‌గా అన్ని అర్హతలు ఉన్న నన్ను కాదని, బయటి నుంచి దాదాపుగా నెలకు రూ.3లక్షల వేతనానికి మరో వ్యక్తిని తీసుకువచ్చి రిజిస్ట్రార్‌ను చేయడం దళిత మహిళా ప్రొఫెసర్ కెరీర్‌కి అడ్డుతగలడమే. ఈ చర్య వర్సిటీకి ఆర్థిక భారంతో పాటు, దళిత వర్గాల అవకాశాలను దెబ్బ తీయడమే. అంతేకాకుండా సూరేపల్లి సుజాత విద్యార్థులకు క్లాసులు తీసుకోవడం లేదంటూ నాపై అసత్య ప్రచారాలు నిర్వహిస్తున్నారు. సీసీ కెమెరాలలో నిరంతరం చూస్తుండటంతో అకడమిక్ వాతావరణాన్ని దెబ్బతీస్తున్నారు. పెంచాల శ్రీనివాస్,వైస్ చాన్సలర్ ఉమేశ్‌కుమార్‌లు కలిసి వర్సిటీ వాతావరణాన్ని విద్యార్థుల ఆలోచనలను కలుషితం చేయడమే కాకుండా, దళిత ప్రొఫెసర్లు, విద్యార్థులలో ఆందోళనకర వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. వర్సిటీలో అర్బన్ నక్సలైట్లు ఉన్నారంటూ ప్రచారం చేయడంతో యూనివర్సిటీ ప్రతిష్ట మసకబారుతోంది. ఇదే తీరు కొనసాగితే.. వర్సిటీకి యూజీసీ నుంచి సహకారం విషయంలో ప్రతికూలత ఎదురయ్యే ప్రమాదాలు ఉన్నాయి. విద్యార్థులు,యూనివర్సిటీలను కాపాడాల్సిన అధికారులే విష ప్రచారం చేస్తే.. అది కూడా దళితవర్గాలను లక్ష్యంగా చేసుకుంటే.. అది ఖచ్చితంగా దళితుల పురోగతిని అడ్డుకున్నట్లే అవుతుంది. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎందుకంటే దళిత, బహుజన విద్యార్థులు ఉన్నత చదువుల వైపు మళ్లుతున్న సందర్భంలో ఇలాంటి పరిపాలికల దుశ్చర్య వల్ల ఒకతరం ఉన్నత విద్యకు దూరం అయ్యే ప్రమాదముంది. విశ్వవిద్యాలయాలు, జ్ఞానానికి, పరిశోధనలకు నిలయాలుగా ఉండాల్సిన చోట.. అవినీతికి, అక్రమాలకు, అకృత్యాలకు కేంద్రంగా మారడం శోచనీయం. కరీంనగర్ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ, యూనివర్సిటీలో దళిత ప్రొఫెసర్లు, దళిత విద్యార్థులతో రివ్యూ నిర్వహించాలని కోరుతున్నాం.యూనివర్సిటీలో రాష్ట్రంలోని గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుంచి ఉన్నత విద్య అభ్యసించేందుకు వచ్చిన కరికె మహేశ్ వంటి దళిత విద్యార్థులను భావజాలం ఆధారంగా అర్బన్ నక్సలైట్ అన్న విషప్రచారం చేస్తూ.. విద్యకు దూరం చేస్తున్నాడు.



### విద్యార్థులను విడదీస్తూ.. ఐక్యతను దెబ్బతీస్తూ..

పార్టీలు, భావజాలపరంగా విడదీసే కార్యక్రమాన్ని ఉన్నతాధికారులే స్వయంగా చేపట్టడం, అధ్యాపకులను వ్యతిరేకంగా ప్రోత్సహిస్తూ.. యూనివర్సిటీ అకాడమిక్ వాతావరణాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నారు. నిత్యం పోలీసు, కెమెరా, సెక్యూరిటీ నిఘాల మధ్య లైబ్రరీని మూసివేసి నిర్బంధ వాతావరణంలో ఉంచడం భవిష్యత్తులో వర్సిటీలో విద్యార్థులు చేరకుండా ఆటంకంగా మారే ప్రమాదముంది. శాతవాహన యూనివర్సిటీలో దళిత ప్రొఫెసర్లు, దళిత విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న అకృత్యాలపై సమగ్ర విచారణ జరిపి పెంచాల శ్రీనివాస్ మీద అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోగల రని ప్రార్థన. గతంలోనూ ఇతనిపై పాత వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ మల్లేశం సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంగా అట్రాసిటీ కేసు నమోదైంది. పెంచాల శ్రీనివాస్‌పై గతంలో పలు బ్యాంక్ ఫ్రాడ్ కేసులు నమోదవడంతో పాటు జైలు శిక్ష అనుభవించాడు. అయినప్పటికీ దళితులను వేధించే విషయంలో అతని తీరు మారడం లేదు, వెంటనే ఇతనిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. అతన్ని ప్రోత్సహిస్తున్న అధికారులపై విచారణ జరిపించాలని, తనకి న్యాయం చెయ్యాలని ప్రొఫెసర్ సుజాత పేర్కొన్నారు.



# ధర్మపురిలో రోడ్డు ప్రమాదం...

### ముగ్గురు యువకుల దుర్మరణం... మరో 8మందికి గాయాలు

**ధర్మపురి,ప్రభాతవార్త.** మరో పది నిమిషాల్లో తమ ఇండ్లకు చేరుకొని,కుటుంబ సభ్యులతో కలిసి నిద్రించాల్సిన యువకులు రోడ్డు ప్రమాదానికి గురై, అక్కడికక్కడే ముగ్గురు యువకులు మరణించిన విషాద సంఘటన బుధవారం రాత్రి ధర్మపురి పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ధర్మపురికి చెందిన మాదాసు అమర్ నాథ్, అబ్బాపూర్ గ్రామానికి చెందిన పడాల రిశ్వంత్(16), రేచపల్లి గ్రామానికి చెందిన కోల మయాంక్ (15) అనే ముగ్గురు స్నేహితులు కలిసి జగిత్యాల్లో ఉంటున్న తమ స్నేహితులను కలవడానికి బుధవారం ఉదయం జగిత్యాల్ వెళ్లారు. సదరు ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై రాత్రివేళ తిరుగు ప్రయాణమయ్యారు. ధర్మపురి శివారుకు చేరుకోగానే ధర్మపురి నుండి జగిత్యాల వైపు వెళ్తున్న సిమెంట్ లోడ్ తో ఉన్న ఏపీ15 బి ఎస్ 8585 నంబర్ గల లారీ వేగంగా యువకులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా ముగ్గురు యువకులు బైక్ పై నుండి పడిపోయి అక్కడికక్కడే మరణించారు. ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన అనంతరం లారీ అదుపుతప్పి రోడ్డుపై వెళ్తున్న ఆటోను ఢీకొట్టగా, ఆటోలో ప్రయాణిస్తున్న 8 మంది హనుమాన్ భక్తులకు గాయాలు కాగా, వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పారిపోగా, లారీ నడిపిన డ్రైవర్ మహారాష్ట్రకు చెందిన సయ్యద్ ఖాసీం బాసుమియా గా గుర్తించినట్టు స్థానిక సిఐ రాంనర్సింహారెడ్డి తెలిపారు. ధర్మపురి చెందిన మాదాసు లచ్చన్నకు నలుగురు సంతానం కాగా, గతంలో ఓ కుమారుడు, ఇద్దరు కూతుళ్లు అనారోగ్యంతో మరణించగా, ఉన్న ఒక కుమారుడైన అమర్ నాథ్ ను అల్లారుముద్దుగా చూసుకుంటున్నారు. కాగా తను కూడా రోడ్డు ప్రమాదంలో మరణించడంతో లచ్చన్న కుటుంబం శోక 'సముద్రంలో మునిగిపోయింది. అలాగే రిశ్వంత్,, మయాంకుల అమ్మ మ్మలు ధర్మపురి వాస్తవ్యులు కావడంతో ఇట్టి ప్రమాద సంఘటనతో ధర్మపురిలో విషాదం చోటు చేసుకుంది.. లచ్చన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, రగడ సానుభూతిని తెలిపారు.

## పవన సుతునికి పంచామృతాలు, పాలాభిషేకాలు

### కొండగట్టులో ఘనంగా హనుమాన్ చిన్న జయంతి
### 15 వేల మందితో గిరి ప్రదర్శనలు
### అంజన్న సన్నిధిలో వేలాదిగా దీక్షా స్వాముల మాల విరమణలు



**మల్యాల/ ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో గురువారం హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక అలంకరణ జరిపి పంచామృత అభిషేకాలు నిర్వహించారు, అంతేకాకుండా శ్రీ స్వామి వారికి తమల ఆకు, పూల ఫల పండ్ల తో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు, జయంతి పురస్కరించుకొని ఆలయంలో ఉదయం నుండే భక్తులు దర్శనాలకు బారులు తీరి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, మరోవైపు పౌర్ణమి పురస్కరించుకొని కొండ కింద గల ఆంజనేయ స్వామి విగ్రహం నుండి 15,000 మంది భక్తులతో 39 వ గిరి ప్రదక్షణ ఘనంగా నిర్వహించారు, గిరి ప్రదక్షిణలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు దీక్ష స్వాములు మహిళలు కూడా పాల్గొన్నారు, శ్రీరామ జయ రామ నగర సంకీర్తన లతో వీరంతా కొండపైకి చేరుకుని స్వామివారి సన్నిధిలో దర్శనాలు చేసుకున్నారు, ఇదిలా ఉండగా జయంతి ఉత్సవాలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు, ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు రాష్ట్రంలోని నలుమూలల నుండి హనుమాన్ దీక్షలు స్వీకరించిన భక్తులు తమ దీక్షల విరమణకు అంజన్న సన్నిధికి భారీ సంఖ్యలో చేరుకుంటున్నారు, అంజన్న జయంతి రోజే మాల విరమణ చేసుకుంటే శ్రేష్టమని 11, 21, 31 రోజుల దీక్షలు చేపట్టిన భక్తులు మాల విరమణ కు అంజన్న సన్నిధిలో తమ మొక్కలు చెల్లించుకొని దీక్షలు విరమించేందుకు బాల స్వాములు, దీక్షలు చేపట్టిన స్వాములు పాదయాత్రలతో కొండగట్టుకు చేరుకుంటున్నారు, ఈ సందర్భంగా ప్రత్యేకించి ఏర్పాటు చేసిన మాల విరమణ కేంద్రంలో స్వామివారి సన్నిధిలో దీక్షలు నిర్వహించుకుంటున్నారు, కాగా జయంతికి వచ్చే భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, మంచినీరు అందిస్తున్నయి, వేల సంఖ్యలో భక్తులు కొండపైకి చేరుకోవడం తో కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గాలన్ని రద్దీగా మారాయి, కొండపైన ఆల్లయాలో కూడా భక్తుల రద్దీ తో ఆలయ పరిసరాలన్నీ రద్దీమయమ య్యాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టారు,

# ప్రజల సమస్య పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## -ప్రభుత్వ విప్ విజయ రమణారావు

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం రూపునారాయణ పేట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్బంగా ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణా రావు గారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500/ రూపాయలకు గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్ల కొనుగోలు 500 బోనస్, చేయూత పెన్షన్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణలక్షి ్మ /షాది ముబారక్ చెక్కులు, కొత్తరేషన్ కార్డులు అందించడం జరిగిందని అలాగే నూతన పథకాలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ఆర్థిక సహాయం,ఇంటర్మీడియట్



వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం కల్పించడం జరుగుతుంది. దివ్యంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టేడ్ మోటరైజ్డ్ వాహనలు పంపిణి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చేరవేసేలా ప్రభుత్వ కృషి చేస్తుందని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అవగాహనా కల్పించారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఏడి,ఎంపీడీఓ అనిల్ రెడ్డి, ఎంఈఓ వై రమేష్ గ్రామ సర్పంచ్ బొంగోని రమ శ్రీనివాస్,ఉపసర్పంచ్ జిలుక స్వప్న సంతోష్, మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభలు ఏర్పాటు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని గ్రామ పంచాయతీల ఆవరణలో గురు వారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పా లన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలో పాల్గొన్న సర్పంచులు,స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తేలుకుంట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభ లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500/ రూపాయలకు గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్ల కొనుగోలు 500/ బోనస్,చేయూత పెన్షన్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,కళ్యాణలక్ష్మి /షాది ముబారక్ చెక్కులు,కొత్తరేషన్ కార్డులు అందించడం జరుగుతుంది.అలాగే నూతన పథకాలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ఆర్థిక సహాయం,ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం,మధ్యాహ్న భోజనం కల్పించడం,దివ్యంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టేడ్ మోటరైజ్డ్ వాహనలు పంపిణి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చేరవేసేలా ప్రభుత్వ కృషి చేస్తుందని, గ్రామ ప్రత్యేక అధికారి తోట లక్ష్మి ఐసిడిఎస్ సూపర్వైజర్ అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,గ్రామ పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రత్యేక అధికారి ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట లక్ష్మి, గ్రామపంచాయతీ అధికారి సతీష్, మహిళలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షణ ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో గురువారం రోజున శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదర్శన పౌర్ణమి సందర్భంగా ప్రారంభించారు. ప్రతి పౌర్ణమి రోజు గిరి ప్రదర్శన అనేది ఉంటుందని, కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పెద్దాపూర్ గ్రామ సర్పంచ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొట్టుముక్కల రవీందర్ రెడ్డి రజిని, అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,బాలరాజు పల్లి సర్పంచ్ కుంటూరి అంజమ్మ లక్ష మ్రయ్య, పసునూటి శ్రీనివాస్, కొక్కుల రాజమోళి,శాంతన్ రెడ్డి,లక్ష మ్రణ్ పండి తులు కృష్ణమాచార్యులు,గ్రామ ప్రజలు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

హత్యాయత్నం కేసులో నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ గోదావరిఖని అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు గురువారం తీర్పునిచ్చింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ వివరాల ప్రకారం.. గోదావరిఖని హనుమాన్ నగర్‌కు చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి జంగిలి మొగిలి, ఏసీ కంప్రెషర్ ఔటర్ బాక్స్ విషయంలో గతంలో జరిగిన గొడవను మనసులో పెట్టుకుని 2022 సెప్టెంబర్ 13న ఫిర్యాదుదారుడి ఇంట్లోకి చొరబడ్డాడు. తనతో తెచ్చుకున్న కత్తితో ఫిర్యాదుదారుడి కుమారుడి కడుపులో పొడిచి హత్యాయత్నానికి పాల్పడగా, అడ్డువచ్చిన వారి మామను కూడా ఛాతిపై పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటనపై గోదావరిఖని 1 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. అప్పటి ఎస్సై స్వామి విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్ ఇరుపక్షాల వాదనలు విని, నిందితుడు నేరం చేసినట్లు రుజువు కావడంతో మూడేళ్ల జైలు శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించారు. ఈ కేసులో సాక్షులను ప్రవేశపెట్టి నేరాన్ని నిరూపించడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ చలికెల పద్మజ కీలక పాత్ర పోషించారు.

## కాల్వ శ్రీరాంపూర్‌లో గ్రామ సభ నిర్వహణ

**సుల్తానాబాద్ (కాల్వ శ్రీరాంపూర్) ప్రభాతవార్త:**ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన 99 రో జుల కార్యక్రమం లో భాగంగా గురు వారం కాల్వ శ్రీరాం పూర్‌లో గ్రామ సభను నిర్వహిం చారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ బంగారి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభలను నిర్వహి స్తున్నట్లు తెలిపారు.మండల ప్రత్యేక అధికారి శ్రీమాల మాట్లాడుతూ ప్రభు త్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.వార్డ్ సభ్యులు దుస్స సౌందర్య, కానుగంటి రాజేందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏర్పడి మూడు నెలలు గడిచిన నేపథ్యంలో పరిశుభ్రత పనులు



నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ముందుకు తీసుకొచ్చే సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.గ్రామ సభలో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, విద్యా కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సతీష్ కుమార్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, వార్డ్ సభ్యులు, హెల్త్, విద్య, విద్యుత్, రెవిన్యూ శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వెలుగు సిబ్బంది, మీడియా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, మాజీ ఎంపీటీసీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వృద్ధురాలు మెడలో నుండి బంగారు గొలుసు చోరీ

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలో కోనేరు సమీపాన గల వీధిలో ఓ వృద్ధురాలు నడుచుకుంటూ వెళుతుండగా, గుర్తు తెలియని దుండగుడు ఆమె మెడలో నుండి బంగారు గొలుసును లాకెళ్లిన సంఘటన గురువారం సాయం త్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురికి చెందిన మాదాసు గుండమ్మ (70) కోనేరు వీధిలో గల ఓ ఇంటిలో ప్రతిరోజు పనిచేయడానికి వెళుతుంది. ఎప్పటిలాగే సదరు వృద్ధురాలు వెళ్తుండగా గుర్తుతెలియని దుండగుడు ఆమె మూతికి ఓ.గుడ్డను అదిమి పట్టి,మెడలో ఉన్న సుమారు 2 తులాల బంగారు గొలుసును లాక్కె ళ్ళాడు. చోరీకి పాల్పడి వెళ్తున్న సమయంలో నిందితుడి ఫోటోను వీధిలోని ఓ సీసీ కెమెరాలు గుర్తించినట్టు తెలిసింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సీసీ ఫుటేజ్డ్ లను పరిశీలిస్తున్నారు.

## ఆటో బోల్తా.. డ్రైవర్ మృతి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆవాది జమ్మికుంట సమీపంలో గల పెద్దంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ప్రయాణిస్తున్న ఆటో అకస్మాత్తుగా అదుపు తప్పి బోల్తాపడడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన తేలుకుంట్ల శ్రీనివాస్‌గా గుర్తించినట్లు తెలిపారు. ఆటోలో జమ్మికుంట నుండి పోతిరెడ్డిపేటకు బయలుదేరి వెళ్తుండగా మార్గమధ్యంలో పెద్దపల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న మూల మలుపు వద్ద ఆటో ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయి అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో శ్రీనివాస్ తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రమాధాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆటోలో శ్రీనివాస్ మినహా ప్రయానికులు ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమ్నాద తప్పింది.శ్రీనివాస్ మృతితో పోతిరెడ్డిపేట గ్రామంలో విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరివేసుకొని మహిళా మృతి

గంగాధర,ప్రభాత వార్త :

మండల పరిధిలోని మధురానగర్ గ్రామానికి చెందిన దూస లత ్ర (45) తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై వంశీకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృతదేహాన్ని పంచనామా నిర్వహించి ,పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. కుటుంబ సభ్యులు, స్థానికుల ప్రకారం, ఆత్మహత్య చేసుకున్న మహిళ గత సంవత్సర కాలంగా మానసిక స్థితి సరిగా లేక బాధపడుతున్నదని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా నయం కావడంలేదని .బుధవారం సాయంత్రం వరకు బాగానే ఉన్న మహిళ గురువారం ఉదయం మహిళ పడుకున్న గది తలుపు తియ్యకపోయేసరికి అనుమానంతో మహిళ భర్త గది తలుపు లు పగులగొట్టి చూసేసరికి ఇంట్లో కిటికీ ఉన్న వైర్ తో ఉరిపెట్టుకొని చనిపోయి ఉన్నట్లు మహిళ భర్త శంకరయ్య పిర్యాదు చేయగా,ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

రామడుగు ప్రభాత వార్త :



రామడుగు మండలం వెధిర గ్రామానికి చెందిన తోరికొండ నారాయణ (72)గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు వివరాల్లోకి వెళితె .వేదిర గ్రామం కోనరావుపేట స్టేజి సమీపంలో రోడ్డు దాటుతున్న మృత్తున్ని వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని కుమారుడు బాలకృష్ణ పోలీస్ లకు ఇచ్చిన ఫిర్యాదు లో పెర్కొన్నాడు . పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ఆయా ఆలయాల అర్చకులు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్డులో గల హనుమాన్ దేవాలయంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి ఆంజనేయస్వామిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో గల



ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ ఆంజనేయ స్వామి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, 17వ వార్డు కౌన్సిలర్ సోగ్రాబి, మహాదేవస్వామి ఆలయ చైర్మన్ చెన్నవేని రాములు, మాజీ చైర్మన్ పిట్టల నరేష్, హనుమాన్ దేవాలయ ఈఓ యం విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు, ఆలయాల ధర్మకర్తలు హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నా రు. ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ స్థానిక బస్టాండ్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేశారు.




## బిసి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను విమర్శిస్తే ఊరుకోం

**కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పై మండిపడ్డ జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కి రాజ్యాంగంపై కానీ శాసనసభ నిబంధనలపై గాని ఈ రోజు వరకు అవగాహన ఏర్పడలేదని, ఆయనకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రజా పాలన పూర్తిగా అర్థం కావడంలేదని అర్థం అయి ఉంటే కోరుట్ల ఎమ్మెల్యే వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసును అర్థరహితంగా విమర్శించడన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి బూతు పదాలతో విమర్శలు చేశాడని, హరీష్ రావు ను కించపరిచే విదంగా మాట్లాడాడని అసత్య ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు దేశానికి స్వాతంత్రం వచ్చిన కొత్తలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తే నేటికీ చెక్కుచెదరకుండా ప్రజానీకానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇలాంటి ప్రాజెక్టులు భారతదేశంలో వేల సంఖ్యలో లక్షల సంఖ్యలో కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించాయన్నారు.

## కార్మికులకు నష్టపరిచే నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ బ్లాక్ డే రద్దుకై నిరసన

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :**




కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చట్టాల మార్పు పేరుతో కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను వెంటనే నిలిపివేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈనెల ఒకటి నుండి లేబర్ కోడులను వ్యతిరేకిస్తూ బ్లాక్ డే నిరసనను ఏఐటీయూసీ, ఐఎఫ్టియు కార్మిక సంఘాలు నిరసన, ధర్నా చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి స్వాతంత్రంనకు పూర్వం ప్రభుత్వాలతో కొట్లాడి 44 కార్మిక చట్టాలు పోరాడి సాధించుకున్నామని పేర్కొన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికు చట్టాల మార్పు పేరుతో కార్మికుల హక్కుల ఆవరణకు కోరుకుంటూ 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడలు తీసుకువచ్చి పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చుకొని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు చింత భూమేశ్వర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం, సీనియర్ నాయకులు ఎండి మోలానా, ఎండి మోహిన్, బీడీ కార్మికులు, ఎంఏ ఖలీమ్, రాజేశం తదితరులు పాల్గొన్నారు

## గ్రామసభలో నిధుల వినియోగంపై వివాదం పారదర్శకతపై సభ్యుల ఆగ్రహం

**మేడిపల్లి, ప్రభాతవార్త:**



మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అభివృద్ధి నిధుల వినియోగంపై తీవ్ర చర్చ జరిగింది. ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులకు సరైన సమాచారం ఇవ్వకుండా నిధులు ఉపసంహరించుకుంటున్నారని సభ్యులు ఆరోపిస్తూ గ్రామ కార్యదర్శి, సర్పంచ్‌ను నిలదీశారు. సభలో పలువురు సభ్యులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలని, ముందస్తు సమాచారం ఇవ్వకుండా తీసుకునే నిర్ణయాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ అంశంపై సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకోవడంతో సభలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, ఈ తరహా ఘటనలు ఇకపై పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని గ్రామ కార్యదర్శి హామీ ఇచ్చారు. గ్రామస్థాయి పరిపాలనలో పారదర్శకత, సమన్వయం కీలకమని అధికారులు గుర్తుచేస్తూ, ఇటువంటి సంఘటనలపై సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు తెలుపుతున్నారు.

## భీమారం మండలంలో ఘనంగా గ్రామ సభలు

**- 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికపై అవగాహన**



**భీమారం, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భీమారం మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం రోజున గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగిన ఈ సభలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభలో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అధికారులు తెలియజేశారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. అలాగే అల్పాహార పథకం ప్రీప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విస్తరణ, ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు పొడిగింపు వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటర్మీడియట్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాల అందజేత, పంటల వైవిధ్యాకరణ, ప్రకృతి సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలపై ఎంపీడీవో వివరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేందుకు సభకు హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సభల సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై పోస్టర్లను విడుదల చేసి ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళలు, పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన స్వాములు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా మానవత్వాన్ని చాటుతూ కట్లకుంట గ్రామానికి చెందిన కోటగిరి బాలగౌడ్ నిలయం స్వాములు నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన రొండి జల కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవన పోరాటం సాగిస్తోంది. కుటుంబంలో ఒక చిన్నారి ఉండటంతో వారి పరిస్థితి మరింత విషమంగా మారగా, ఇలాంటి క్లిష్ట పరిస్థితిని గమనించిన స్వాములు, ఎలాంటి ఆహ్వానం లేకుండానే స్వయంగా ముందుకు వచ్చి ఆ కుటుంబానికి సహాయం అందించారు. ఈ సందర్భంగా 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. కోటగిరి బాలగౌడ్ నిలయం స్వాములు చేసిన ఈ సేవను గ్రామస్తులు ప్రశంసిస్తూ, మానవత్వానికి ఇది మంచి ఉదాహరణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**



**కోరుట్ల, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ అన్ని వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గత 24 నెలల్లో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు రైతుబంధు రైతు బీమా ఇందిరమ్మ ఇండ్లు మహాలక్ష్మి ్ర గృహజ్యోతి గ్యాస్ సబ్సిడీ చేయూత పింఛన్లు కళ్యాణ లక్ష్మి ్ర వంటి పథకాలతో పాటు ఇందిరా మహిళా శక్తి కింద వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తోందని గత పది సంవత్సరాలుగా పేద మధ్యతరగతి ప్రజలు ఎదురుచూసిన రేషన్ కార్డులను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులను గుర్తించి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేసిందని ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు ల ఆఫీసర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

ప్రజాపాలన తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం జిల్లాలోని సిర్పూర్‌టి మండలం మేడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు నరసింహా, ఈ ఈ ధర్మేంద్ర లతో కలిసి హాజరై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారుల ద్వారా చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పెండింగ్ లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించడం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. వ్యవసాయం, అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు,



ఉపాధి హామీ పనులు, ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనుల నిర్వహణ, పారిశుద్ధ్య అమలు, త్రాగునీటి సరఫరా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

-రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని కొరండ్లపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కొరండ్లపల్లెలో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి గ్రామంలో మిగతా అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని నేరెళ్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న మంత్రి గ్రామస్తుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి నేరెళ్ల గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.134.90 కోట్లను అందించడం జరిగిందని పేర్కొన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగా నేరెళ్ల గ్రామంలో రూ.200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తున్నామని అన్నారు.ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలాసలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక గ్రామ సభ

హాజరైన జిల్లా కలెక్టర్

జగిత్యాలరూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిప్రజా పాలన ప్రగతి ప్రణాళికఖిలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా పోలాస గ్రామంలో ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు,ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్షి ్మ,షాదీ ముబారక్,కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి అంశాలపై లబ్ధిదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. పథకాల అమలులో ఎదురవుతున్న సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు.సభలో పాల్గొన్న లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలు తమ కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని,తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.ఈ పథకాల వల్ల క్షేత్రస్థాయిలో సామాన్యులకు అందుతున్న ప్రయోజనాలను ప్రజలు కలెక్టర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రత్యేక అధికారి,జగిత్యాల రూరల్ ఎంపీడీవో,గ్రామ సర్పంచ్,ఇతర ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ,సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడమే ఈ ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

పోలాస జెడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా



గురువారం జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామంలోని జెడ్పిహె చ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.లాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో డి.ఈ. వో. కె. రాము , తహసీల్దార్ వరంధన్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నల్ల మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన నల్ల మనోహర్ రెడ్డిని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు పాల్గొని మాట్లాడుతూ, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన బాధ్యతలు స్వీకరించిన మనోహర్ రెడ్డి పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు.మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, బీజేపీ జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, లంక శంకర్, ఎల్లంకి రాజన్న, పాసేడ్ల రవి, ఎనగందుల సతీష్, గుడ్ల వెంకటేష్, పల్లె ఓదెలు, పవన్, పెర్కా రమేష్, మారం రమేష్, దొంగల శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, ఎలవేణి శ్రీనివాస్, ఎగుర్ల గట్టయ్య, కిరణ్, మ్యాకల శ్రీనివాస్, బుర్ర సతీష్ గౌడ్, నూనె మహేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరై నూతన బాధ్యతలు స్వీకరించిన మనోహర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు

సుల్తానాబాద్(కాల్వశ్రీరాంపూర్)ప్రభాతవార్త:



వీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్దలు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ ప్రజల స్వాభిమానానికి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి యువతకు మార్గదర్శకమని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దమనుషులు భూషణ వేన లక్ష ్మయ్య, బొబ్బిలి రాజయ్య, సర్పంచ్ బంగార రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, కలవల శ్యామ్, జనగామ అన్వేష్, ఎనగంటి రవి, మెట్ట శ్రీశైలం, పొట్యాల మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పని కౌన్సిలర్

బాధితుడికి సొంత డబ్బులతో పెన్షన్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ మానవత్వాన్ని చాటుకున్నారు. వార్డుకు చెందిన వేల్పుల రాజేశం కాలు ఇన్ఫెక్షన్ కారణంగా మోకాలి వరకు తొలగించాల్సి రావడంతో విషయం తెలుసుకున్న సంపత్ బాధితుడిని పరామర్శించారు. ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరయ్యే వరకు ప్రతి నెల తన సొంత నిధులతో రెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానని గతంలో ఇచ్చిన హామీ మేరకు గురువారం నగదును అందజేశారు. వార్డు ప్రజల కష్టాల్లో ఎల్లప్పుడూ తోడుంటానని, అర్హులైన వారు సమస్యల పరిష్కారం కోసం సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు వేల్పుల రాజేశం, భూతగడ్డ తిరుపతి, మోటం శంకర్, మోటం ఆశాలు, వేల్పుల కనుకయ్య, గంగుల సంతోష్, వేల్పుల సంతోష్, యాదగిరి నర్సయ్య పాల్గొన్నారు.



## సింగరేణి క్రీడాకారుల ఘన విజయం

కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధన

గోదావరిఖని, ప్రభాతవార్త:

చివరి వారంలో ధన్బాద్‌లో నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సింగరేణి క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని అందుకున్నారు.వెటరన్ 45 పైబడిన పురుషుల సింగిల్స్ విభాగంలో ఏ.బీ. హరినారాయణ, డీజీఎం (ఫారెస్ట్రీ), శ్రీరాంపూర్ ఫైనల్‌లో విజయం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. అదే ఉత్సాహంతో వెటరన్ 45+ డబుల్స్ విభాగంలో కూడా హరినారాయణ, పోగుల శంకరయ్య (జనరల్ అసిస్టెంట్, కేటీకే1, భూపాలపల్లి ఏరియా) జోడీగా పోటీ చేసి బంగారు పతకాలను సాధించారు.కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లిన ఈ విజయంపై అధికారులు, సహచరులు హర్షం వ్యక్తం చేశారు. విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.



# అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తా

**-సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని,బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేసారని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెటుపల్లి పట్టణ,మండలానికి చెందిన 86 మంది లబ్ధిదారులకు రూ.22,58,000/ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ గురువారం లబ్ధిదారులకు అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని,పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి, అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందేలా సీఎం రిలీఫ్ ఫండ్‌ను సమర్థవంతంగా అమలు చేశారని పేర్కొన్నారు.ప్రతి కుటుంబం సంక్షేమం కోసం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు



రాష్ట్ర ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకువచ్చాయని,ఆ పది సంవత్సరాల వైభవాన్ని గుర్తుచేసుకుంటూ,అదే అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,ఆత్మకూర్, జగ్గాసాగర్ సర్పంచ్ లు చిట్యాల రాజార్నా,ఉప సర్పంచ్ కసాడి తిరుపతి, నాయకులు బంగారుకాళ్ళ కిశోర్,జోగ జగదీశ్వర్,జిమ్ జావిద్,చౌటుపల్లి అంజయ్య,పీసు తిరుపతి, స్థానిక ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకే వార్డు సభల నిర్వహణ

**-మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి**

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకే వార్డు సభల నిర్వహణ చేపడుతున్నామని మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 26 వార్డులలో నిర్వహించిన వార్డు సభల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం వార్డ్



సభలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పథకాల వివరాలు అర్హతలు దరఖాస్తు విధానం వంటి అంశాలను అధికారులు ప్రజలకు వివరిస్తారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓం కార్ నవీన్, ఆయా వార్డు కౌన్సి లర్లు, ఎలక్ట్రిసిటీ శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా సంఘాలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు

మారు మోగిన హనుమాన్ నామస్మరణ





**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**మెటుపల్లి డివిజన్ పరిధిలో హనుమాన్ జన్మోత్సవం ఘనంగా నిర్వహించగా..హనుమాన్ దీక్షా స్వాముల హనుమాన్ నామస్మ రణతో గురువారం ఆంజనేయస్వామి ఆలయాలు మారుమ్రోగాయి. ఈసంద ర్భంగా ఆంజనేయస్వామి ఆలయాల్లో మనంగా పూజలు నిర్వ హించి, జయంతోత్సవాలు నిర్వహించారు.మెటుపల్లి పట్టణంలోని కాశీ భాగ్,గోల్ హను మాన్,వాసవి కన్యకపరమేశ్వరి ఆలయం,వీరబ్రహ్మంగారి ఆలయం,ఖాదీ ఆవరణతో పాటు,మండలంలోని బండ లింగాపూర్ గండి హనుమాన్,వెల్లుల్ల,రామ్నచద్రం పేట,జగ్గాసాగర్,ఆత్మనగర్, ఆత్మకూర్ గ్రామాల్లో హనుమాన్ జన్మోత్సవ వేడుకలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.పట్టణంలో ఖాశీబా గ్,గండి హనుమాన్ ఆలయాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయంలో పురోహితులు చక్రపాణి మాధవచార్యులు,శ్రీవర్ధన్ ల వేదమంత్రోచ్చారాణ మధ్య శ్రీ సీతారాములా కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ,తహసీల్దార్ నీత,గండి హనుమాన్ ఈ ఓ ముద్దం విక్రమ్ గౌడ్,చైర్మన్ రామనుజం రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, దేవాదాయ సిబ్బంది,హనుమాన్ దీక్షా స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో వార్డు సభలు నిర్వహణ

-ప్రజల సమస్యల స్వీకరణ

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా వార్డు సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమం 19, 21, 26 వార్డులకు సంబంధించిన ప్రజలతో కలిసి గురువారం 26వ వార్డులోని ఆరెకటికే సంఘం భవనంలో జరిగింది.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలు, అవసరాలను తెలియజేస్తూ పలు దరఖాస్తులను సమర్పించారు. ముఖ్యంగా వృద్ధాప్య పింఛన్, వితంతు పింఛన్, వికలాంగుల పింఛన్, ఆసరా పింఛన్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, అంత్యోదయ కార్డుల కోసం దరఖాస్తులను 26వ వార్డు కౌన్సిలర్ బొడ్ల రమేష్‌కు అందజేశారు.ఈ



సందర్భంగా కౌన్సిలర్ బొడ్ల రమేష్ మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన అన్ని దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ బొడ్ల ఆనంద్, 21వ వార్డు కౌన్సిలర్ అజీమ్, మున్సిపల్ అధికారులు, యు డి ఆర్ ఐ అధికారి సంతోష్, వార్డు ఆఫీసర్ విజయ్, ఏఎన్ఎం ఆర్పీలు, బిఎల్ వోలు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## నిరుపేద మహిళ వివాహానికి అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వారి చేయూత

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టణంలోని రేగుంటలో నివాసం ఉంటున్న బక్కురి విష్ణుప్రియ కు వివాహం నిర్చయం అవగా.. తండ్రిని కోల్పోయి పేదరికంతో బాధపడుతున్న విష్ణుప్రియ గురించి రేగుంట ప్రజలు అమ్మా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకురాగా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం 120 మందికి బోజనాలకు సరిపడా బియ్యం, కూరగాయలు,వంట నూనె, ఇతర వస్తువులతో పాటు పెళ్లి కూతురుకు పట్టు చీరని అందించారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి 13వ వార్డు కౌన్సిలర్ అజయ్ గుడికందుల,అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్, పురాణం రాజేందర్, తారి రాజశేఖర్,కోలా గంగరెడ్డి, పుదరి నాగరాజ్, బాల్కు రాకేశ్, అశోక్ గుడికందుల, పుదారి చిన్న నర్సయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.ట్రస్ట్ సభ్యులకు వధువు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన జువ్వాడి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని మురళీకృష్ణ దేవాలయంలో హిందూ సమ్మేళన సమితి ఆహ్వాన పత్రికను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు,మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి,హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు కంబంపాటి కిరణ్ లతో కలిసి హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికను గురువారం ఆవిష్కరించారు. ఏప్రిల్ 12 సాయంత్రం ఐదు గంటలకు మెట్పల్లి స్టేడియంలో జరిగే హిందూ సమ్మేళ్ననలో ప్రతి ఒక్క హిందువు పాల్గొని, విజయవంతం చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్,కౌన్సిలర్ లు, నాయకులు మాసుల ప్రవీణ్,అజయ్,బొడ్ల ఆనంద్ బత్తుల నరేష్,మ్యాడం గోపి, వడ్డేపల్లి చిన్నయ్య,తిపిరెడ్డి అంజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



హనుమాన్ జన్మ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని హనుమాన్ నగర్ లో గల అభయ హస్త హనుమాన్ ఆలయం వద్ద భక్తులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తులకు కట్ చేసిన పండ్లను అలాగే మజ్జిగను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్, నాయకులు జరుపుల రాయల్, పాంపాటి ఆనంద్, ధర్మపురి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాసుర శ్రీనివాస్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఖరీదు వ్యాపారి సుర శ్రీనివాస్ ను జగిత్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నామినేట్ అయిన సందర్భంగా గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశాడు.ఈ సందర్భంగా డైరెక్టర్ సుర శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పదవి నాకు మరింత బాధ్యత పెంచిందని రైతుల పక్షాన నిలిచి నిబద్ధతతో ఉంటానని పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల పట్టణ వైశ్య ప్రముఖులు, మిత్రులు హర్షం వెలిబుచ్చారు.



## నిరసనల మధ్య కొనసాగిన గ్రామసభలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండలములోని వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామ సభలు రసాభసగా జరిగాయి.మండలములోని గాలిపెల్లి గ్రామములో జరిగిన గ్రామ సభకు జడ్పీ సీ ఈ వో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మండలంలోని ఎక్కువ గ్రామాల్లో గ్రామ సభ ప్రశాంతంగా ముగిసిన,ఒకటి రెండు గ్రామాల్లోప్రజలు ప్రత్యేక అధికారులను,కొత్త పాలక వర్గాన్ని సమస్యలపై నిలదీశారు.గాలిపెల్లి, వల్లంపట్ల గ్రామాల్లో అధికారులు ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానలు చెప్పలేక పోయారని విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, లబ్ధిదారుల పేర్లు గ్రామ సభలోచదివి వినిపించే ప్రయత్నం చేసిన కార్యదర్శులకు పథకాలు లబ్ధిపొందని ప్రజల నుండి వ్యతిరేఖత ఏర్పడింది. వల్లంపట్ల గ్రామములో ముగింపు సందేశం అనంతరం తనకు రావాల్సిన



బిల్లుల గూర్చి మాజీ సర్పంచ్ భర్త వెంకట నర్సింహా రెడ్డి గ్రామ సభలో పాలక వర్గానికి విన్నవించారు. గతములోపూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఒకటి రెండు గ్రామాల్లో పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు గ్రామ సభ నిర్వహించారని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి.కొన్ని గ్రామాల్లో ఏకంగా మహిళా సర్పంచుల భర్తల పెత్తనం కొట్టచ్చినట్టు కనబడుతుంది.ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం పేదోడికి అందేలా అధికారులు, పాలకవర్గం చొరవ చూపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు,ప్రజలు పాల్గొన్నారు

## విద్యా కమిషన్ సిఫార్సులపై సమగ్ర చర్చ జరగాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్టు పైన సమగ్ర చర్చ జరపాలని, ప్రభుత్వ విద్యా రంగానికి నష్టం కలిగించే అంశాలను, ఉపాధ్యాయుల గౌరవానికి భంగం కలిగించే అంశాలను తిరస్కరించి, విద్యాభివృద్ధికి దోహదపడే అంశాలను అమలుచేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. రిపోర్ట్ పైన ఉపాధ్యాయ సంఘాలు, విద్యా రంగ నిపుణులతో చర్చించకుండా, కనీసం అసెంబ్లీలో చర్చకు పెట్టకుండా ఏకపక్షంగా అమలు చేయాలని నిర్ణయించడం సరైంది కాదని అన్నారు. కనీసం గ్రామ పంచాయతీకి ఒక పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా అభివృద్ధి చేయాలని, అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని అందుకనుగుణంగా జిఒ 25 ను సవరించాలని



కోరారు. ఈ సమావేశంలో మహేందర్ , టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్, రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, జిల్లా నాయకులు అంబటి రమేశ్, శివకుమార్, స్వామిగౌడ్, ప్రవీణ్, లక్ష్మణ్, సురేష్, శ్రీనివాస్, తిరుపతిజాదవ్ ,సంతోష్, నరేశ్, అరవింద్, సత్తయ్య, శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సెస్ జేపీసీ ఏర్పాటు చేసి పోరాటం చేయాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థను కాపాడుకొనుటకు రాజకీయాల కతీతంగా జేపీసీ ఏర్పడి పోరాటం చేయాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. గురువారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ 56 సంవత్సరాల శ్రమ అని, ప్రజలకు రైతులకు వస్త్ర పరిశ్రమకు, నాణ్యమైన విద్యుత్ అందించడం జరిగిందని అన్నారు. సహకార విద్యుత్ సంస్థ దేశంలోని మొదటిదని తెలిపారు.56 సహకార సభ్యుల శ్రమను నిర్వీర్యం కాకుండా మంత్రులు స్థానిక ప్రజాప్రతినిధులు



కాపాడుకోవాలన్నారు. దేశ విదేశాల ప్రతినిధులతో కార్బన్ ఫండ్ తో సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందించవచ్చని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ , బొల్లి రామ్మోహన్, స్వాతి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రజాపాలన

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :




ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రజాపాలన ప్రభుత్వం కొనసాగుతుందని సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు తెలిపారు . గురువారం పట్టణంలోని 39 వార్డులలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా వార్డులలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పింఛన్ దరఖాస్తులు స్వీకరణ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. కొత్తగా రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని, ఉచిత విద్యుత్ 200 యూనిట్లు అందజేయడం జరిగిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలను ప్రజాపాలన ప్రభుత్వంలో అందజేయడం జరిగిందని ఆర్డిఓ తెలిపారు. వార్డుల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహణ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, ఏఎంసీ చైర్ పర్సన్ స్వరూప, తదితరులు పాల్గొన్నారు

## ఇసుక తరలింపులో పారదర్శకతకు ..మన ఇసుక వాహనం అమలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక తరలింపులో పారదర్శకత కోసం మన ఇసుక వాహనం అమలు చేస్తున్నామని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, అప్లికేషన్ డౌన్లోడ్, ఆన్లైన్ లో అనుమతులు జారీ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, గ్రామ పాలన అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ..మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం ద్వారా ఇసుక సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించాలని తెలిపారు. ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తామని, ఇసుక కేటాయింపు, తరలింపు పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని వివరించారు. ఇసుక కోసం ఆన్లైన్ లో బుకింగ్ చేసుకునే విషయమై రెవెన్యూ అధికారులు సహాయం అందిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, జిల్లా మైనింగ్ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి వేడుకలను గౌడ సోదరులు గురువారం ఘనంగా నిర్వహించారు.అనంతరం పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ మాట్లాడుతూ బహుజన హక్కుల కోసం పోరాడిన వీరుడు,గౌడ జాతి గర్వకారణమైన పాపన్న గౌడ్ త్యాగాలు, పోరాటాలు మరువలేనివన్నారు.జంగంరెడ్డిపల్లెలోగత రెండు రోజుల క్రితం అనారోగ్యముతోఒళ్లాల నర్సయ్య గౌడ్ మరణించగా,కుటుంబ సభ్యులను గౌడ సోదరులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు గజ్జల రాజశేఖర్ గౌడ్,బత్తిని మల్లయ్య గౌడ్,ముంజ భాస్కర్ గౌడ్,అంతటి రమేష్ గౌడ్,బండారి శ్రీనివాస్ గౌడ్,ముంజ భూపతి గౌడ్,వంగ జ్ఞానేశ్వర్ గౌడ్,సుధగోని కిష్టయ్య గౌడ్,పంజాల సతీష్ గౌడ్,బొంగోని అనిల్ గౌడ్ తదితరులు, పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రాలేదని ఆత్మహత్య

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని కందికట్కూరు గ్రామానికి చెందిన న్యాలం రమేష్(32)తన భార్య కాపురానికి రావడం లేదని బుధవారం ఇంట్లోఉరి వేసుకొని మరణించినట్లు ఎస్ ఐ అశోక్ తెలిపారు.వివరాల ప్రకారం గర్భవతి ఐన తన భార్య లావణ్యతో గొడవలు జరిగాయనే నేపథ్యంలోరమేష్ భార్య పుట్టింటికి వెళ్ళగా అప్పటినుండి ఒంటరిగా ఉంటున్న మృతుడు రమేష్ మనస్థాపానికి గురి అయినట్లు పేర్కొన్నారు.ఒంటరిగా ఉంటున్న రమేష్ మనస్థాపంతో బుధవారం రాత్రి తన ఇంటిలోఫ్యాన్ కు ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు.మృతుడికి 2 ఏండ్ల కూతురు కలదు.మృతుడి అన్న న్యాలం రాజేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

## ఎన్నికల హామీని నిలబెట్టుకున్న సర్పంచ్..ఆడపిల్ల పెళ్లికి 5016 రూపాయలు అందజేత..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం నర్సింహులపల్లిలో సర్పంచ్ ఎన్నికల హామీలో భాగంగా పేదింటి ఆడపిల్ల పెళ్లికి సర్పంచ్ చెక్కపల్లి శరణ్యా లింగారెడ్డి 5016 రూపాయలు ఇస్తానని మాట ఇచ్చి మాటను నిలబెట్టుకున్నారు.ఈ సందర్భంగా వేల్పుల శ్రీనివాస్ తులసవ్వ ల కూతురు వేల్పుల వాణి వివాహానికి 5016 రూపాయలను అందజేసిన సర్పంచ్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెక్కపల్లి శరణ్యాలింగారెడ్డి, ఉప సర్పంచ్ వేల్పుల శరత్,వార్డు సభ్యులు రమేష్,బాపు రెడ్డి,వాసవి,శంకరయ్య,పద్మ,రాజవ్వ, స్వరూప, రెడ్డి సంఘం అధ్యక్షులు మహిమల రవీందర్ రెడ్డి, మెతుకు రాజు రెడ్డి,పాతూరు బాల్రెడ్డి,సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి,పరశురాములు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ,ఎస్టీలకు ఇందిరమ్మ ఇంటి సాయం 6 లక్షలకు పెంచాలి

## -మాజీమంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని నిరుపేద ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇచ్చే ఆర్థిక సాయాన్ని 6 లక్షలకు పెంచాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో గురువారం జరిగిన ఓ ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ ప్రకారం,దళిత,గిరిజన లబ్ధిదారులకు ప్రస్తుతం ఇస్తున్న 5 లక్షలకు అదనంగా మరో 1 లక్ష కలిపి మొత్తం 6 లక్షల ఆర్థిక సాయం అందించేలా ప్రభుత్వం తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలన్నారు.సమాజంలో దళిత,గిరిజన వర్గాల్లో ఉన్న తీవ్ర పేదరికాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలని ఆయన సూచించారు.చాలా కుటుంబాలు నేటికీ సరైన గృహ వసతి లేక టిన్ షెడ్లు,పూరిళ్లలో ఉమ్మడిగా నివసిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక



స్తోమత లేకపోవడం వల్లే చాలామంది ఇళ్ల నిర్మాణానికి ముందుకు రావడం లేదని,అదనపు లక్ష రూపాయల సాయం అందిస్తే వారికి ఎంతో ఊరట కలుగుతుందని పేర్కొన్నారు.గృహ వసతి లేని ప్రతి ఎస్సీ,ఎస్టీ కుటుంబానికి ప్రాధాన్యతనిస్తూ,శాచురేషన్ ప్రాతిపదికన ఇళ్లను మంజూరు చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి 8 లక్షల నిధులు అందజేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

హనుమాన్ చిన్న జయంతిని పురస్కరించుకుని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల రూరల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. గురువారం మండలంలోని అంతర్గం,చల్గల్ గ్రామాల్లోని ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతర్గం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం,ఆలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి మంజూరైన నిధుల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు.ఇందులో హనుమాన్ ఆలయ అభివృద్ధి కోసం 5 లక్షలు,మడేలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం 3 లక్షల నిధులను కేటాయించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.అనంతరం చల్గల్ గ్రామంలోని ఆంజనేయ



స్వామి వారిని దర్శించుకుని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంబట్లలో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ

**సారంగాపూర్ ప్రభాత వార్త :**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగం గా గురువారం పెంబట్ల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సభకు గ్రామ సర్పంచ్ కోలపాక రాధా రాజు అధ్యక్షత వహించి, గ్రామ ప్రగతిపై దిశానిర్దేశం చేశారు.సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, పథకాలను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టినారు అన్నారు, సాగు, విద్యా, రెవెన్యూ, హౌసింగ్, గ్రామీణ తాగునీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్ సమస్యలపై మాట్లాడి, రైతు భరోసా లబ్ధిదారుల పూర్తి జాబితాను చదివి వినిపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయని, పారదర్శకతకు ఇది నిదర్శనమని సర్పంచ్ రాధ రాజు పేర్కొన్నారు.99 రోజుల ఈ ప్రణాళిక ద్వారా గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల మరియు ప్రభుత్వ పథకాల అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని సర్పంచ్ అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్ , వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి తిరుపతి , మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్‌పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు,జగిత్యాల మండలంలోని గోపాలరావుపేట,గ్రామంలో గల శివాంజనేయ స్వామి ఆలయాన్ని,రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ,జగిత్యాల జిల్లా, నియో జకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు,అయిల్నేని ఆనంద్ రావు,బీఆర్ఎస్ నాయకులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.



## యాసాల మల్లికార్జున్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

**సారంగాపూర్ ప్రభాత వార్త :**

మండల ఆర్యవైశ్య సంఘం, సారంగాపూర్ ప్రధాన కార్యదర్శి యాసాల మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పెంబట్ల గ్రామంలో కోనేరు దగ్గర ఉమ్మడి మండల ఆర్యవైశ్య సంఘము సారంగాపూర్ కు చెందిన ఒక ఎకరం 6 గుంటలు గల సువిశాల జాగను ట్రస్టుల పేరిట బదలయింపు చేస్తున్నారని తెలుసుకొని , ట్రస్టుల పేరిట వైశ్య సంఘం స్థలాన్ని బదులయించొద్దని , ఇట్టి స్థలాన్ని మండల ఆర్యవైశ్య సంఘం సారంగాపూర్ పేరు మీదనే ఉండాలని స్థానిక సారంగాపూర్ తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చినారు ఇట్టి కార్యక్రమంలో యాసాల మల్లికార్జున్ , గుండ సత్యనారాయణ, ఎర్ర గిరీష్ కుమార్ , యాసాల మనోహర్ , కాసన గొట్టుశ్రీనివాస్, మండల ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు



# జగిత్యాల వార్త



## విశ్వ కళ్యాణార్థం మహా గాయత్రి యజ్ఞం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**




ప్రపంచంలో జరుగుతున్న యుద్ధం శాంతించాలని, హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారంవిశ్వ గాయత్రి జ్ఞాన మందిర్ జగిత్యాలలో చైత్ర పౌర్ణమి సందర్భంగా మహా గాయత్రి యజ్ఞం నిర్వహించడం జరిగినది. కొమురవెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాసం అశోక్ యజ్ఞం నిర్వహించగా మంచే గంగారాం సహాయకునిగా వ్యహహరించారు. కార్యక్రమంలో పుట్ట పర్తిని శంకర్,అశోక్ గుప్తా కొమరవెల్లి లక్ష్మీనారాయణ , కళాశ్రీ గుండేటి రాజు,కనికరం లచ్చన్న, గడ్డమీది గంగాధర్, వడ్లూరి లక్ష్మీనారాయణ, కన పర్తి నాగభూషణం, నాగేంద్రం,కొమురవేల్లి లక్ష్మీమహిళలుభక్తులు కార్యకర్తలు పాల్గొన్నారు. తదుపరి అన్న ప్రసాద వితరణ జరిగింది.

## రైతులకు రూపాయికే నిరంతర సరఫరా

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ గుల్లపేట గ్రామంలో గురువారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని సమస్యల పరిష్కారం,ప్రభుత్వ పథకాల లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న కీలక సేవలు,సంక్షేమ పథకాల గురించి వివరించారు.అర్హులైన ప్రతి గృహానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులకు కేవలం రోజుకు ఒక రూపాయి చొప్పున నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యుత్ నియంత్రణ మండలి నూతన నిబంధనల ప్రకారం,కేవలం సర్వీస్ లైన్ చార్జెస్ చెల్లిస్తే,1 కిలోమీటర్ లోపు విద్యుత్ లైన్లు ట్రాన్స్‌ఫార్మర్లను ప్రభుత్వమే ఉచితంగా ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు విద్యుత్ ప్రమాదాల వల్ల ప్రాణనష్టం సంభవిస్తే ఇచ్చే పరిహారాన్ని ఏప్రిల్ 1వ తేదీ నుండి 5 లక్షల రూపాయల నుండి 8 లక్షలవరకు పెంచినట్లు ప్రకటించారు.వేసవి దృష్ట్యా ఇనుప కూలర్లను వాడేవారు,తప్పనిసరిగా ఎర్తింగ్ చేయించుకోవాలని,తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని కోరారు.ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే తక్షణమే 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ గంగారం, సెక్షన్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అలరించిన నాటక ప్రదర్శన

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి నాటక కళా మండలి అధ్యక్షుడు వంగల భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజారులో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన ఆద్యంతం అలరించింది.బుధవారం రాత్రి నుండి గురువారం ఉదయం 7 గంటల వరకు సాగిన నాటక ప్రదర్శన బ్రహ్మ మ్ము పాత్రధారి నాటకాన్ని రక్తి కట్టించాడు. ఎమ్మెల్యే డాక్టర్ సంజాయ్ కుమార్ నాటకాన్ని ప్రారంభించాడు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళాశ్రీ అధినేత గుండేటి రాజు, టి. వి. సూర్యం, సమిడ్ల శ్రీనివాస్, గట్టు సతీష్, సంకోజి వెంకట రమణ, కౌన్సిలర్ కోరుకంటి రాం, మేకప్ కొమురవెల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.






# ప్రజల చేరువకే ప్రభుత్వ పథకాలు...

## బీఆర్ఎస్ పాలనలో ప్రచారం జాస్తి అభివృద్ధి నాస్తి

## మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి

*తిమ్మాపూర్, ప్రభాకర్ :*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే ప్రజాపాలనప్రగతి ప్రణాళిక గ్రామసభలు నిర్వహిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పరిపూర్ణ అవగాహన కల్పించాలన్నదే గ్రామసభల ప్రధానోద్దేశమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పాలనలో అమలు చేస్తున్నామన్నారు. ఈ గ్రామ సభల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను గురించి వాస్తవాలను మాత్రమే ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు కొత్త రేషన్ జారీ, కళ్యాణలక్ష్మి ్మ, షాదీ ముబారక్ వంటి పథకాలు, వాటి ద్వారా చేకూరుతున్న లబ్ధి గురించి ఆయన ప్రజలకు వివరించారు. అలాగే త్వరలో కొత్తగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం వంటి తదితర పథకాల ద్వారా మరింత మేలు చేకూరుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధిని కాంక్షి స్తూ పథకాలను అమలు చేస్తున్నదని, ఆయా పథకాల్లో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు.అంతే కాకుండా ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలిచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ వారి సొంతింటి కలలను సాకారం చేస్తున్నామన్నారు. నివేశన స్థలాలు లేని వారికి ప్రభుత్వపరంగా స్థలాలు ఇస్తూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులును చేయాలన్న రేవంత్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన గుర్తు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో మహిళల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు, అదరగొట్టే మాటలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని, వాటిని ఆచరణలో పెట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. వడ్డీ లేని రుణాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట మహిళలను గత ప్రభుత్వం దగా చేసిందని డాక్టర్ కవ్వంపల్లి కన్నెర్ర చేశారు. రైతు బంధు,రైతు భీమా పేరిట కేసీఆర్ ఓట్లు దండుకునేందుకే ప్రయత్నించారే తప్ప చిత్తశుద్ధితో దాన్ని అమలు చేయలేకపోయారన్నారు. రైతుల కన్నీళ్లు తుడవడం, వారి కళ్లల్లో ఆనందాన్ని చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం,విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రజలకు ఎన్నో విధాలుగా మేలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ ్మకిరణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరానికి గ్రామ సభలు తోడ్పడతాయన్నారు. సమస్యల పరిష్కారానికి ఇవి వేదికవుతాయన్నారు. గ్రామసభల్లో అన్ని ప్రభుత్వశాఖలు ప్రగతి వివరాలు వెల్లడించడం ద్వారా ప్రజలకు పథకాలపై అవగాహన పెరుగుతుందన్నారు. ఫలితంగా ప్రభుత్వ పథకాల ద్వారా మరింత లబ్ధిపొందేందుకు వీలు కలుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని, అభివృద్ధికి అందరూ పాటుపడాలని ఆమె కోరారు. అంతకు ముందు నల్లగొండ గ్రామానికి సంబంధించి వివిధ శాఖల ద్వారా చేపట్టి అభివృద్ధి పనుల గురించి అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ గ్రామ సర్పంచ్ జింక మారుతి, మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఉప అధికారి డాక్టర్ రాజగోపాల్,ట్రాన్స్ కో కార్యనిర్వాహక ఇంజినీర్ ఎండీ ఖాసిం, ఐకేపీ ఏపీఎం వాణిశ్రీ, ఐసీడీఎస్ అధికారులు శ్రీలత, ఫర్వీన్, ఎంపీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, గృహనిర్మాణ సంస్థ ఏఈ సాయిశ్రీజ, ఉప సర్పంచ్ రేణుక, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు,బుధారపు శ్రీనివాస్,గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, రాము,రమేశ్, మార్క నర్సయ్య పాల్గొన్నారు.



# అచీవర్స్ లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ .వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి, ముఖ్య అతిథిగా వేణుగోపాల్ రెడ్డిలు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్,మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు , నాటికలు, పద్యాలు ఆహుతుల్ని ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీకి విద్యార్థులు ప్రమోట్ అవుతున్న సందర్భంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులు చదువు,ఇతర రంగాలలో ఆసక్తిని పెంపొందించుటకు దోహదపడుతుందని తెలియజేశారు. విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై పట్టు సాధించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదిగి సమాజంతో పాటు అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..



# ఆపద లో నేస్తం.....

## ఘనంగా జాతీయ 108 ఈఎంటి దినోత్సవం

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

రోడ్డు ప్రమాదంలో గాయపడిన, పొలం వద్ద పాము కాటు వేసిన, గుండె నొప్పి వచ్చిన, కడుపులో బిడ్డ అడ్డం తిరిగిన, టక్కున గుర్తుకు వచ్చేది 108 అంబులెన్స్. ఇంట్లో ఒంటరిగా ఉన్న వ్యక్తులకు పెద్ద దిక్కుగా ఆపదలో ఆదుకునే సంజీవనిగా, మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదిగా 2005 ఆగస్టు 15 తేదీన ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంబమైన 108 వాహన సేవలు, నేటికీ వేలాది కుటుంబాలలో వెలుగులు నింపుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం జాతీయ ఈఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్) దినోత్సవాన్ని గణంగా నిర్వహించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 13 అం బులెన్సులు సేవలందిస్తున్నాయి. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల 108 వాహనాలలో ఆత్యాధునిక పరికరాలతో 33 మంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.ప్రతి 108 అంబులెన్స్ లో రెండు షిఫ్ట్ ల వారీగా 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ, ప్రమాద సమాచారం, మెడికల్ ఎమర్జెన్సీ సమాచారం అందుకున్న క్షణాల్లో ఘటనా స్థలికి చేరుకుని, అక్కడ వున్న బాధితున్ని చూసి, నేనున్నాను అనే ధైర్యాన్ని న్నిపి, తనకి కావలసిన ప్రాథమిక వైద్యాన్ని అందించి, అంబులెన్స్ లోనికి షిఫ్ట్ చేసుకుని తదుపరి అతని బీపీ, పల్స్ చూసి ఈఆర్సిపి డాక్టర్ సూచన మేరకు మరింత మెరుగైన వైద్యం అందిస్తూ దగ్గర్లోనే ఆసుపత్రికి చేర్చి అంకిత భావంతో పనిచేస్తూ, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే వారే అంబులెన్స్ లో ఉండే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు. రెండు దశాబ్దాలుగా ప్రజలకు సంజీవనిలా పునర్జన్మను అందిస్తున్నారు. అలాగే మన ఈఎంటి కేవలం ఉద్యోగి కాదు,మన సమాజానికి ప్రాణ రక్షకులు.16 ఏళ్లుగా సేవలు16 ఏళ్లుగా 108లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా సేవలందిస్తున్న. ప్రమాదం జరిగిన మొదటి గంట సమయం చాలా అమూల్యమైనది, దీనినే గోల్డెన్ అవర్ అంటారు ఈ సమయంలో బాధితునికి సరైన చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ పత్రికి తరలిస్తూ ఉంటాము. ఈ క్రమంలో బాధితున్ని రక్షి ంచామన్నదే మాకు అత్యంత సంతృప్తిని కలిగిస్తుందని 108 అంబులెన్సు ఈఎంటి చిగురుమామిడి పోలోజు సదాచారి అంటున్నారు.



# శ్రీ చైతన్యలో ఆలోహ 2k26,“సాండిజ్యా 2k26“ హంగామా.....

*తిమ్మాపూర్, ప్రభాతవార్త:*

తిమ్మాపూర్ మండల పరిధి లోని ఎల్ఎండి కాలనిలో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ ఆలోహా 226,సాండిజ్య 226 పేరుతో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వేడుకలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు అనంతరం ఆయన మాట్లాడుతూ అకాడమిక్ తో పాటు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తృతీయ సంవత్సర విద్యార్థులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, చాట్ జిపిటి పైన ఆధారపడకుండా స్వంత మేధస్సు ఉపయోగించి తన విజ్ఞాన మరింత మెరుగుపరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన ముత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన హెచ్వోడీలు,పారువెళ్ల రామారావు, గుంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళి

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని అధికారికంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారంకలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ సమాజానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన ధైర్యసాహసాలు నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అధికారులు, గౌడ సంఘం నాయకులు, పలువురు సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓకే మహేశ్వర్,డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, కలెక్టరేట్ ఏవో సుధాకర్,అధికారులు, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల విగ్రహాల ముసుగులను పరిశీలించిన అధికారులు

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ముసుగులతో ఉన్న మహనీయుల విగ్రహాలను అధికారులు గురువారం సాయంత్రం పరిశీలించారు కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్ ఆర్డీవో మహేశ్వర్ తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ మాధురి తిమ్మాపూర్ బస్టాండ్ కు చేరుకొని స్థలాన్ని పరిశీలించారు. ఆర్టీసీ రికార్డులతో పాటు, మహనీయుల విగ్రహాలను పరిశీలించారు. విగ్రహాలు ఏర్పాటు, ఆవిష్కరణ కాకపోవడానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై పూర్తి సమాచారాన్ని జిల్లా కలెక్టర్కు నివేదిస్తామని అధికారులు తెలిపారు.



# ప్రభుత్వ శాఖల సమన్వయలోపం..
# ఇందిరిమ్మ ఇండ్ల లబ్ధిదారుల పాలిట శాపం..

**జమ్మికుంటలో.. ఇసుక రవాణాపై కొరడ జులిపిస్తున్న పోలీసులు..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ఇండ్లులేని పేదలందరికి మూడు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆర్థికంగా మూడు దశల్లో 5లక్షల రూపాయలు అందజేసి, పేదల సొంతింటి కల సాకారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సర కాలంగా పడుతున్న తపన.. ప్రభుత్వ శ్రమ, ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయ లోపం వల్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పాలిట శాపంగా మారింది. దీనితో ఇండ్ల నిర్మాణానికి తూట్లు పడుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో జమ్మికుంట, వీణవంక, హుజురాబాద్ మండలాల నుండి అక్రమంగా ఇసుక రవాణ జరుగుతుందన్న నిజానిజాలను కొద్ది రోజుల క్రితం స్వయంగా జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ధృవీకరించడంతో కొద్ది రోజులుగా జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణపై పోలీసులు కొరడ జులిపిస్తున్నారు. దీనితో అక్రమ ఇసుక రవాణకు ఎక్కడిక్కడ బ్రేకులు పడ్డాయి. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఇంత కాలంగా ఆ ఇండ్లకు సరిపడ ఇసుక 8ట్రాక్టర్ల నుండి 15 ట్రాక్టర్ల వరకు గ్రామ కార్యదర్శి ధృవీకరించి, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి అనుమతి పొంది, ఆ ఇసుక కూపన్‌లు పొందిన లబ్ధిదారులు బేషరతుగా ఇసుక దిగుమతి చేసుకునేది. ఇది ఇలా ఉండగా.. ఏప్రిల్ 1వ తేది అర్ధరాత్రి వరకు యదావిధిగా ఇసుక అందుబాటులోకి లబ్ధిదారులకు చేరింది. ఒక్కసారిగా తెలంగాణ మైనింగ్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు ఏప్రిల్ 1వ తేది నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇతర అవసరాల నిమిత్తం కొత్తగా ఇండ్లు నిర్మించుకునే వారికి ఆన్‌లైన్‌లో సంబందించిన ధృవీకరణ పత్రాలు పొందుపర్చి అనుమతి పొంది ఇసుక పొందవచ్చని పంచాయితీ కార్యదర్శులు, ఎంపిడివోల ధృవీకరణ ద్వారా మ్యాన్‌వల్ అనుమతులు చెల్లనేరవంటూ రాష్ట్రంలోని 33జిల్లాల తహసిల్దార్‌లకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సమాచారాన్ని ఇంత కాలంగా పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గ్రామపంచాయితీ కార్యదర్శులు, ఎంపిడివోలకు సకాలంలో రాష్ట్ర ప్రభుత్వ మైనింగ్ శాఖ అధికారులు సమాచారం ఇవ్వకపోవడంతో విషయ పరిజ్ఞానం లేని మండల అభివృద్ధి శాఖ అధికారులు 2వ తేది గురువారం యదావిధిగా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇసుక కూపన్‌లు జారీ చేయడంతో జమ్మికుంట పోలీసులు మిట్టమధ్యాహ్నం రెండు ట్రాక్టర్‌లను సీజ్ చేసారు. ఇదేవిధంగా పలు మండలాలలో ఒకటి, రెండు తేదీల మీద విడుదల చేసిన కూపన్‌ల మీద లబ్ధిదారులకు ఇసుక చేరింది. జరిగిన సంఘటన వల్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, రాష్ట్ర మైనింగ్ శాఖ అధికారులకు, పంచాయితీ రాజ్ శాఖ అధికారులకు, పోలీస్ శాఖకు, రెవెన్యూ శాఖకు ప్రభుత్వ నిర్ణయాల వల్ల సరైన అవగాహన లేక సమన్వయ లోపంతో ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శాపంగా మారిపోయింది.

**అక్షరజ్ఞానం లేని లబ్ధిదారులకు .. ఆన్‌లైన్ బుకింగ్ ఎలా..?**

రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం గొప్పదైనప్పటికి నిరుపేదలకు నివాసాలు ఏర్పాటు చేయడమే లక్ష్యమైనప్పటికి, ప్రభుత్వం విధించే నియమ నిబంధనలు 60సంవత్సరాల వయస్సు కలిగిన అక్షరజ్ఞానం లేని నిరుపేదలు ఆన్‌లైన్ బుకింగ్ అంటే ఏమిటి..? ఎక్కడ పోవాలే.. ఎవరు సంతకం పెట్టాలే అని ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం నిబంధనలు ఆన్‌లైన్ పద్ధతి ద్వారా చేయడం మంచిదైనప్పటికి ఇంతకాలంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధం ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ముందస్తుగా ఉత్తర్వులు జారీ చేసి అందరిని సమన్వయం చేసి లబ్ధిదారులకు మేలు జరిగే విధంగా చర్యలు ఉండాలేగానీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పాలిట శాపంగా మారడం మా దురదృష్టకరమంటూ కమలాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు టి భాగ్యలక్ష్మి, జి లక్ష్మిలు ఆవేదన వ్యక్తం చేసారు. కమలాపూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 775 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, ఇప్పటికి చాలా ఇండ్లు పూర్తికావచ్చినవి. కొన్ని ఇండ్లు గోడలు, స్లాబ్‌లు, మరికొన్ని ఇండ్లు ప్లాస్టింగ్ దశంలో ఉండడంతో ఆ మండలంలో ఇసుక కోసం అక్కడి అధికారులు జమ్మికుంట మండలం తనుగుల, విలాసాగర్ క్వారీల నుండి ఇసుక రవాణాకు కూపన్‌లు రాసి ఇస్తున్నారు. ఇంతకాలంగా నడవగా.. ఒక్కసారిగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందుకున్న తహసిల్దార్‌లు ఈవిషయాన్ని ఎక్కడ గ్రామాలకు తెలియపర్చకుండా ఉండిపోగా, అదునుచూసిన పోలీసులు ఒక్కసారిగా కొరడ జులుపిస్తుండడంతో పేదల పాలిట శాపంగా ఇసుక రవాణ ఆగిపోయింది.

**పోలీసుల కోపం.. ఇసుక ట్రాక్టర్ల యాజమానుల పైననా...? లబ్ధిదారుల పైననా...?**

సృష్టిలో ఏదిఎమైనప్పటికి ఓ మహాకవి చెప్పినట్లు.. గిట్టనివానిని కొట్టడానికి రాయి ఉంటుంది.. అన్న చందనంగా జమ్మికుంట, వీణవంక ప్రాంతాల నుండి సంవత్సరాల తరబడి సంపన్నులకు బిల్డర్లకు, బడా, బడా కాంట్రాక్టర్లకు ఈ ప్రాంతం నుండి ప్రభుత్వ పరంగా (లీగల్‌గా) లోడింగ్ పరిమితులకు మించి, అర్ధరాత్రి పూట అక్రమంగా (ఇలిగల్‌గా) లారీలలో, ట్రాక్టర్‌లలో మండలాలు దాటి జిల్లాల సరిహద్దులు దాటి రాష్ట్ర రాజదానికి రవాణ నిన్న, మొన్నటి వరకు జరిగాయి. కొద్ది రోజుల క్రితం ఒక ప్రభుత్వ శాఖ ఉన్నత ఉద్యోగి.. మరో ప్రభుత్వ శాఖ చిన్న ఉద్యోగిని బట్టలు ఉడదీస్తా.. తమాషా చేస్తున్నావా..? ఎన్నో విధాలుగా భయభ్రాంతులకు గురిచేసి, అప్పటికే ఈ ప్రాంతం నుండి వందలాది ట్రాక్టర్లు ఇసుక రవాణ చేస్తూ అడ్డుపడ్డ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు అందినంతగా ముడుపులు అప్పజెపుతూ, అక్రమ ఇసుక రవాణ కొనసాగించారు. ఏకంగా ఒక అధికారి తన సెల్‌ఫోన్ నెంబర్ కాకుండా తన బంధువులు, కుటుంబీకుల సెల్‌ఫోన్ నెంబర్‌ల మీద ఫోన్‌పేలు, గూగుల్ పేలు చేయించుకున్న సందర్భాలు కొకొల్లలు. అలాంటి విషయాలు బయటకు ఎలా పొక్కాయని ఆ అధికారి దేఘా కండ్లతో నిఘా వేసి అనుకూలంగా ఉన్నవారికి రహదారిపై రైట్.. రైట్.. అంటూ ఆయన మనోభావాలకు వ్యతిరేకంగా ఉన్న వారికి అడుగడుగున బ్రేకులు వేస్తూ ఆ ట్రాక్టర్ల యజమాన్యాలను ఇక్కట్లకు గురిచేసి టార్గెట్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ సంఘటన జమ్మికుంట మండలంలో సర్వత్ర విమర్శలకు దారితీస్తున్నది.

**ఇసుక కూపన్‌లు.. జారీ ఎంపిడివో తప్పా..? పట్టుకున్న పోలీసులది తప్పా..?**

ఇంతకాలంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ఐదు మండలాల




ఎంపిడివోలు గ్రామ కార్యదర్శులు ధృవీకరణతో ఇసుక కూపన్‌లు జారీ చేసేది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మార్చడం ఆ సమగ్ర సమాచారాన్ని సంబంధిత అన్ని శాఖల అధికారులకు సకాలంలో అందజేయకపోవడం వలన ఒక మండల ఎంపిడివో జారీ చేసిన ఇసుక కూపన్‌లను పోలీసులు రిజెక్ట్ చేయడం ఆ ట్రాక్టర్‌లపై కేసులు నమోదు చేయడం ట్రాక్టర్ యాజమాన్యాలు లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ మెట్లేక్కడం ఇవన్ని కూడా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పాలిట శాపంగా మారిపోయాయి. ఈ తప్పు కూపన్ ఇచ్చిన ఎంపిడివోదా..? పట్టుకున్న పోలీసులదా..? ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులదా..? చట్టమే నిర్ణయించాలి.

## చిల్లర రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

### -- కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రజలకు ఉపయోగపడాల్సిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తూ దిగజారుతున్నాడని, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆ పదవికి అనర్హుడని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన కౌశిక్ రెడ్డి ఎంతో హుందాగా వ్యవహరించాల్సి ఉండాల్సిందని, కానీ ఆ పదవికి తగ్గట్టుగా ప్రవర్తించకుండా దిగజారుడు వ్యవహారం చేయడంతనపై ఎన్నో కేసులు ఉన్నాయని చెప్తున్నా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అది ప్రజల కోసం పెట్టిన కేసులని ఒక్క ఎఫ్ఐఆర్ అయినా చూపెట్టగలడా అని ప్రశ్నించారు. ఎథిక్స్ కమిటీ పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పార్టును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని, ఈ ప్రాంతంలో కాక జనావాసాలు లేని మరో ప్రాంతానికి తరలించాలని ముఖ్యమంత్రికి, ఇతర మంత్రులకు, అధికారులకు తాను విన్నవించానని అన్నారు. డంపింగ్ యార్డ్ 2022లో ప్రతిపాదన వచ్చినప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డి ఏం చేశాడో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి తాము డంపింగ్ యార్డ్ రాకుండా కృషి చేస్తున్నామని, త్వరలోనే అది ఇతర ప్రాంతాలకు వెళుతుందని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ మొదటి తీర్మానం డంపింగ్ యార్డ్ రద్దుకు ఇవ్వడం తమ నిజాయితీకి నిదర్శనం అన్నారు. ఏ సమస్యనైనా తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నించడం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కౌశిక్ రెడ్డికి బాగా తెలుసు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పనిసరిగా డంపింగ్ యార్డ్ ను రాకుండా చేయడంలో ముందుంటుందని అన్నారు. వరి పంటకు సరిపోయే విధంగా చివరి ఆయకట్టు వరకు నిరంధించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. రైతులు నీరందక ఇబ్బంది పడుతున్నారు అన్న విషయం తన దృష్టికి రాగా నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి మరికొన్ని రోజులు వారికి నిరంధించే విధంగా ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి, కౌన్సిలర్లు తాళ్లపల్లి రమేష్, వెంకటేశ్వర్లు, ఖాలిద్ హుస్సేన్, సొల్లు సునీత, సమ్మయ్య, రాజ్ కుమార్, నాయకులు కొలిపాక శంకర్, మేకల తిరుపతి, తొగరు సదానందం, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక...

**ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వద్ద చేయి చాపే వారి తాట తీయండి.**

**గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు ఇవ్వాలి..**

**గ్రామ సభలో సర్పంచ్ పబ్బు సతీష్ వ్యాఖ్యలు..**

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక యందు స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో బాబు సమక్షంలో, సర్పంచ్ పబ్బు సతీష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగాకమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ గ్రామ సభలో వ్యాఖ్యానిస్తూ, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వద్ద చేయి చాపే వారి



తాట తీయాలని కోరారు. ఇందిరమ్మ, డబుల్ బెడ్ ఇండ్లకు రూంలంచాలు అడిగిన వారి ఆట కట్టించాలని సూచించారు. పార్టీల ప్రమేయం లేకుండా నిజమైన అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని పేర్కొన్నారు. కేంద్రం 15 ఫైనాన్స్ ద్వారా ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూపాయి ఇవ్వలేదని సర్పంచ్ పబ్బు సతీష్ తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు నిలిపివేసిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన 15 ఫైనాన్స్ నిధుల నుంచే గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాల చెల్లింపు దుర్మార్గమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ హాస్టల్స్, ప్రభుత్వ కార్యాలయాలకు గతంలో డిస్కో ద్వారా కొనుగోలు చేసే వస్త్రాలను ఓపెన్ టెండర్ పెట్టడం ద్వారా చేనేత పరిశ్రమ సంక్షోభంలోకి పోయి చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. చేనేత కార్మికులు ఉత్పత్తి చేసిన వస్త్రాలను ప్రభుత్వమే నేరుగా టెస్కో ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు ఇవ్వాలని, 4 సంవత్సరాలుగా పెన్షన్ లేక దరఖాస్తులు పెట్టుకుని లబ్ధిదారులు కార్యాలయాల చుట్టు ప్రదక్షలు చేస్తున్నారని, వెంటనే ఆసరా పింఛన్లు, వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని సర్పంచ్ పబ్బు సతీష్ డిమాండ్ చేశారు.

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్సీ విజయశాంతిని కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ విజయశాంతిని ఉద్యమకారుల ఫోరం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే కమిటీ వేసి నెరవేర్చాలని ఈ సందర్భంగా వారిని కోరారు. పిసిసి అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి శ్రీధర్ బాబు ఈ విషయాన్ని మాట్లాడుకోవడము జరిగిందని త్వరలోనే కమిటీ విధి విధానాలను చర్చించి కమిటీ వేస్తామని చెప్పడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్సీ తెలంగాణ ఉద్యమ నాయకురాలు విజయశాంతి తెలంగాణ ఉద్యమకారులకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీలను నెరవేర్చేదాక మీ ఫోరం ఆధ్వర్యంలో ఏ కార్యక్రమానికైనా ముందుంటానని చెప్పడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్సీ తెలంగాణ ఉద్యమ నాయకురాలు విజయశాంతి శాసనమండలిలో తెలంగాణ ఉద్యమకారుల గురించి మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు.





# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు వీహబ్ అద్భుత వేదిక

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు వీహబ్ అద్భుత వేదిక అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం తెలిపారు. పెద్దపల్లి వీహబ్ నైపుణ్యాల శిక్షణా కేంద్రంలో సెర్ప్ ఏపీఎంలు, స్త్రీనిధి మేనేజర్లు, మండల సమాఖ్య అధ్యక్షులకు నిర్వహించిన టీఓటీ ఓరియంటేషన్ శిక్షణలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వశక్తి సంఘాల మహిళలకు వ్యాపార నైపుణ్యాలు నేర్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే వీహబ్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కొత్తగా వ్యాపారం ప్రారంభించే వారికి బ్యాంక్ రుణాలు, ఉత్పత్తుల బ్రాండింగ్, లేబులింగ్ మరియు మార్కెటింగ్ అంశాలపై ఇక్కడ సమగ్ర శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఉన్నత చదువులు చదివిన యువతులకు ఉద్యోగ ఇంటర్వ్యూ



నైపుణ్యాలు కూడా నేర్పిస్తున్నామని చెప్పారు. పెద్దపల్లి వీహబ్ సాధించే విజయాలను బట్టి ఇతర జిల్లాల్లో కూడా ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కాలిందిని, రవీందర్, స్వప్న, వీహబ్ డైరెక్టర్ జైహింద్, ఉష, తాజ్, అబిద్, శివ పాల్గొన్నారు.

# మహమ్మాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్

**ప్రభుత్వ విప్‌కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తదుపరి ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఎమ్మెల్యే విజయరమణా రావును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి



అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గ్రామ సర్పంచ్ స్రవంతి రమేష్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

**జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద తెలిపారు. గురువారం జిల్లాలో పదో తరగతి భౌతిక రసాయన శాస్త్రం పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పరీక్షకు 7495 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 7485 మంది హాజరయ్యారు. 10 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 99.9 శాతం హాజరు నమోదైందని తెలిపారు. పరీక్షకు సంబంధించి జిల్లాలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జి.శారద పేర్కొన్నారు.

## డిమాండ్లు నెరవేర్చకుంటే టీజీఎన్పీడిసిఎల్ కంపెనీ ముట్టడి

**-జేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి**

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**



డిమాండ్లు నెరవేర్చకుంటే ఈ నెల 7న టీజీఎన్పీడిసిఎల్ కంపెనీ ముట్టడి చేస్తామని జేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి గురువారం హెచ్చరించారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్, ఆన్ మ్యాన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎసఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ల కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేసి ఏపీఎసఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి సంస్థలో విలీనం చేసుకోవాలని, మీటర్ రీడర్స్, మిగిలి ఉన్న పీస్ రేటు కార్మికులందరికీ జీఓ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఇప్పటికే డివిజన్ పరిధిలో రెండుసార్లు సర్కిల్ ఆఫీస్ ముందు వంట వార్పు నిర్వహించి నిరసన తెలిపినా యాజమాన్యం నుండి ఎటువంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తక్షణమే స్పందించకపోతే ఈ నెల 8 నుండి నిరవధిక సమ్మెకు సిద్ధమని ప్రకటించారు. ఈ ఆందోళనలో ఆర్టిజన్ జేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి, ఎల్లయ్య, దాసరి కోటి, గోపతి తిరుపతి, ఆది కొండల్, రాపోలు సురేష్, ఖలీం, భాస్కర్, ఆన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్, వెంకటేష్, హజర్ పాల్గొన్నారు.

## వేసవి ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

వేసవి ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయటకు రావద్దని, ఒకవేళ వస్తే తలపైన టోపీ లేదా గొడుగు ధరించాలని కోరారు. చెప్పులు లేకుండా బయటకు వెళ్లవద్దని, శరీరంలో నీటి శాతం తగ్గకుండా దాహం వేయకపోయినా తరచుగా నీరు, ఓఆరఎస్, నిమ్మరసం, మజ్జిగ వంటి పానీయాలు తీసుకోవాలని సూచించారు. ఎండలో నిలిపి ఉంచిన వాహనాల్లో చిన్న పిల్లలను, పెంపుడు జంతువులను వదిలివేయవద్దని హెచ్చరించారు. గర్భిణీ స్త్రీలు, శిశువులు, వృద్ధుల పట్ల అదనపు శ్రద్ధ వహించాలని తెలిపారు. వడదెబ్బ తగిలినట్లు గుర్తిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి చేరి వైద్య సహాయం పొందాలని, అత్యవసర స్థితిలో 108 కి కాల్ చేయాలని ప్రమోద్ కుమార్ వెల్లడించారు.

## జిల్లా స్థాయి రీడింగ్ పోటీల్లో సుల్తానాబాద్ విద్యార్థుల సత్తా

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సుల్తానాబాద్ మండలానికి చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. గురువారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం (ఐడీఓసీ హాల్)లో నిర్వహించిన ఈ పోటీలలో ఎం పీ పీ ఎస్ నీరుకుల్లా పాఠశాల 2వ తరగతి విద్యార్థిని సాయి సమీర ఇంగ్లీష్ రీడింగ్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించింది. అదేవిధంగా ఎం పి పి ఎస్ (ఉర్దూ మీడియం)సుల్తానాబాద్ పాఠశాల 4వ తరగతి విద్యార్థిని అలియా ఫాతిమా ఉర్దూ రీడింగ్ విభాగంలో ద్వితీయ బహుమతి గెలుచుకుంది. విజేతలకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లాలోని 14 మండలాల నుండి సుమారు 90 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఇందులో సుల్తానాబాద్ మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు బహుమతులు సాధించడం విశేషంగా నిలిచింది. విజేతలను మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. రత్నాకర్ రెడ్డి, టీ. దివాకర్, వి. కవిత తదితరులు అభినందించారు.



## విదేశీ ఉపాధి అవకాశాలను మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నరేష్ కుమార్ నాయుడు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** నిరుద్యోగ మైనారిటీ యువత విదేశీ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నరేష్ కుమార్ నాయుడు గురువారం కోరారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఆర్థిక సంస్థ, టామ్ కామ్ సంయుక్త ఆధ్వర్యంలో విదేశాలలో వివిధ ఉద్యోగాల కల్పనకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఆస్ట్రేలియాలో వెల్డర్, స్ప్రే పెయింటర్, కార్ మెకానిక్ వంటి పోస్టులు, ఒమన్‌లో అగ్రికల్చర్ ఇంజనీర్, కొబ్బరి కోత కార్మికులు, జర్మనీలో నర్సులు, ఎలక్ట్రీషియన్లు, ఖతార్‌లో హోటల్ రిసెప్షనిస్ట్, కుక్స్, గ్రీస్‌లో ప్లంబర్లు, గార్డెనర్స్ వంటి అనేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతో పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మొదటి అంతస్తు, గది నెంబర్ 232 నందు సంప్రదించాలని సూచించారు. ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కార్యాలయంలో వివరాలు పొందవచ్చని నరేష్ కుమార్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఓదెలలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండల కేంద్రంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగపురి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గౌడ సంఘం ఉపాధ్యక్షులు ముంజల మహేందర్ గౌడ్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్రఅధికార ప్రతినిధి పచ్చిమట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఔరంగజేబు తెలంగాణ దెబ్బ రుచి చూపించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన దొరల అరాచకాలను మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావునికి ఘన నివాళులు అర్పించాము ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ , ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ ,గ్రామ కార్యదర్శి వెంకట లక్ష్మణ్ వార్డు సభ్యులు కుల బాంధవులు నాగపురి పైడి రాజ్ మార్క సదానంద మార్క సతీష్ మార్క రవికుమార్ మార్క రమేష్ మార్క సాయి కోటగిరి స్వామి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు**

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద కల్వల సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు కోరారు. గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దపల్లి మండలంలోని పెద్ద కల్వలలో నిర్వహించిన గ్రామ సభలో సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నర్ల కనకమ్మ పోలురాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. స్పెషల్ ఆఫీసర్ ఎంఆరఓ రాజయ్య సమక్షంలో జరిగిన ఈ సభలో వార్డుల వారీగా ఉన్న సమస్యలను చర్చించారు. ఉప సర్పంచ్ పర్స లక్ష్మి శంకర్, వార్డు సభ్యులు తమ పరిధిలోని అభివృద్ధి పనుల గురించి వివరించారు. జీపీఓ, పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలో పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సభల ద్వారా ప్రజలకు జవాబుదారీగా ఉంటామని సర్పంచ్ పేర్కొన్నారు.



# సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన గ్రామసభలు

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం..**

**ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం..**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాత వార్త :

గంగాధర మండలం మధురానగర్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రామాల్లో ఉన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రభుత్వం గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను నిర్వహిస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం మధురానగర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని



తానాజీ వాకడే తో కలిసి ఎమ్మెల్యే సత్యం ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తున్నట్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచితంగా సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు, మరో 3500 ఇండ్లు రానున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, ముక్కిపోయిన దొడ్డు బియ్యం ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల భాస్కర్, ఎంపీడీవో. రాము, ఉప సర్పంచ్ తూం రాజు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## చిన్న జయంతి ఉత్సవాలకు పోలీసుల పటిష్టమైన భద్రత చర్యలు

**భక్తుల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు**

**రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్ల వినియోగం**

మల్యాల /ప్రభాత వార్త



హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ బుధవారం అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేస్తూ, పోలీస్ అధికారులకు, సిబ్బందికి వైర్లెస్ సెట్ల ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తూ అన్ని విభాగాల మధ్య సమన్వయం కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మాల విరమణ, దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పటిష్ట బందోబస్తు కొనసాగించాలని, అనుకోని ఘటనలు చోటుచేసుకున్న వెంటనే స్పందించేలా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు.

**భక్తుల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు:**

భక్తులకు తక్షణ సహాయం అందించేందుకు పోలీస్, రెవెన్యూ మరియు వైద్య శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కాలినడకన వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్గమధ్యంలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి, తాగునీరు, ప్రథమ చికిత్స, మార్గదర్శక సేవలు అందిస్తున్నారు.

**రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్ల వినియోగం:**

హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు చేరుకునే సమయంలో ముఖ్యంగా రోడ్డు ఇరువైపులా జాగ్రత్తగా నడుస్తూ, వాహనాలను గమనిస్తూ తమ గమ్యస్థానానికి సురక్షి తంగా చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎలాంటి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలో బాగంగా భక్తుల యొక్క బ్యాగులు, జెండాలు మరియు ఇతర వస్తువులపై రేడియం స్టిక్కర్లను అంటిస్తున్నారు, చీకటి సమయంలో కూడా ఈ రేడియం స్టిక్కర్లు స్పష్టంగా కనిపించడంతో వాహనదారులు దూరం నుంచే భక్తులను గమనించి తమ వాహనాల వేగాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. దీని ద్వారా రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా



నివారించవచ్చన్నారు.

## కొండగట్టులో చలిగేంద్రాలు ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

మల్యాల/ప్రభాత వార్త

కొండ గట్టులో జరుగుతున్న హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటుచేసిన చల్లని మంచినీరు మజ్జిగ పండ్లు పంపిణీ కేంద్రాన్ని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లతా ప్రారంభించారు, ప్రసాద్, జిల్లా అధ్యక్షులు వకీల్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్, రెడ్డి, కోరుట్ల తహసిల్దార్ కృష్ణ, చైతన్య, టీఎన్జీవో కార్యదర్శి అమరేందర్ రెవెన్యూ నాయకులు మహమూద్ కరుణాకర్ కాజీమ్ రాణి విక్రమ్ శ్యామ్ పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి

చొప్పదండి ప్రభాతవార్త:



మండలంలోని కాట్నపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు గాజంగి రాములు, చుప్ప శ్రీనివాస్, కట్టేకోల లక్ష్మణ్, కట్టేకోల శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, నూతనంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్దిదారుల వివరాలను తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ రహిత ప్రయత్నంలో భాగంగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యలో ఎంపీడీఓ రామకృష్ణ చేతుల మీదుగా గ్రామానికి 250 స్టీల్ గ్లాస్ లని అందించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఓదెల రామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ సభ్యులు,గ్రామ కార్యదర్శి నరేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది , సంబంధిత అధికారులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలుమున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు సిద్ధంగా ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ అన్నారు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం వార్డు సభలను నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి సొంతింటి కల నెరవేర్చారని పేర్కొన్నారు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అన్ని వార్డులలో అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఒకటో వార్డు నుండి 14వ వార్డు వరకు అన్ని వార్డులలో వార్డు సభ్యులను నిర్వహించగా పలువురు పెన్షన్ పెన్షన్ ఇందిరమ్మ ఇల్లు తదితర సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులను సమర్పించుకున్నారు. పురపాలక సంఘం కమిషనర్ తోడేటి మనోహర్ కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్ చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ కణమల్ల రాజశేఖర్ వడ్లూరి అనూష శ్యాం కుమార్ ఓలుగొత్తుల సురేష్ కొత్త సుమలత గంగారెడ్డి రాజన్నల రాజు గుర్రం రాజేందర్ రెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి పిట్టల వెంకటేష్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ జిట్టా మంగ కుమార్ పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## అంగన్ వాడి పిల్లలకు దుస్తుల పంపిణీ

చొప్పదండి ప్రభాత వార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో అంగన్వాడి పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు ఏం మేరకు గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్ అంగన్వాడీ చిన్నారి పిల్లలకు స్కూల్ యూనిఫామ్ అందజేశారు కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ అంగన్వాడీలో పౌష్టిక ఆహారం గర్భిని. బాలింతలకు, పిల్లలకు, ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో గుమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం "డాక్టర్ అరుణ ఉపసర్పంచ్ ఇనకొండ రమణా రెడ్డి కార్యదర్శి శ్రీనివాస్ , అగ్రికల్చర్ ఏవో వంశీకృష్ణ,, జిపిఓ శ్రీనివాస్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, యూపీఎస్ ప్రధానోపాధ్యాయులు వీరేశం ఏఎన్ఎం లలిత,, వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్, వివోఏ, లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వవిప్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



వేములవాడ రూరల్ మండలం లోని చెక్కపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశ కార్యక్రమాని విచ్చేసినటువంటి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ లబ్ది దారులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికీ నూతన వస్త్రాలను అందజే శారు దశల వారీగా నిరుపేదలందరికి దశలవారీగా ఇందిరమ్మ గృహాలను నిర్మించి సొంత ఇంటి కలని నిజం చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వవిప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు గ్రామంలోని వంగ మోనిక హరీష్ గార్ల గృహప్రవేశం కార్యక్రమం లో పాల్గొని వారికీ పట్టు వస్త్రాలు అందించారు ఇట్టి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ పాల్గొని దంపతులకు స్వీట్ తినిపించారు లబ్దిదారులు విప్ గారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి ధన్యవాదములు తెలిపినారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ లక్ష్మి మరియు ఇందిరమ్మకమిటీ సభ్యులు నల్ల తిరుపతిరెడ్డి ఎడపల్లి అనిల్ కుమార్ ఎడపల్లి వందన కాసరవెని. మంగ. వంగ గంగాధర్ పంచాయతీ కార్యదర్శి జి.చందన మరియు కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ జైపాల్ రెడ్డి ఉప సర్పంచ్ సురేష్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎడపల్లి విష్ణు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దేశీ కోడెలను మాత్రమే కానుకగా ఇవ్వాలి

## - కోడెలను సమర్పించే భక్తులకు ఈవో విజ్ఞప్తి

వేములవాడ, ప్రభాతవార్త:

దేశీ కోడెలను మాత్రమే కానుకగా ఇవ్వాలని వేములవాడ రాజన్న ఆలయానికి కోడెలను సమర్పించే భక్తులకు ఈవో ఎల్.రమాదేవి విజ్ఞప్తి చేశారు. భక్తులు కోడెలను తీసుకు వచ్చేటప్పుడు అవి ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. ఇటీవల కొంత మంది భక్తులు పాలు మానని చిన్న కోడెలను చాలా చిన్న వయసులో ఉన్న కోడెలను, ఆరోగ్యం బాగా లేని కోడెలను దూర ప్రాంతాల నుంచి వాహనాలు తీసుకు వస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ కోడెలను కార్లకు కట్టేసి సరైన జాగ్రత్తలు లేకుండా తీసుకు రావడం వల్ల కొన్ని కోడెలకు గాయాలు అవుతున్నాయని, అలాగే ప్రయాణ సమయంలో సరైన ఆహారం, నీరు అందక ఆలయానికి చేరుకునే సమయానికి అవి బలహీనంగా మారుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ఆలయం వద్ద ఆ కోడెలను స్వీకరించలేని పరిస్థితుల్లో కొంత మంది భక్తులు వాటిని ఆలయ పరిసరాల్లోనే విడిచి పెట్టి వెళ్తున్నారని తెలిపారు. అలాగే విడిచి పెట్టిన కోడెలను ఆలయ గోశాలకు తరలిస్తున్నప్పటికీ వాటిలో కొన్ని అనారోగ్యంతో మృతి చెందుతున్నాయని, దీని వల్ల ఆలయానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని ఈవో వివరించారు. అందు వల్ల భక్తులు స్వామివారికి ఆరోగ్యంగా ఉన్న దేశీ కోడెలను మాత్రమే సమర్పించాలని సూచించారు. ఇంకా భక్తుల సౌకర్యార్థం ఆలయంలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు ఆలయ ప్రచార శాఖలో రూ.2,116 నుంచి తమకు తోచినంత విరాళం చెల్లించి అధికారిక రశీదు తీసుకొని గోశాలకు వెళ్తే అక్కడి నుంచే కోడెను అందజేస్తామని చెప్పారు. ఇలా చేస్తే భక్తులు ఇంటి దగ్గర నుంచి కోడె కొనుక్కొని తీసుకు రావాల్సిన అవసరం లేకుండా స్వామివారికి మొక్కులు సులభంగా చెల్లించుకోవచ్చని తెలిపారు.

# కోనరావుపేట గ్రామసభ రసభస

### పథకాల అమలు పై గ్రామస్తుల ఆగ్రహం

### సమాధానం లేక సభ ముగింపు



**ప్రభాతవార్త కోనరావుపేట:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోనరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభ ఉద్రిక్త వాతావరణంలో సాగి చివరికి రసభసగా ముగిసింది.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులను, ప్రజాప్రతినిధులను బహిరంగంగా నిలదీశారు.సభ ప్రారంభంలో అధికారులు ప్రభుత్వ పథకాల పురోగతిని వివరించేందుకు ప్రయత్నించగా, గ్రామస్థులు ఒక్కసారిగా ఆగ్రహంతో లేచి ప్రశ్నలుసంధించారు.ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటించిన "ఆరు గ్యారెంటీలు" అమలు విషయంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. "ప్రకటనలకే పరిమితమైపోయిన ఈ పథకాలు గ్రామస్థులకు ఎక్కడ అందుతున్నాయి?" అంటూ ప్రజలు ప్రశ్నించారు మహిళ సంఘాల కొనుగోలు కేంద్రంలో వచ్చిన లాభాలను వివరణ చెప్పాలని సింగల్ వండు కొనుగోలు కేంద్రంలో లాభాలు వస్తే మహిళా సమైక్యకు ఎందుకు లాభం రాదని నిల తీశారు .రైతు భరోసా పథకం కింద రెండు దఫాలు డబ్బులు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్ ల సబ్సిడీ అందిస్తామని చెప్పినా అది అందుబాటులో లేదని మహిళలు తెలిపారు.గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని చెప్పినా బిల్లులు యథావిధిగా వస్తున్నాయని వినియోగదారులు మండిపడ్డారు.ఇందిరమ్మ ఇళ్ల పంపిణీపై కూడా గ్రామస్థులు తీవ్ర ఆరోపణలు చేశారు. అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించలేదని . ఈ వ్యవహారంపై పారదర్శక విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఇక రబీ సీజన్‌లో వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు అది అమలు కాలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ఖర్చులు, తగ్గుతున్న ఆదాయంతో రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ హామీలు అమలు చేయకపోవడం తీవ్ర అన్యాయం అని అన్నారు.గ్రామస్థులు అడిగిన ప్రశ్నలకు ప్రజాప్రతినిధులు, అధికారులు సరైన సమాధానాలు ఇవ్వలేకపోయారు. కొంతసేపు వాగ్వాదాలు చోటుచేసుకుని సభలో ఉద్రిక్తత మరింత పెరిగింది. పరిస్థితి అదుపు తప్పుతుందనే భావనతో అధికారులు, ప్రజాప్రతినిధులు సభను ముగించుకుని వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మస్కూరి కాశీరాం ఉపసర్పంచ్ జింక రేవతి ఏపీఓ శ్రీనివాస్ వార్డు సభ్యులుగ్రామస్థాయి అధికారులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇరువై ఏళ్ల కాలువకు మోక్షం..!

### పూడికతీత పనులు ప్రారంభించిన సర్పంచ్

### హర్షం వ్యక్తం చేసిన ఆయకట్టు రైతులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



20 ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని సాగునీటి కాల్వకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఆయకట్టు రైతులు పంట సాగుకు వ్యవసాయ బావులపై ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఆయకట్టు రైతుల సమస్యలు పరిష్కరించేందుకు సర్పంచ్ కుంటేలి నాగరాజు నడుం బిగించారు. వెంటనే తూము కాలువలో పూడికతీత పనులు ప్రారంభించి రైతులు, ప్రజలతో శభాష్ అనిపించుకున్నాడు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని ఊర చెరువు తూము కాలువ పూడికతీత పనులను గురువారం సర్పంచ్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంటేల్లి నాగరాజు మాట్లాడుతూ కాలువలో పూడిక, చెత్త చెదారంతోపాటు కాలువ గట్టు పైన చాలాచోట్ల చెట్లు ఏపుగా పెరిగాయన్నారు. సుమారు కిలోమీటరు మేర ఉన్న సుద్దాల ఊర చెరువు కట్ట పై రవాణాకు, రైతులకు ఇబ్బందిగా ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ల చెట్లను తీసి వేసి బాగు చేస్తామన్నారు. ఆయకట్టుకు సాగునీరు అందించే లక్ష్యంగా ఈ పనులు చేపట్టామన్నారు. గ్రామ ప్రజలు, రైతులు సహకరించాలని విజ్ఞప్తి చే శారు. ఆయన వెంట ఉప సర్పంచ్ శ్రీ



రామోజు సాయి కిరణ్,వార్డు స భ్యులు ప్రణీత, జన వ్వ, విజయ్, జమునా, రమేష్, మమత, కన కసిద్ధి రాములు, వంశీ, బాబు, పంచాయతీ కార్య దర్శి అభిలాష్, నాయకులు కాశ వేణి మహే ష్, కచ్చకాయల మహేష్, దొబ్బల దేవయ్య, సోమిశెట్టి నాగరాజు, దొబ్బల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక గ్రామసభలు



**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండలం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలో అన్ని గ్రామాల్లో గ్రామ సభలను గురువారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామసభలో ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో సాధించిన విజయాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామసభల ద్వారా ప్రజలకు వివరించారు, చందుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రాధ పాల్గొని ప్రభుత్వ సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు, ప్రభుత్వం అందిస్తున్న రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ గృహాలు, రైతు బీమా, రైతు భరోసా, గృహజ్యోతి, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సుపై ప్రజలకు అవగాహన కల్పించారు, మండలంలో అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటు చేశారు, బండపల్లి లో జరిగిన గ్రామసభలో తాహసిల్దార్ భూపతి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రతిజ్ఞ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు పులి సత్యం, కటకం మల్లేశం, చిలుక మల్లేశ్వరి అంజిబాబు తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్థాయి ఉద్యోగులు పాల్గొన్నారు.

# శాత్రాజుపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం

### - పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజుపల్లి, అదేవిధంగా అర్బన్ మండలం కోడుముంజ గ్రామంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ మహోత్సవంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు.

## పాదయాత్రగా కొండగట్టుకు తరలిన హనుమాన్ మాలదారులు

**చందుర్తి ప్రభాతవార్త:**చందుర్తి మండల కేంద్రం చెందిన హనుమాన్ మాలదారులు గురువారం పాదయాత్ర చేస్తూ జగిత్యాల జిల్లా కొండగట్టు కు తరలి వెళ్లారు. హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా చందుర్తిలోని గండి హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు హనుమాన్ నామస్మరణతో, భజనలు చేస్తూ పాదయాత్రగా బయలుదేరారు. అలాగే మిగతా గ్రామాల నుండి పెద్ద ఎత్తున హనుమాన్ దీక్షాపరులు కొండగట్టుకు తరలి వెళ్లారు.



# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

## -మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా మంథని మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారిగా వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులు ఐన వారందరికీ సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రణాళికను తయారు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి, చేయూత, పథకాల గురించి వివరించారు. పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు అదేవిధంగా ఉచిత విద్యుత్తును పొందుతున్న వారి వివరాలను వెల్లడించారు. వార్డుల వారిగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు వారి నుండి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారందరికీ పథకాలను అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక మండలి సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి లు, డాక్టర్ శంకరమ్మ , మెప్మా సీ వో లావణ్య, ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్స్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి-ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలి

### 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామ అభివృద్ధికి చర్యలు

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**రామగిరి ప్రభాతవార్త:** ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ రేండ్ల శారద అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తుందని అన్నారు. 99 రోజుల స్పెషల్ ప్రోగ్రాం క్రింద పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, వైద్యశాఖ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు, రోడ్డు భద్రత పై అవగాహన, వ్యవసాయం , మహిళా సంక్షేమం వంటి వివిధ రంగాలపై ప్రత్యేక కార్యక్రమాలు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు నేడు గ్రామ సభ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల సంబంధించి ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాల ను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై సలహాలు అందించాలని అన్నారు. డిసెంబర్ నెలలో గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా ముగిసి పాలక వర్గాలు ఏర్పడ్డాయని, 15 వ ఆర్థిక సంఘం సంబంధించి పెండింగ్ నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్, డి ఎల్ పి ఓ, ముత్యం రెడ్డి కొమురయ్య ,పిఆర్ ఏఈ వరలక్ష్మి, కృషి విజ్ఞాన కేంద్ర అధికారులు వెంకన్న ,డాక్టర్ నవ్య, ఆర్ ఐ ,కే. మహేష్, కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, జిపిఓ తిరుపతమ్మ, ఐకెపి సి సి శ్రీధర్ , ఉప సర్పంచ్ మహేందర్ వార్డు సభ్యులు బండ మహేందర్, రేండ్ల కుమారస్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు పండ్ల పంపిణీ

మంథని రూరల్ ప్రభాతవార్త:



మహారాష్ట్ర నుండి మంథని ప్రాంతానికి కూలి పనుల నిమిత్తం వాహనంలో వస్తుండగా ప్రమాదానికి గురైన బాధితులకు ఖానాపూర్ యువకులు సహాయం అందించారు. బుధవారం సాయంత్రం మంథని మండలంలోని ఎక్లాస్పూర్ సమీపంలో తుఫాన్ వాహనం బోర్లపడటంతో అందులో ప్రయాణిస్తున్న వారు గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనిం చిన ఖానాపూర్ యువకులు వెంటనే స్పందించి వారికి ధైర్యం చెప్పి అరటి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంజర్ల శ్రావణ్, పర్శవేనా సంజయ్, అమ్మకుంటి శ్రీధర్ పాల్గొన్నారు.

# బహుజనులు రాజ్యాధికారం దిశగా పోరాడాలి

### రామగిరిలో ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**రామగిరి ప్రభాతవార్త:** బానిస సంకెళ్లు తెంపుకొని బహుజనులు రాజ్యాధికారం దిశగా పోరాటం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గురువారం రామగిరి మండలం సెంట నరికాలని లో బుడిగే క్రాంతి గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న316 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం మాట్లాడారు. 300 ఏండ్ల క్రితమే సర్వాయి పాపన్న గోల్కొండ ఖిల్లా పై బహుజనుల జెండాను ఎగరవేశాలని ఆయన స్ఫూర్తితో బహుజనులకు రాజ్యాధికారం కోసం ఎక్కడ బీసీ అభ్యర్థి చట్టసభలకు పోటీ చేసిన పార్టీలకు అతీతంగా ఎస్సీ ఎస్టీ బీసీలు సంఘటితంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మీర్యాల రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, ఆరెల్లి కొమురయ్య గౌడ్, మోల్మూరి శ్రీనివాస్, వెగోల్లపు మల్లయ్య గౌడ్, మల్యాల మోహన్ గౌడ్, వేగోళపు రాజబాబు గౌడ్, గండి మమతా గౌడ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# క్రాంతిని సన్మానించిన మత్స్యశాఖ మంత్రి

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీలో 6వ వార్డు నుండి విజయం సాధించిన పోతరవేన శ్రీలత క్రాంతిని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిడి శ్రీహరి సన్మా నించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరినీ క్రాంతి కలిసిన సందర్భంగా ఆయన సన్మానించారు.

# మంథనిలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

## -అందంగా ముస్తాబైన దేవాలయాలు

మంథని ప్రభాతవార్త:



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం మంథని పట్టణంలో హనుమాన్ దేవాలయం భక్తులు అందంగా ముస్తాబు చేయడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పెంజరు కట్ట హనుమాన్ దేవాలయంలో స్వామివారిని భక్తులు అందంగా ముస్తాబు చేశారు. దేవాలయాన్ని మొక్కజొన్న కంకుల తో తోరణాలు గా అలంకరించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఎక్కహం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం నుండి శుక్రవారం ఉదయం వరకు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని బోయినపేట గ్రామంలో ఉన్న బలవీర హనుమాన్ దేవాలయంలో అధిక సంఖ్యలో భక్తులు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని పలు హనుమాన్ దేవాలయాలలో గురువారం ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో హనుమాన్ భక్తులతో పాటు పలువురు పాల్గొన్నారు.

**మంథని వార్త**



# అందరి సహకారంతో గ్రామాభివృద్ధి

## -కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్

మంథని రూరల్ ప్రభాతవార్త;



గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానని మండలంలోని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ అన్నారు. గురువారం కన్నాల గ్రామంలో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ 2 నుండి ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల రూపాయల బీమా కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే రైతులకు బోనస్ రూ.500 రూపాయల గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తుందని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదె దివ్య , మంథని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి మధుకర్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### -గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి అని జిల్లాల్లపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం అధికారులకు సూచించారు. గురువారం ముత్తారం మండలం జిల్లాల్లపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందల రూపాయల గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్ల కొనుగోలుకు బోనస్ వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. పథకాల లబ్ధి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కోరారు. గ్రామస్థులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బందిని ఆదేశించారు. ఈ సభలో ఉప సర్పంచ్ జన్నే శ్రీవాణి ప్రవీణ్‌తో పాటు వార్డు సభ్యులు గట్టయ్య, పోచయ్య, రేవతి, సమ్మయ్య, తిరుమల పాల్గొన్నారు. ఏపీఓ దయమనీ, లావణ్య, వివిధ విభాగాల అధికారులు పాల్గొని ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు.

# కన్నాల సీసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**మంథని రూరల్ ప్రభాతవార్త;** మంథని మండలంలోని కన్నాల గ్రామంలో సిసి నిర్మాణ పనులు సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ గురువారం ప్రారంభించారు . మంత్రి శ్రీధర్ బాబు కృషితో కన్నాల గ్రామానికి రూ. 10 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇట్టి నిధులతో కన్నాల, వేంపాడు గ్రామాలలో సిసి రోడ్డు నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదె దివ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్, వార్డు సభ్యులు కావటి రజిత ,పర్శవేన అనిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కావటి సందీప్ యాదవ్, ఉడుత పర్వతాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### -ధర్మపురి క్షేత్రంలో హనుమాన్ భక్తుల సందడి

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి క్షేత్రం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకల్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంతో పాటు గోదావరి తీరాన ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన హనుమాన్ భక్తులతో స్థానిక భక్తులు ఉదయం వేళలో పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించి ఆంజనేయస్వామి దేవాలయాలంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. హనుమాన్ దీక్షాపరులు అధిక సంఖ్యలో క్షేత్రానికి రావడంతో క్షేత్రంలో హనుమాన్ భక్తుల సందడి కనిపించింది. ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ దీక్ష పరులు పూజలు నిర్వహించిన అనంతరం తమ దీక్షలను విరమించగా, మరికొందరు భక్తులు నూతనంగా హనుమాన్ దీక్షను ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్, బ్రాహ్మణ సంఘం



అధ్యక్షులు ఇందారపు రామన్న ఆధ్వర్యంలో స్థా నిక బ్రాహ్మణ సంఘం సమీపాన గల స్థలంలో వీధి ప్రజల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్థానిక రైస్ మిల్ వ్యాపారి అక్కనపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో తమ కుమారులు అక్కనపల్లి సందీప్, శ్వేతన్ లు హనుమాన్ భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు ధర్మపురి క్షేత్రంలో భక్తుల సందడి కనిపించింది.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

### -రాఘవపట్నంలో మంత్రి ప్రత్యేక పూజలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :





గొల్లపల్లి మండలంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి, శ్రీ భక్తాంజనేయ స్వామి, శ్రీ బాలాంజనేయ స్వామి, బెస్తపల్లి ఆంజనేయస్వామి దేవలయాలతో పాటు మండలంలోని ప్రతి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయాలు మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. గురువారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు రామనామస్మరణతో ఆలయాలు మారు మోగాయి. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేసి, భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. రాఘవపట్నం గ్రామంలోని గ్రామం నుండి ఆంజనేయస్వామి ఆలయం వరకు రెండు కిలోమీటర్లు వెళ్లడానికి భక్తులకు స్థానిక సర్పంచ్ కాసారపు భవానీ అరవింద్ గౌడ్ లు ఉచిత ఆటో సౌకర్యం కల్పించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేసి, భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. రాఘవపట్నం గ్రామం లోని గ్రామం నుండి ఆంజనేయ స్వామి ఆలయం వరకు రెండు కిలోమీటర్లు వెళ్లడానికి భక్తులకు స్థానిక సర్పంచ్ కాసారపు భవానీ అరవింద్ గౌడ్ లు ఉచిత ఆటో సౌకర్యం కల్పించారు. హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని గుండు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. అలాగే ఆలయ ఆవరణలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం గొల్లపల్లి మండలం గంగాదేవిపల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్‌తో మాట్లాడి తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్, రాఘవపట్నం సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, ఉప సర్పంచ్ శిరవేణి రవి, ఏ ఏం సి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు ని శాంత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఉట్కూరి సురేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మోహన్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, సర్పంచులు కొలకాని జలందర్, ఓరగంటి తిరుపతి, మ్యాక స్వామి ,మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతి గౌడ్, చిర్ర గంగాధర్, నాయకులు కాసారపు ప్రవీణ్ గౌడ్, రాపల్లి గంగన్న పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్‌కు ఘన సన్మానం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం రూపనారాయణ పేట గ్రామంలో వాసవి క్లబ్ ఓదెల మండల కమిటీ సభ్యులు గురువారం ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించినారు వాసవి క్లబ్ ఓదెల సభ్యులు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేసినారు ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యకురాలు కండెం మమత వాసవి క్లబ్ అధ్యక్షుడు కండెం మణితేజ ట్రెజర్ గరేపెల్లి శ్రీకాంత్ ఆర్యవైశ్య యూత్ ఓదెల మండలం అధ్యక్షులు పుల్లూరి పృథ్వీరాజ్. ఆర్యవైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షుడు పుల్లూరి రాంబాబు. ఆకుల మంజుల సంపత్ .కిషన్ .శ్రీనివాస్ భాస్కర్. ప్రసాద్ రజినీకాంత్. సురేష్. తదితర ఆర్యవైశ్య కుల బాంధవులు పాల్గొనారు.

## కోడెల సంరక్షణలో నిర్లక్ష్యం వహించవద్దు

### – వేములవాడ రాజన్న ఆలయ ఈవో రమాదేవి

వేములవాడ, ప్రభాతవార్త:

గోశాలలోని కోడెల సంరక్షణలో నిర్లక్ష్యం వహించవద్దని వేములవాడ రాజన్న ఆలయ ఈవో రమాదేవి సూచించారు. గురువారం తిప్పాపురం గోశాలను ఆమె సందర్శించి, కోడెలకు అందిస్తున్న పశు గ్రాసం నాణ్యతను స్వయంగా పరీక్షించారు. డీసీఎం వాహనంలో వచ్చి మేత బాగులను తెరిపించి, వాటిలోని నాణ్యతను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గోశాల ప్రాంగణంలోని పరిశుభ్రత, షెడ్ల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. బయో గ్యాస్ ప్లాంట్ పని తీరును సమీక్షించి, పశువులకు ఎప్పటికకప్పుడు తాజా ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు. దేవస్థానానికి వచ్చే కోడెల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ తనిఖీలో విజయ్, గొట్టం రవి, ఇతర సిబ్బంది పాల్గొని గోశాల నిర్వహణ వివరాలను ఈవోకు వివరించారు.



# ధర్మపురి వార్త

## గోవిందుపల్లిలో హోరాహోరీగా ఎడ్లబండ్ల పోటీలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి సందర్భంగా గొల్లపల్లి మండలం గోవిందుపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు ఉత్సాహభరితంగా, హోరాహోరీగా సాగాయి. గ్రామంలో పండుగ వాతావరణంలో జరిగిన ఈ పోటీలకు పరిసర గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చి సందడి చేశారు. పోటీల ప్రారంభానికి ముందు ఆలయ కమిటీ సభ్యులు కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. పోటీలలో పాల్గొన్న ఎడ్లబండ్ల యజమానులు తమ ప్రతిభను ప్రదర్శించగా ప్రేక్షకులు హర్షధ్వానాలతో ఉత్సాహపరిచారు. ఈ పోటీలలో తిరుమలాపూర్‌కు చెందిన షేక్ అయాన్ మొదటి బహుమతిని గెలుచుకోగా, వారికి దాతలు మ్యాక భూమయ్యలక్ష్మీ ్మ, సర్పంచ్ మ్యాక స్వామి ఆధ్వర్యంలో రూ. 21 వేలు నగదు బహుమతిని అందజేశారు. ద్వితీయ బహుమతిని గెలుచుకున్న గుండు మల్లన్న (శకల్ల)కు గోవిందుపల్లి యూపీఎస్ 200405, 7వ తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ. 15 వేలు బహుమతిని అందజేశారు. మూడో బహుమతిని వెలుగుమట్లకు చెందిన గుడ్ల మేడాన్ష్ గెలుచుకోగా, వారికి ఉప సర్పంచ్ కోట అశోక్‌సుజాత రూ. 10 వేల నగదు బహుమతిని అందజేశారు. విజేతలకు ఆలయ కమిటీ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జంగిలి సురేష్, సర్పంచ్ మ్యాక స్వామి, ఉప సర్పంచ్ కోట అశోక్, కారోబార్ సైండ్ల దామోదర్, గ్రామస్తులు ముస్కు మల్లారెడ్డి, కోట మహేష్, కాలువ రాజయ్య, ఇప్ప మల్లేష్ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**గొల్లపల్లి, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన గంగారాం-విజయ దంపతుల నిరుపేద కుటుంబానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వారి కుమార్తె మనోహరి(45) చిన్నప్పటి నుండి పోలియోతో బాధపడుతూ మంచానికే పరిమితమవడంతో కుటుంబం ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా వారి యొక్క ఆర్థిక పరిస్థితులను వివరిస్తూ ఆర్థిక సహాయం చేయాలని కోరగా విషయం తెలిసిన హరీష్ రెడ్డి వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బొల్లం మల్లేశం, గాజుల శ్రీనివాస్ గౌడ్, బిసగోని మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపుటంచున సిరిసిల్ల సెస్..

**సిరిసిల్ల బ్యూరో , ప్రభాతవార్త** రాజన్న సిరిసిల్ల జిల్లాకే మణిహారం, ఆసియా ఖండంలోనే అతిపెద్ద సహకార విద్యుత్ సంస్థగా పేరుగాంచిన సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్ ) నేడు అస్తిత్వ పోరాటంలో పడింది. దశాబ్దాలుగా రైతులకు, నేతన్నలకు వెలుగులు పంచిన ఈ సంస్థ ఇప్పుడు కనుమరుగు కానుందా? అనే ఆందోళన జిల్లా ప్రజల్లో నెలకొంది. సహకార స్ఫూర్తితో సామాన్యులకు సేవలందించిన సెస్ చుట్టూ ఇప్పుడు విలీన రాజకీయాలు ముసురుకుంటున్నాయి.సంస్థలో అవినీతి జరిగినా, నిధుల మళ్లింపు జరిగినా బాధ్యులైన పాలకవర్గంపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. కానీ, ఆ నెపాన్ని సామాన్య వినియోగదారులపై నెట్టడం ఎంతవరకు సమంజసం? సంస్థను ప్రక్షాళన చేయాల్సింది పోయి, ఏకంగా దాని ఉనికికే దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకోవడం వెనుక లోతైన కుట్ర దాగి ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తప్పు చేసిన వారిని వదిలేసి, ప్రజల ఆస్తిని ప్రభుత్వ రంగ సంస్థలో కలిపేయడం ప్రజాస్వామ్య విరుద్ధం.

### ఎన్పీడీసీఎల్ రాక.. తాత్కాలికమా? శాశ్వతమా?

సెస్ నిర్వహణ బాధ్యతలను, విద్యుత్ పంపిణీ పగ్గాలను ఎన్పీడీసీఎల్ కు అప్పగించడం వెనుక పెద్ద వ్యూహమే ఉన్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతానికి ఇది తాత్కాలిక ఏర్పాటు అని చెబుతున్నప్పటికీ, లోలోపల విలీన ప్రక్రియకు పునాదులు పడుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు . పంపిణీ బాధ్యతలు వేరే సంస్థకు వెళ్లడం అంటే, సెస్ కేవలం పేరుకే పరిమితమై, కాలక్రమేణా తన స్వయంప్రతిపత్తిని కోల్పోవడమే.

### నేతన్నల భవిష్యత్తుకు ముప్పు!

సిరిసిల్ల ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి నేత పరిశ్రమకు సెస్ అండగా నిలిచింది. తక్కువ ధరకు విద్యుత్ అందిస్తూ వేల కుటుంబాలకు ఉపాధి కల్పించింది. ఒకవేళ సెస్ విలీనం జరిగితే, భవిష్యత్తులో నేతన్నలకు అందే విద్యుత్ రాయితీలు కొనసాగుతాయా? అన్నది పెద్ద ప్రశ్నార్థకం. ప్రభుత్వ నిబంధనల పేరుతో అదనపు భారాలు పడితే, నేతన్న మళ్లీ ఆకలి కేకల బాట పట్టే ప్రమాదం ఉంది.

### రైతన్నకు అందని వెలుగులు!

సహకార వ్యవస్థలో రైతులకు ఉన్న ప్రాధాన్యత ప్రభుత్వ సంస్థల్లో ఉండదు. పంపిణీ బాధ్యతలు మారితే, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరాలో జాప్యం జరిగే అవకాశం ఉంది. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు, రైతులకు సేవ చేయడంలో సెస్ చూపిన చొరవ ఎన్పీడీసీఎల్ చూపిస్తుందా అన్నది సందేహమే. దశాబ్దాలుగా మెరుగైన విద్యుత్ సేవలు అందించిన సంస్థగా సెస్‌కు మంచి గుర్తింపు ఉంది. వినియోగదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించే వెసులుబాటు ఇక్కడ ఉండేది. ఇప్పుడు వ్యవస్థ మారితే, సామాన్యులు తమ ఫిర్యాదుల కోసం ఎక్కడో ఉన్న ఉన్నతాధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. స్థానిక సంస్థను కాపాడుకోవడం వినియోగదారులందరి బాధ్యతగా మారింది.

### కుట్రలపై మరో పోరాటానికి సిద్ధం!

అన్యాయం జరిగితే సహించని సిరిసిల్ల గడ్డ ఇప్పుడు మరో ఉద్యమానికి సిద్ధమవుతోంది. ఇది కేవలం ఒక సంస్థ సమస్య కాదు, జిల్లా ఆత్మగౌరవ సమస్యగా ప్రజలు భావిస్తున్నారు. విలీన ప్రయత్నాలను అడ్డుకోవడానికి అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు, ప్రజలు ఐక్యమవుతున్నాయి. తమ కళ్లముందే దశాబ్దాల చరిత్రను భూస్థాపితం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిస్తున్నారు.

### సహకార స్ఫూర్తిని కాపాడుకుందాం!

రాజకీయ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్థను బలి చేయవద్దని మేధావులు కోరుతున్నారు. సెస్ అంటే కేవలం వైర్లు, స్తంభాలు కాదు.. అది రైతుల,కార్మికుల కష్టం, లక్షలాది మంది వినియోగదారుల నమ్మకం. ఈ నమ్మకాన్ని వమ్ము చేస్తూ విలీనానికి పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రజలు హెచ్చరిస్తున్నారు

# రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :

రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలోని సెంటర్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,వయోవృద్ధులు, వికలాంగులు,ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని,రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అని, రైతులు తమ పంటను సంబంధిత కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరకు అమ్ముకోవాలని కోరారు. రైతులు పండించిన మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం తగిన మద్దతు ధర 2400 రూపాయలు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని, మధ్యవర్తులు లేకుండా నేరుగా తమ పంటను విక్రయించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం మా ప్రాధాన్యత అని తెలిపారు. కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, రైతులకు లాభదాయకమైన విధానాలను అమలు చేస్తూ, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు, రైతులకు ఎలాంటి



ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ యార్లుజిల్లాలో ఈరోజు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుకున్నామని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాల ని తెలిపారు. తూకం, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలను వేగవంతంగా నిర్వహించి, రైతులకు సకాలంలో నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను శుభ్రంగా, తేమ శాతం ప్రమాణాలకు అనుగుణంగా తీసుకురావాలని సూచించారు. అంతకుముందు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చేర్మన్ ఎలా వెంకటరెడ్డి లు రైతుల సౌకర్యార్థం మార్కెట్ లో సీసీ కళాలు ఏర్పాటు కోసం కోటి 50 లక్షలు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీసీ కల్లాలు ఏర్పాటు చేసేందుకు నిధుల మంజూరుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు, తహసిల్దార్ వరప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, మార్క్ఫెడ్ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# జిల్లాకు కీర్తి తెచ్చిన అటవీశాఖ అధికారి

**అటవీశాఖ శిక్షణలో నాలుగు బంగారు పతకాలు సాధించిన రహిమతుల్లా**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అటవీశాఖ శిక్షణలో పెద్దపల్లి జిల్లా అధికారి అసాధారణ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. జిల్లాలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ స్ట్రైక్ ఫోర్స్‌లో పనిచేస్తున్న ఎస్.డి. రహిమతుల్లా ఉద్యోగ పదోన్నతి కోసం హైదరాబాద్‌లోని దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో నిర్వహించిన మూడు నెలల శిక్షణలో నాలుగు బంగారు పతకాలు సాధించారు. ఫారెస్ట్ సర్వే, మెన్సు రేషన్, ఇంజినీరింగ్, సిల్వికల్చర్, ఫారెస్ట్ రీసెర్చ్, అటవీ ఉత్పత్తులు, జీవనోపాధి, ప్లాంటేషన్ ఫారెస్ట్రీ, సోషల్ ఫారెస్ట్రీ, వైల్డ్ లైఫ్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి ఈ మెడల్స్ కైవసం చేసుకున్నారు.



శిక్షణ ముగింపులో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ డాక్టర్ సి. సువర్ణ, డైరెక్టర్ డాక్టర్ ప్రియాంక వర్గీస్ చేతుల మీదుగా ఈ పురస్కారాలను అందుకున్నారు. రహిమతుల్లా సాధించిన విజయాన్ని జిల్లా అటవీ అధికారి సీహెచ్ శివయ్య, ఇతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత

- భక్తుల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు
- రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్ల వినియోగం

**ఎస్పీ అశోక్ కుమార్**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు.భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేస్తూ, పోలీస్ అధికారులకు, సిబ్బందికి వైర్లెస్ సెట్ల ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తూ అన్ని విభాగాల మధ్య సమన్వయం కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మాల విరమణ, దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు. ముక్యంగా రాత్రి వేళల్లో పటిష్ట బందోబస్తు కొనసాగించాలని, అనుకోని ఘటనలు చోటుచేసుకున్న వెంటనే స్పందించేలా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. భక్తులకు తక్షణ సహాయం అందించేందుకు పోలీస్, రెవెన్యూ మరియు వైద్య శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కాలినడకన వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్గమధ్యంలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి, తాగునీరు, ప్రథమ చికిత్స, మార్గదర్శక సేవలు అందిస్తున్నారు. హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు చేరుకునే సమయంలో ముఖ్యంగా రోడ్డు ఇరువైపులా జాగ్రత్తగా నడుస్తూ, వాహనాలను గమనిస్తూ తమ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఎలాంటి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలో బాగంగా భక్తుల యొక్క బ్యాగులు, జెండాలు మరియు ఇతర వస్తువులపై రేడియం స్టిక్కర్లను అంటించడం జరిగింది. చీకటి సమయంలో కూడా ఈ రేడియం స్టిక్కర్లు స్పష్టంగా కనిపించడంతో వాహనదారులు దూరం నుంచే భక్తులను గమనించి తమ వాహనాల వేగాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. దీని ద్వారా రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చుఅన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- సమస్యల పరిష్కారానికే గ్రామసభలు
- కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:




ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష ్యమని సమస్యల పరిష్కారానికే గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.గురువారం కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ చిత్రా మిశ్రా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని తెలిపారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం,రైతు భరోసా సన్న బియ్యం,పింఛన్లతో పాటు ఇతరత్రా పథకాలు లబ్ధి పొందుతున్న వారి వివరాలను గ్రామసభల్లో అధికారులు వెల్లడిస్తారని తెలిపారు. పథకాల అమలులో ఏమైనా ఇబ్బందులు ఉన్నా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను ప్రజలంతా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. గ్రామసభ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే మహేశ్వర్,కరీంనగర్ రూరల్ తహసిల్దార్ నర్సింగరావు, సర్పంచ్ సాయిళ్ళ శ్రావణి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బహుజనుల ఆత్మగౌరవం, పీడిత పక్షాల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ కోరారు. గురువారం పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత జనుల కోసం సర్వస్వాన్ని ధారబోసిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం గర్వకారణమన్నారు. ఆయన సేవలకు గుర్తుగా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. సామాజిక విప్లవకారుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిట్టల ఎల్లయ్య పల్లి లో చలివేంద్రం ప్రారంభం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో వేసవికాలం దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ను ప్రారంభించిన సర్పంచ్ పిట్టల రవికుమార్ ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అమూల్య ఉప సర్పంచ్ శ్రీకాంత్ వార్డ్ సభ్యులు రాజ్ కుమార్ శారద సుష్మ అనిత తదితరులు పాల్గొన్నారు అట్లాగే ఈరోజు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జరిగిన అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ గ్రామ కార్యదర్శి అమూల్య ఉప సర్పంచ్ శ్రీకాంత్ వార్డ్ నెంబర్లు గ్రామస్థాయి ఉద్యోగులు గ్రామ ప్రజలు యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓదెల గ్రామ పంచాయతీలలో గ్రామసభలు

**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండలంలోని 22 గ్రామపంచాయతీ లలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహించారు అందులో భాగంగా ఓదెల మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జే రంగారెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు చేయూత పెన్షన్ కొత్త రేషన్ కార్డులు తదితర పథకాలను ప్రజలకు వివరించారు ఓదెలలో ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ వార్డు సభ్యుల తోపాటు ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు అలాగే పోత్కపల్లి, శానగొండ, జీలకుంట, కొలనురు, పిట్టల ఎల్లయ్య పల్లి, కొమిర, నాంసాని పల్లి, హరిపురం, గోపరపల్లి,గుండ్లపల్లి, మడక, కనగర్తి, ఇందుర్తి, బాయమ్మపల్లి, గూడెం, భీమరపల్లి ,అబ్బిడి పల్లి, లంబాడి తండ, గుంపుల, ఉప్పరపల్లి గ్రామాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజలకు ప్రభుత్వా పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్ ఎంపీడీవో అనిల్ రెడ్డి ఎంఈఓ రమేష్ ఏవో భాస్కర్ వివిధ గ్రామాల సర్పంచులు గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాల ఉపసర్పంచులు వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్స్ ఇతర ప్రభుత్వ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

సర్పంచ్ ఉప్పు లక్ష్మీ ౹ తిరుపతి



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ ఉప్పు లక్ష్మీ ౹ తిరుపతి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్" కార్యక్రమం లో భాగంగా సుల్తానాబాద్ మండలంలోని మంచిరామి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, కొనసాగుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్ వంటి సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరాలు.. అర్జీల స్వీకరణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్)లో భాగంగా గురువారం సుల్తానాబాద్ పురపాలక సంఘ పరిధిలోని 15 వార్డుల్లో వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన ఈ సమావేశాలు తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమై, ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. సభల్లో మొత్తం 16 అంశాలపై చర్చించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల వివరాలను ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, గృహజ్యోతి, మహాలక్ష్మీ ౹, రైతు ఋణమాఫీ, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి ౹, షాదీ ముబారక్ వంటి పథకాల అమలు స్థితిపై వివరాలు వెల్లడించారు. అలాగే వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి ఖర్చులు, మెప్మా సభ్యులకు అందించిన రుణాలు, ఇందిరా మహిళా శక్తి యూనిట్ల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు వార్డు సభలు కీలక వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్ కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత, గరిగె శోభారాణి, బాకం సాయి కిరణ్, వర ప్రదీప్ ఊట్ల, చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, కల్వల శంకరమ్మ, అమిరిశెట్టి శ్రావణి, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజుల, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సులభంగా డబ్బు వస్తుందని నమ్మి ఆన్‌లైన్ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టవద్దు

సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ వెంకట రంగారెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

సులభంగా డబ్బు వస్తుందని నమ్మి ఆన్‌లైన్ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టవద్దని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ వెంకట రంగారెడ్డి గురువారం పేర్కొన్నారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో షికా గోయల్, అంబర్ కిషోర్ ఝా మార్గదర్శకత్వంలో డీఎస్పీ వెంకట రంగారెడ్డి, ఇన్స్పెక్టర్లు కృష్ణమూర్తి, నాగపూరి శ్రీనివాస్ నేతృత్వంలో వివిధ ప్రాంతాల్లో సైబర్ జాగృతి దివస్ అవగాహన సదస్సులు జరిగాయి. గోదావరిఖని వీటీసీ ట్రైనింగ్ సెంటర్, పెద్దపల్లి ఐటిఐ కాలేజ్, పన్నూరు గ్రామంలో మహిళలు, విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ప్రజలు ఆన్‌లైన్ గేమ్స్, ట్రేడింగ్, లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, మల్టీ లెవల్ మార్కెటింగ్, ఓటిపి, ఓ.ఎల్.ఎక్స్ ఫ్రాడ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని డీఎస్పీ వెంకట రంగారెడ్డి సూచించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే సందేశాలకు, మ్యాట్రిమోనియల్ సంబంధాల పేరుతో చేసే కాల్స్‌కు స్పందించి మోసపోకూడదని హెచ్చరించారు. కమీషనరేట్ పరిధిలోని సైబర్ వారియర్స్ అందరూ ఈ అవగాహన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. సైబర్ మోసాలకు గురవకుండా ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వెంకట రంగారెడ్డి వెల్లడించారు.

# పిల్లల్లో పఠన నైపుణ్యాలు పెంచడమే లక్ష్యంగా రీడింగ్ ఛాంపియన్షిప్

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో , ప్రభాతవార్త:



పిల్లల్లో పఠన నైపుణ్యాలు పెంచడమే లక్ష్యంగా రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రీడింగ్ కాంపిటీషన్ 2026 విజేతలకు కోయ శ్రీహర్ష బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎఫఎలఎన్ (ఖీలిచీ) లో భాగంగా జిల్లా స్థాయి పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. 14 మండలాల నుండి ఎంపికైన 22 మంది విద్యార్థులు తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో ధారాళంగా చదవడం, కథలు చెప్పడం వంటి అంశాలలో ప్రతిభ కనబరిచారని వివరించారు. వినూత్నంగా ఆలోచించి ఈ పోటీలు నిర్వహించిన ఉపాధ్యాయులను అభినందించారు. తల్లిదండ్రులు పిల్లలను నిరంతరం ప్రోత్సహించాలని, అప్పుడే వారు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని సూచించారు. సబ్జెక్టుల వారీగా విజేతలకు జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, జిల్లా రిసోర్స్ టీం అధికారి గడ్డం జగదీశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి సమస్య పరిష్కరించాలని ఏడిఈఎన్ కు వినతి పత్రం

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం లోని హరిపురం గ్రామ శివారులో గల రైల్వే అండర్ బ్రిడ్జ (ఎల్ సి నెంబర్ 33/ఈ) సమస్యల పరిష్కారం చేయాలని హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసి సౌత్ సెంట్రల్ రైల్వే రామగుండం ఏడిఈఎన్ కు వినతి పత్రం అందజేసి హరిపురం గ్రామ పరిధిలోగల రైల్వే క్రాసింగ్ ఎల్ సి నెంబర్ 33/ఈ వద్ద నిర్మాణంలో ఉన్న అండర్ బ్రిడ్జ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారనిఈ అండర్ బ్రిడ్జ నిర్మాణం పనులు 2020 సంవత్సరం నుండి కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి రాలేదు. ఈ ప్రాంతంలో తుమ్మల కుంట, రాళ్ల కుంట, సూరం కుంట అనే మూడు చెరువులు ఉండటంతో అక్కడ నీటి నిల్వ అధికంగా ఉండడంతో సమస్య ఎక్కువ ఉంటుందని దీనివల్ల అండర్ బ్రిడ్జ వద్ద రోడ్డు ప్రయాణానికి అనుకూలంగా లేక ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గాన్ని ద్వారా సుమారు 10 గ్రామాల ప్రజలు రాకపోకలు చేస్తుంటారని అదేవిధంగా సుమారు 400 ఎకరాల వ్యవసాయ భూములకు వెళ్లడానికి, ఓదెల మండల కేంద్రనికి, సమ్మక్క సారలమ్మ జాతరకు, వడ్ల కొనుగోలు కేంద్రానికి, గ్రామ శ్మశాన వాటికకు వెళ్లేందుకు ఈ మార్గం అత్యంత ముఖ్యమైనదికావున అండర్ గ్రౌండ్ బ్రిడ్జ కాకుండా (ఆర్ఓబి) పై ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలని, రైల్వే గేట్ నెంబర్ 33/ఈ గేటు అలాగే ఉండేలా చూడాలని ఇంతకు ముందు ఓదెల కు వెళ్ళే ఆర్!! బి రోడ్ యథావిధిగా నిర్మించి ప్రజలకు, వాహనదారులకు సౌకర్యం కల్పించాలని ఏడి ఈఎన్ కు వినతి పత్రం అందజేసి సర్పంచ్ గారవేణి విజయ నాగరాజు గ్రామంలో ఉన్న సమస్యపై వివరంగా తెలిపారుఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాటూరి మహేందర్, వార్డు సభ్యులు బేరం రాజయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ



## చిన్నారిని ఆశీర్వదించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**ముత్తారం, ప్రభాతవార్త:**
ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో బంధారపు సాగర్ సంధ్య దంపతుల కుమార్తె శ్రీకృతి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ వేడుకలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, మాజీ జడ్పీటీసీ ఎల్లే రామ్మూర్తి, జయన్న, మాజీ సర్పంచులు ఎరుకల బాపూరావు, తీగల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ బాయ్, ఐఎన్టియుసి నాయకులు సమ్మయ్య, కనుకయ్య, ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ తదితరులున్నారు.

## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలోప్రజల




## సమన్వయంతో గ్రామ అభివృద్ధిలో ముందుకెళ్లాలి

**తాసిల్దార్ సుమన్**

**రామగిరి ప్రభాతవార్త** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రజల సమన్వయంతో గ్రామ అభివృద్ధిలో ముందుకెళ్లాలని రామగిరి తహసిల్దార్ పర్వాంది సుమన్ అన్నారు.రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామసభ సర్పంచ్ మంతెన చంటి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి,ముఖ్యఅతిథిగా తాసిల్దార్ సుమన్ పాల్గొని గ్రామసభను ప్రారంభించారు. ఈ గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 6 గ్యారెంటీలకు సంబంధించిన లబ్ధిదారుల పేర్లు చదవడం జరిగింది.ఎవరైతే లబ్ది పొందలేకపోతున్నారో వాళ్ళ దగ్గరి నుండి ఫిర్యాదులు తీసుకోవడం జరిగింది.ఈ గ్రామసభలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించి, ప్రజల సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగాసర్పంచ్ మంతెన చంటి మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని గ్రామంలో ఏమైనా సమస్యలున్న నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందేల రేణుక కుమారస్వామి, మండల వైద్యాధికారి ప్రదీప్ కుమార్, కార్యదర్శి రత్నాకర్, జిపిఓ ఉప్పు దేవయ్య,వార్డు సభ్యులు గ్రామ వివో సభ్యురాలు అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు చేయూత

**మంథని రూరల్ ప్రభాతవార్త ;**
మహారాష్ట్ర నుండి మంథని ప్రాంతానికి కూలి పనుల నిమిత్తం వాహనంలో వస్తుండగా ప్రమాదానికి గురైన వారికి మంత్రపురి చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వారికి ఆల్పా హారంతో పాటు వైద్య సౌకర్యం ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రం మంథని మండల ఎక్లాస్పూర్ వద్ద తుఫాన్ వాహనం బోర్లపడగా అందులో నుండి గాయాలతో బయట పడిన వారికి మంత్రపురి చేయుత స్వచ్ఛంద సంస్థ అండగా ఉండి వారికి ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నన్నెగారి రాము , కొమురోజు మధుకర్ , కోటేష్ ,మంథని లింగయ్య , మంథని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం

**గ్రామ సర్పంచ్ చిందం మహేష్**

**రామగిరి ప్రభాతవార్త:**



ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక ద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామనీ, ప్రతి పేదోడికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అన్నారు. గురువారం రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక నిర్వహించారు.ఈ సమావేశం గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్, ఎంపీడీఓ బద్రి శైలజా రాణి, సైబర్ క్రైమ్ ఎస్ఐ రాంబాబు హాజరయ్యారు.ఈ సమావేశంలో రైతు భరోసా పథకం, సన్న రకం వడ్ల కొనుగోలు బోనస్ (రూ.500), ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్), చేయూత పెన్షన్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కల్యాణలక్ష్మి /షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు.అలాగే ప్రభుత్వ పథకాల అమలుపై లబ్ధిదారుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. కొత్త పథకాలైన ఇందిరమ్మ కుటుంబ జీవన భీమా ద్వారా ఆర్థిక సహాయం, ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన పథకాలు అమలులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీ లేకుండా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కావేటి మల్లీశ్వరి, కార్యదర్శి హేమలత, వార్డు సభ్యులు మున్ని, స్వప్న, రమ, అరుణ, ప్రదీప్, ప్రశాంత్, కృష్ణ కుమార్, గ్రామ స్థాయి అధికారులు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి

**సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్**

**మంథని రూరల్ ప్రభాతవార్త:**




గ్రామ ప్రజల సహకారంతో బిట్టుపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ తెలిపారు. గురువారం బిట్టుపల్లి గ్రామంలో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా గ్రామ ప్రజలకు విస్తృతంగా లబ్ధి చేకూరుతోందని అన్నారు. రైతులకు బోనస్, రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామంలో రైతు భరోసా పథకం కింద 834 మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 2 మంది, మహాలక్ష్మి పథకం కింద 110 మంది, గృహజ్యోతి పథకం కింద 149 మంది, పెన్షన్ లబ్ధిదారులు 52 మంది, కొత్త రేషన్ కార్డులు 36 మందికి మంజూరు అయినాయని అలాగే కళ్యాణ లక్ష్మి పథకం కింద 6 మంది లబ్ది పొందినారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు, వార్డు సభ్యులు చిలివేరి కోమలత మల్లయ్య, కాసు ధర్మరాజు, గ్రామస్తులు పోగుల సాగర్, చేరుకుతోట భగత్, చల్ల సమ్మయ్య, మాధవరావు, నర్సయ్య, కాసు సమ్మయ్య, తుండ్ల సంతోష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లేపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ

**మంథని రూరల్ ప్రభాతవార్త;**




ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం మండలం లోని మల్లేపల్లి గ్రామంలో సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం జల్ బంధన్ జల్ ఫన్ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎరుకల రాయమల్లు, వార్డుసభ్యులు గువ్వల ప్రశాంత్ ,బూడిద సందీప్, కొప్పూరి శైలజ, గోసిక సునీత, ఎంపిడిఓ ఎం .డీ షబ్బీర్ పాషా , ఏ ఈ శ్రీధర్ , స్పెషల్ ఆఫీసర్ విజయ కుమార్, పంచాయతీ కార్యదర్శి రవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నర్సరీ టెండర్ సవరణ చేసి కార్మికులను ఆదుకోవాలి

**ఆర్ జి 3 జిఎంకు వినతి**



**రామగిరి ప్రభాతవార్త** రామగుండం ఆర్ జి త్రీ నర్సరీ నూతన టెండర్ సవరణ చేసి కార్మికులను ఆదుకోవాలని ఆర్ జి 3 జిఎం మధుసూదన్ కు గురువారం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న వినతిపత్రం అందజేశారు.14 ఫిబ్రవరి 2025లో నర్సరీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జీవ ప్రకారంగా వేతనాలు సీఎం పిఎఫ్ ఉచిత వైద్యం బోనస్ తదితర చట్టబద్ధకులు అమలు చేయాలని సింగరేణి యాజమాన్యం సర్కులర్ జారీ చేయడం జరిగిందని కానీ ఇప్పుడు పిలిచిన టెండర్ లో స్పష్టత లేక మూలంగా కాంట్రాక్టర్లు ఎవరు కూడా టెండర్లు వేయకుండా ముందుకు రాకపోవడంతో కార్మికులకు ఉపాధి లేక రోడ్డున పడ్డారని, కాబట్టి సింగరేణిలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనేది ఒక్కటే కానీ పార్క్ అండ్ గార్డెన్స్ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధ హక్కులు అమలు చేస్తున్న యాజమాన్యం నర్సరీకి వచ్చారికే



అడ్డమీద కూలీలుగా చూడడాన్ని సరికాదని ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఈ టెండర్ ను మాడిఫై చేసి నర్సరీ కార్మికులకు జీవో ప్రకారంగా వేతనాలు బోనస్ సీఎం పిఎఫ్, వైద్యము చట్టబద్ధ హక్కులు అమలు చేసి టెండర్ పిలవాలని జిఎంకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పి. లక్ష్మి, జయ, పద్మ, పి. సరిత తదితరులు పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయానికి విరాళం

**రామగిరి ప్రభాతవార్త** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ, సుందరం ఫౌండేషన్ ఫౌండర్, బోనాల వెంకట స్వామి పటేల్ సెంటినల్ పేట్లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ప్రసిద్ధ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని భక్తి శ్రద్ధలతో గురువారందర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి కోసం రూ. 10,564/ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ వెంకటస్వామి పటేల్ మాట్లాడుతూ, ప్రాంతీయ ప్రజల సంక్షేమం మరియు ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గౌడ సంఘం అధ్యక్షులు బైరీ అంజయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాడికొండ శంకర్, నాయకులు పల్లె నారాయణ, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, కావేటి కిషన్, కమ్మటి సాయి

## సత్యసాయి సేవా సమితి సేవలు అభినందనీయం.....

### మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

సత్య సాయి సేవ సమితి ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది మహోత్స వాలను పురస్కరించుకొని మానవసేవయే మాధవసేవగా స్వామివారు సూచించిన మార్గంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక బస్టాండ్



ఆవరణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా గురువారం చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ సత్యసాయి సేవలను కొనియాడారు. ఈ వేసవి కాలంలో చలివేంద్రం ద్వారా ఏర్పాటు చేసే చల్లటి మినరల్ వాటర్ ని స్వీకరించి దాహార్తిని తీర్చుకోవాలని సమాజ సేవలో ఎప్పుడు ముందుండే జమ్మికుంట సత్యసాయి సేవ సమితి కుటుంబ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ చలివేంద్రం సేవలు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సుమారు 60 రోజులు కొనసాగుతాయని బాటసారులు , ప్రయాణికులు దాహార్తి తీర్చుకునే నిమిత్తం ఈ చలివేంద్రం ద్వారా చల్లటి మినరల్ వాటర్ ని అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే వారానికి రెండు రోజులు రాగి జావా, మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి పెద్దలు డాక్టర్ సత్యం సావిత్రి, చందా విశ్వనాథం, గన్ను ఉపేందర్, గౌరిశెట్టి సత్యనారాయణ సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ రద్దు కై కళాకారుల ఆట... పాట...

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ – సిర్సపల్లి మధ్య ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డును రద్దు చేయాలని కోరుతూ గురువారం కళాకారులు ఆట...పాట... నిర్వహించారు. ఈ సందర్భంగా



కళాకారులు తమ తమ పాటలతో ప్రజలను చైతన్యవంతులు చేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల జరిగే నష్టాలను తమ పాటల రూపంలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. కళాకారుల ఆట – పాట నడుస్తున్నంత సేపు ప్రజలు ఆసక్తిగా విన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు కోసం జరుగుతున్న కార్యక్రమంలో కళాకారుల పాత్ర కీలకమని, వారు తమ ఆటపాటలతో విషయాన్ని ప్రజల మనసుల్లోకి తీసుకెళ్లారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఉద్యమం కోసం వారు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు విష్ణుదాసు గోపాలరావు, కొలుగూరి దేవయ్య, పంజాల రామనారాయణ గౌడ్, వడ్లకొండ అనిల్, తిరుపతి, బుర్ర నటరాజ్, డప్పు కుమార్, మురళి, మధు, రామంచ భరత్, ఆవునూరు సుధాకర్, ఆవునూరి కోమల, సంపత్, నవీన్, తిరుపతి, అ ఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి.. డంపింగ్ యార్డు రద్దుకై.. దళిత రాష్ట్ర సంఘ నేతలు దొంత రమేష్, తిప్పారపు సంపత్‌ల వినతి పత్రం..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యర్థ పదార్థాలను గ్రామ శివారులో ఉన్న సిర్సపల్లి గ్రామ శివారున డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తి కర్మాగారం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని చుట్టు 20 గ్రామాల ప్రజల ప్రాణాలు, పశుపక్షాదులను, వృక్ష సంపదలను కాపాడాలంటూ గురువారం రాష్ట్ర రాజదాని హైద్రాబాద్‌లో వేరు వేరుగా రాష్ట్ర ఎస్సి సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్, రాష్ట్ర ఎస్సి, ఎస్టి అట్రాసిటీ డిపార్ట్‌మెంట్ ఇంచార్జి తిప్పారపు సంపత్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి వినతి పత్రాలు అందజేసారు. హుజురాబాద్ మున్సిపాలిటీ 30వార్డుల పరిధిలోని వ్యర్థ పదార్థాలను తీసుకెళ్లి సిర్సపల్లి, దాని పరిసర గ్రామాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసి 20గ్రామాల ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా అక్కడ ఏర్పాటు చేయడం ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, 20గ్రామాల ప్రజల మనోభావాలను గుర్తించి వారి ప్రాణాలను రక్షించేందుకు ఆ ప్రాంతంలో డంపింగ్ యార్డు రద్దు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా అక్కడ బిన్నంగా డంపింగ్ యార్డు


TELANGANA PRADESH CONGRESS COMMITTEE
SC DEPARTMENT
Gandhi Bhavan, Nampalli, Hyderabad - 500001
Thipparapu Sampath

ఏర్పాటుకు సర్వే నెంబర్ 496లో 23ఎకరాల 20గుంటలు, సర్వే నెంబర్ 270లో ఒక ఎకరం 20గుంటలు మొత్తం 25ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని, అప్పటి ప్రభుత్వం చేసిన తప్పుకు ఇప్పుడు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ ప్రతిపాదన రద్దు చేసుకోవాలంటూ వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా రానున్న కాలంలో కరీంనగర్, వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్‌ల సంబంధించిన వ్యర్థ పదార్థాలను ఇక్కడికే తరలించడం మూలంగా ఈ ప్రాంత ప్రజలు రోగాల భారినపడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని వారు వినతి పత్రంలో ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైన వెంటనే ప్రజల కోసం, ప్రజల ప్రాణాల కోసం పశుపక్షాదుల రక్షణ కోసం తక్షణమే డంపింగ్ యార్డు రద్దు ప్రకటన ప్రభుత్వ పరంగా చేయాలని దళిత సంఘాల రాష్ట్ర నేతలు దొంత రమేష్, తిప్పారపు సంపత్‌లు వేరు వేరు వినతి పత్రాలలో విజ్ఞప్తి చేసారు. డంపింగ్ యార్డు ఈ ప్రాంత ప్రజల అభిష్టం మేరకే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో రమేష్, సంపత్‌లు విజ్ఞప్తి చేసారు.

## కలిసికట్టుగా డంపింగ్ యార్డ్ ను అడ్డుకుందాం

### -- నేను బతికుండగా డంపింగ్ యార్డ్ పెట్టనివ్వను

### -- నేడు జరిగే బందును విజయవంతం చేయాలి

### -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు పూనుకుందని, తాను బతికుండగా ఎట్టి పరిస్థితుల్లోనూ డంపింగ్ యార్డ్ పెట్టనిచ్చే ప్రసక్తి లేదని, ఎంతవరకైనా పోరాటానికి సిద్ధమని, ప్రభుత్వ వెంటనే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, ఈ నెల మూడున జరిగే హుజురాబాద్ బంద్ విజయవంతం చేయాలని, కలిసికట్టుగా దీనిని అడ్డుకుందామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి – గణేష్ నగర్ ల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ ప్రతిపాదన స్థలాన్ని ఆయన గ్రామస్తులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల హుజురాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలన్ని నష్టపోతాయన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల నీటి కాలుష్యం, వాయు కాలుష్యం జరిగి ప్రజలకు, జంతువులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని, ప్రజలు జబ్బుల పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ కు వచ్చిన సందర్భంగా హుజురాబాద్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన తీసుకొని వచ్చారని, దాని ప్రకారమే డంపింగ్ యార్డ్ పనులను అధికారులు చేపడుతున్నారని అన్నారు. తాను బతికుండగా ప్రజలకు అన్యాయం జరిగే ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ రానివ్వనని ఆయన అన్నారు. కొంత మంది నాయకులు ఇది టిఆర్ఎస్ హయాంలోనే వచ్చిందని అంటున్నారని, ఆ ప్రతిపాదనలో తన సంతకం ఉన్న, హుజురాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గం సంతకం ఉన్న తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును రాజకీయాలకతీతంగా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిద్దామని, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని, రాజకీయాలకు, దీనికి సంబంధం లేదని ఆయన అన్నారు. ఏ రాజకీయ పార్టీ వారైనా అందరూ కలిసికట్టుగా డంపింగ్ యార్డ్ ను ప్రభుత్వం వెనక్కి తీసుకునేంత వరకు పోరాటం చేద్దాం అన్నారు.

**-- బందుకు సహకరించండి....**

డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ ప్రజల ఆకాంక్షను ప్రభుత్వానికి తెలియజేసే విధంగా నేడు హుజురాబాద్ బందుకు పిలుపునిచ్చినట్లు, దీనికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వానికి తెలిసే విధంగా ప్రజల నిరసనను తెలుపుదామని, వ్యాపారస్తులు, ఇతర వర్గాల వారు సహకరించాలని, పోలీసులు సైతం బందుకు అడ్డు చెప్పరాదని అన్నారు. ప్రజల ప్రాణాలను తీసే డంపింగ్ యార్డ్ కోసం వ్యాపారులు ఎవరు టెండర్లు వేయరాదని, ఒకవేళ టెండర్లు వేస్తే ప్రజలు అడ్డు తగులుతారని ఆయన అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించకపోతే ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఈనెల 7,8 వ తేదీల్లో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో తాను 48 గంటల దీక్ష చేపడతానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు గందె శ్రీనివాస్, వర్ధినేని రవీందర్ రావు, సర్పంచులు పోల్సాని రామారావు, కట్కూరి మల్లారెడ్డి, నాయకులు ఎడ్ల విజయ్ కుమార్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మారేపల్లి సుశీల, తాళ్లపల్లి కుమారస్వామి, మక్కాపెల్లి కుమార్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల హామీని ప్రభుత్వం అమలు చేసి నెరవేర్చాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. హుజురాబాద్ మండలం రాజపల్లి, సిర్సపల్లి గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక గ్రామ సభలకు సర్పంచులు కటుకూరి మల్లారెడ్డి, పోల్సాని రామారావు అధ్యక్షత వహించగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అలవి కానీ పనులు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులు విక్రయించిన ధాన్యానికి బోనస్ చెల్లించడంలో తాత్సారం చేస్తోందని అన్నారు. రైతులకు ఒకే విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సిఎం ఇప్పటికి పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆయన అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా కేసిఆర్ ప్రభుత్వం అందించిన ఆర్థిక తోడ్పాటుకు అదనంగా తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీని రేవంత్ సర్కార్ తుంగలో తొక్కిందని మండిపడ్డారు. వృద్ధులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు పెంచుతామన్న పెన్షన్ గుర్తుకు లేదా అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. కనీసం రైతాంగానికి యూరియా అందించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని సూచించారు. అలాగే హుజురాబాద్ సమీపంలో చేయతలపెట్టిన డంపింగ్ యార్డు నిర్మాణం వల్ల వాయు, జల కాలుష్యం ఏర్పడి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డు ఏర్పాటుతో వెలువడే విష వాయువుల ప్రభావం వల్ల శ్వాస కోస, క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు సోకుతాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లో హుజురాబాద్ లో డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ నెల 3 న హుజురాబాద్ పట్టణ బంద్ కు ప్రజలు సహకరించాలన్నారు. ఈ గ్రామ సభల్లో డీఆర్డీఏ పీవో శ్రీధర్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, ఎంపీడీఓ తూర్పాటి సునీత, తదితర గ్రామ పంచాయతీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



## చిగురుమామిడి లో గ్రామ సభ విజయవంతం

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

గురువారం రోజున చిగురుమామిడి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణం లో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు ఎంపీడీవో టి విజయ్ కుమార్ చిగురుమామిడి స్పెషల్ అధికారి సమక్షంలో సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ అధ్యక్షతన గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాల గురించి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి శ్రీ ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి శ్రీ, షాదీ ముబారక్. కొత్త రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు పంపిణీ వంటి పథకాలు పొందుతున్న వారి నివేదికలు అధికారులు శాఖల వారీగా గ్రామ ప్రజల సమక్షంలో చదివి వినిపించడమైనది. అందులో భాగంగా మొట్టమొదలు తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించనైనది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదవడం జరిగింది. ఇట్టి గ్రామ సభలో ఉపసర్పంచ్ కాశ బోయిన విజయలక్ష్మి శ్రీ, వార్డు సభ్యులు, అన్నపూర్ణ, శివాంజనేయులు, అనిల్, హరీష్, అంజమ్మ, సమ్మయ్య, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యుత్ ఏఈ, అగ్రికల్చర్ ఏ ఈ ఓ, ఐకెపి సీసీ, అంగన్వాడీ టీచర్లు, ఐకెపి సీఏ లు, ఏఎన్ఎం. ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని గ్రామసభను విజయవంతం




## ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన

### కాంగ్రెస్ పాలనపై ప్రజల హర్షం వ్యక్తం..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్, మండల వివిధ శాఖ అధికారులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసిన పథకాలపై రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, చేయూత పెన్షన్లు, పావుల వడ్డీ రుణాలు, రేషన్ కార్డుల పంపిణీ, మహాలక్ష్మి శ్రీ పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రతిష్టాత్మక చేపట్టిన పథకాల అమల్లో పూర్తిగా పేద ప్రజలకు, అందుతున్నాయా లేదా అని గ్రామ సభల్లో లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలు చాలా బాగున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించామని, గ్రామ ప్రజలందరూ సహకరించాలని ఆయా గ్రామాల సర్పంచులు కోరారు. వెల్ది గ్రామంలో అభివృద్ధిలో రానున్న వేసవికాలం దృష్ట్యా త్రాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక ప్రణాళికలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు అన్నారు. ముంజంపల్లి గ్రామ సభలో డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి శ్రీ, ఎంపీ ఓ సతీష్ రావు, సర్పంచ్ నందగిరి కనక లక్ష్మీ శ్రీ రవీంద్ర చారి పాల్గొని ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, ఇరిగేషన్ అధికారి మనోహర్, పంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, జిపిఓ స్వాతి, మండల సర్పంచులు,వివిధ శాఖల అధికారులు, గ్రామాల వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు



## ప్రజాసంక్షేమ సమగ్రాభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**- ప్రజలకు ప్రభుత్వానికీ అధికారులు అనుసందానంగా ఉండాలి!!**

**- తెలంగాణ రాష్ట్రములో విధ్య వైద్యరంగానికి పెద్దపీట!**

**- రైతులు పూర్వ వ్యవసాయ, మైభవాన్నీ తీసుకరావాలి!**

*సంగెం (ఎప్రిల్ 2 (ప్రభాతవార్త):*

ప్రజా సంక్షేమ సమగ్రాభివృద్ధి చిశేగాతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము, ముందడగు వేస్తుందని పర్కాల ని మోడిక వర్గ ఎమ్మెల్యే రేవూరీ ప్రకా రెడ్డి. తెల్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ప్రజాపాలన ప్రగలణ ప్రణాళిక, 99. రోజుల యాడ్స్ ప్లాన్ లో భాగంగా. సంగెం, మండల పరిదిలోని, గేవిచర్ల గ్రామములో స్థానికి గ్రామ సర్పంచ్. భాషిపాక, సిద్ధయ్య, అధ్వర్యములో రైతు వేదికలాగి నిర్వహించిన. గ్రామ సేవలో, ఎమ్మల్యే రేవూరి ప్రకార్ రెడ్డి. ముఖన అతిధులుగా పొల్గో న్నారు. ఈ సమా వేశంలో, ఆయాశాఖల అధికారులు. ప్రభుత్వం కల్పించిన పిలు. అభి వృద్ధ పనుల నివేదికి లపై, మాట్లాడిన, వివరాలను, ఎమ్మెల్యే సానుకూలంగా విన్నారం, అనంతరము, ఎమ్మెల్యే, ప్రకాన్రెడ్డి, మాట్లాడుతు. తెలంగాణ రాష్ట్రములో ప్రడా కాంగ్రెస్ ప్రిమ్ త్వము, వచ్చాక, మారు మూల గ్రామాల సైతము ప్రజా సంక్షేమము . సమగ్రాగ్రామాల అభివృద్ధి లద్యేంగా పనిచేస్తుందని యిడుగు, బలహీన, వర్గాలకు, కుగ్రామాల్లో నివసిస్తున్న అట్టడగు, నిరుపేద, కుటుంయిాల్లో వెల్లులు, నింపాలనే థ వారి కళ్లల్లో ఆనందము, చూడలన్నదే తెలంగార కాంగ్రెస్ ప్రభుత్వము, కంకణం కట్టు కున్నదని. అమొక్క పట్టు దలతోనే. 6. గ్యారంటాల పథకాలను అమలు, చేస్తు, ఇంకా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసే దిశగా ప్రణాళికను రూపొంది స్తుందని ఆయన, అన్నారు. రాష్ట్ర ప్రభత్వము ప్రజల కోసము ప్రవేశ పడుతున్న. సంక్షేమ పథకాలను ప్రభల్వు అధికారులు, ప్రజలకు వివరించినపుడే, ప్రహాల్లో. వారు. మార్గ దర్శుకులుగా, గుర్తించబడతారని, అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు, ప్రభుత్వాలకులకు అనుసందానంగా, పనిచేసిన పుడే ప్రజలు సంక్షేమ ఫలాలు పొందుతారని, గ్రామలు పురోభివృద్ధి చెందుతాయని ఆయన వెల్లడించారు. రైతులు నేటీ రసాయనిక, వ్యవసాయంపై ఆదారపడకుండా నాలు, సంఘుమ పూర్వ, వ్యవసాయ మైంభ వాన్ని అసుకరావలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణలో, విద్య, వైధన రంగాలను, యిాలో వేతం చేయడానికి, మొదటి పొందన్యలును ఇస్తుందనీ ఎన్ని అడ్డుకులుఎదు రైనపేద వర్గాల కోసం. విధ్య, వైద్యారంగానికి . పెద్ద పేట వేస్తుందని పేద కుటుంభాల ఆరోగ్యమే, ధ్యేయంగా, మెరుగైన వైద్యము కోసము, కార్పోరేటు హాస్పిటల్ పోటుగా, ప్రభుత్వ హాస్పిటల్ లో అమునాలుమైన వైద్య పరికా రాలు. సమకూరుస్తున్నామని తెలంగాణ రాష్ట్రములోనే అతిపెద్ద. సూపర్ స్పెషాల్టీ, హస్పిటల్ను 6 నెలల్లోనే. ప్రారంభిస్తామని ఇందులో ఆరోగను కూడ అమల్లావుంటుందని. ఆరోగ్యవుని 5. లండీల నుండి 10,లక్షల వరకు. పెంచిందని ప్రతి కుటుంభములో కుటుంభ యాహామానికీ, 5, లడీల ప్రమాద్ ఇది వహా. ప్రభుత్యం అమలు చేసిందని ఇందులో, సాధరణ, మరకానికి, కూడ. మా వర్తిస్తుందని ఆయన తెల్పారు. నూతనంగా ప్రవేశ పెట్టిన, ఇందిరమ్మ.. కులటాంయి, జీవిలు సుమా, ఫ్రీప్రైమరీ నుండి ఉన్నలు, ఎడ్యుకేషన్. వరకు ప్రవేటు పాఠశాలలు కార్పోరేటు పాఠశాలల పోటగా ప్రియ తప్ పాఠశాలలను, మెపరుచుకోవాడానికీ, నిద్యార్జనీ, విద్యార్థులమీ, నార్య తమైన విధ్య యోగ్యైన వసయలను కల్పిస్తుందని వారికి ఆరోగ్యకరమైన విష్టికేహరము. అల్పారు నిండి తో పాటు ఎజ్యకోషన్ వరమే. మంచి శుచి కరమైన మన ము 80 దించాలన్నదే ప్రభుత్వ సంకల్పము అని అన్నారు తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం, చేపడుతున్న ప్రజాసంక్షేమ యిహత్తర కార్యక్రమములో ప్రహలాతో యిాగస్వాములై తమ, సీమ స్వలను అధికారుల దృష్టికి. అను కరావలని, గ్రామ సీషలను, సద్వి ని యోగము చేసుతేవాలని క్రియన తెల్బారు. ఈరివార్యక్రమములో తహసిల్దార్, రాజ్ మ్మార్, ఎంపీఓ రవిందర్,అడిషినల్ కలెక్టర్ గళోష్, మండల వ్యవసాయధికారి? రామారెడ్డి జగదీష్ పగు పైద్యాధికారి రామేష్ రెడ్డి, ఏఈ ఆశ్విన్కుమార్, వ్యవసాయ మారెంట్ డైరెక్టర్. అచ్చునాగరాజు మండీల కాంశెజ్ పార్టీ అద్యక్షుడు సీహెచ్ మాదవరెడ్డి నాయుకులు. కందకట్టు నరహరి శ్రీనివాసాక్ష రమేశ్ తదిలుర నాయకులు పాల్గొన్నారు.





## మద్దికుంట, ఊటూర్ లో పశు వైద్య శిబిరం..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండలంలోని ఊటూరు, మద్దికుంట గ్రాామలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్,



వలిశెట్టి కళ్యాణి, ఉపసర్పంచ్ ముదిగంటి తిరుపతి రెడ్డి,చిల్ల శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచులు బుర్ర శ్రీధర్, కళ్యాణి కిషోర్ మాట్లాడుతూ పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెండు గ్రామాలలో 514 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు డాక్టర్. అరవింద్ రెడ్డి,డాక్టర్ సుస్మిత, సిబ్బంది రఫుల్ల,విజయలక్ష్మి శ్రీ,మమత, పోచయ్య, కనకయ్య,కిరణ్,అనిత వెంకటయ్య,మల్లయ్య, కొమురమ్మ, మరియ, కుమార్, అరున్ సాగర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామ సభలు విజయవంతం

*తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో గురువారం నిర్వహించిన గ్రామసభలు విజయవంతమయ్యాయి. మండలంలోని 27 గ్రామపంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించగా తల్లాడలో ఎంపిడిఓ శ్రీధర్రాజు, తహాశీల్దార్ టి. కరుణాకర్రెడ్డిలు ప్రారంభించగా మల్లారంలో డిఎల్పిఓ విజయలక్ష్మి ప్రారంభించగా ఆయా గ్రామాల్లో సర్పంచ్ల అధ్యక్షతన గ్రామసభల్లో ప్రజల నుండి ఆర్జీలు స్వీకరించారు. తల్లాడలో గ్రామసభకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు. సర్పంచ్లు పెరిక నాగేశ్వరరావు, కటికి కిరణ్కుమార్, గుర్రం శ్రీనివాసరావు మర్సకట్ల ఇందిర, గొడ్ల ప్రభాకర్, దీవెల వెంకటేశ్వరరావు, ఎనిక కృష్ణవేణి గ్రామసభలు నిర్వహించగా ఎంపిఓ సురేష్బాబు, డాక్టర్ కె. ప్రత్యూష, ఎన్యుఎంవి కృష్ణారావు, హౌసింగ్ డీఓ, ఎఈ రాయల ప్రసాద్, ఎస్కె. సిద్ధిఖ్ మియా తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

*తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పినపాక గ్రామపంచాయితీలో చేపడుతున్న పనులను డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పంచాయితీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు దఫాలుగా నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, మర్సకట్ల బాబూరావు, జక్కంపూడి కిషోర్, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జాయింట్ కలెక్టర్

*తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన తోట శ్రీనివాసరావు కుమార్తె డిఎస్ఓ చందన్కుమార్ కుమారుడు వివాహ వేడుకల్లో నూతన వధూవరులను జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ టి.కరుణాకరరెడ్డి, సివిల్ సప్లై ఆర్ఐ కిరణ్, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎండి. బహదూర్ తదితరులు హాజరై ఆశీర్వదించారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:*

మండలంలోని కొడిసెలగూడెం గ్రామంలో కుంజా బాలరాజు లక్ష్మి శ్రీల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే జారె చేతులమీదుగా గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ నియోజకవర్గ పరిశీలకులు జి రాము, అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, ఉప సర్పంచ్ పెనుబల్లి కుమారి, దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు వాడే వెంకటరావు, వార్డు సభ్యులు పెనుబల్లి లక్ష్మి శ్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుబల్లి వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభను తన ఇంటి పైన నిర్వహించిన కౌన్సిలర్ పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

వార్డు సభను తన ఇంటి పైన నిర్వహించిన 9వ వార్డ్ కౌన్సిలర్ పొనగంటి రాము పై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ; మున్సిపల్ చట్టం ప్రకారం వార్డు సభ తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాల లేదా వార్డు సమీక్షా కేంద్రం వంటి బహిరంగ ప్రదేశాలలో, గ్రామస్తులందరికీ అందుబాటులో ఉండేలా జరగాలని అలాంటిది జమ్మికుంట మున్సిపాలిటీ లోని 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము ఇంటి పైన వ్యక్తిగత స్థలంలో సమావేశం నిర్వహించడం వల్ల పారదర్శకత లోపిస్తుందనీ ప్రజలందరూ పాల్గొనే అధికారిక సమావేశాలు కాబట్టి, ఎవరైనా స్వేచ్ఛగా వచ్చి వార్డు సభలో ప్రజలు వారి సమస్యలను విన్నవించుకోవడానికి వీలుగా ఉండాలని తెలిపారు. కానీ ఆయన ఇంటిపై నిర్వహించడం ప్రజాస్వామ్య విలువలను



అవమానపరచడం వంటి చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ వ్యక్తిగత ఇంటి ప్రాంగణాల్లో నిర్వహించడం వల్ల ఇతరులకు ఇబ్బంది కలగవచ్చునని ప్రజలందరూ రావడానికి సంకోచించవచ్చని తెలిపారు. వార్డుసభ ప్రజలకు అందుబాటులో, రాజకీయేతర, ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, లేదా ఇతర ప్రభుత్వ భవనాల్లోనే నిర్వహించాలని తెలిపారు. స్థానిక ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా వీటిని బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలనీ, వార్డు సభ అనేది అభివృద్ధి సంకల్పానికి మొదటి అడుగు. అలాంటి వార్డు సభను ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహించడం చట్ట విరుద్ధమని కౌన్సిలర్ పై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకొని, తిరిగి మళ్ళీ వార్డు సభను నిర్వహించాలని ప్రజలకు చట్టబద్ధత కల్పించాలని కోరారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి, నివాళులు అర్పించిన గౌడ కులస్తులు...

**కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా గూడూరు గ్రామ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యుల సమక్షంలో పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవి, దిలీప్ లు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, గౌడ్ కులానికి చెందిన వారికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు అని తెలిపారు. ఆయన చేసిన త్యాగాలు ఎప్పటికీ మరచిపోలేమని అన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తామని తెలిపారు. సర్వాయి పాపన్న గౌడ్, గౌడ్ కులానికి చెందిన వారికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు. ఆయన గౌడ్ కులానికి చెందిన వారి హక్కుల కోసం పోరాడారు. ఆయన చేసిన కృషి ఫలితంగా గౌడ్ కులానికి చెందిన వారికి గుర్తింపు లభించిందని అన్నారు. ఆయన సేవలను గూడూరు గ్రామ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు, గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొండపాక రవి, యువజన సంఘం అధ్యక్షుడు జక్కు దిలీప్, గీత పారిశ్రామిక సంఘం, యువజన సంఘం సభ్యులు బయగాని సురేందర్, నర్మేట శ్రీనివాస్, జక్కు వీరస్వామి, పిల్లల వెంకటేశ్వర్లు, పిల్లల రాజు, జక్కు రజనీకాంత్, భయగాని సుధీర్, భయగాని సుమంత్, తాళ్లపల్లి ప్రశాంత్, పొన్నం రాజు, బండి అఖిల్, జక్కు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సభలు: గ్రామాల అభివృద్ధికి దన్నుగా!

**కమలాపూర్ మండలంలో గ్రామ సభలు విజయవంతం..**

**.కమలాపూర్: ప్రభాత వార్త.**

కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాయి. గురువారం కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి నివేదికలో భాగంగా కమలాపూర్ లో ఎంపీడీవో బాబు, అంబాల గ్రామంలో ఎంపీ ఓ చేతన్ రెడ్డి, గూడూరులో మండల తహసిల్దార్ సురేష్ స్పెషల్ ఆఫీసర్ లు, ఇతర అధికారుల సమక్షంలో అన్ని గ్రామాలలో గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో, గ్రామసభలు నిర్వహించారు. గూడూరు గ్రామంలో, సర్పంచ్ వనజ కళాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామ సభలో ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని గూడూరు గ్రామంలో, గ్రామ పంచాయతీ నివేదికను సభలో కార్యదర్శి జ్యోతి వివరించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ మండల తహసిల్దార్ సురేష్ ఇప్పటివరకు గ్రామంలో రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇండ్లు, వితంతు పెన్షన్, కళ్యాణ లక్షి  త్ర, ఇతరత్రా పథకాలలో లబ్ధి పొందిన వారి పేర్లు తెలిపి వివిధ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అనంతరం లబ్ధి పొందిన వారిచే వారి యొక్క అభిప్రాయాలను వారి ద్వారా సభలో మాట్లాడించడం జరిగినది. అనంతరం సర్పంచ్ వనజ కళాధర్ మాట్లాడుతూ, గ్రామంలో ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులను వివరించారు. రాబోయే కాలంలో కూడా ప్రతి వీధిలో అభివృద్ధి పనులను చేపడతామన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి కోసం కొత్త బోరుబావుల మంజూరు వంటి అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చొరవ తీసుకొని ముందుకెళ్తామన్నారు. మండల తహసిల్దార్ సురేష్ మాట్లాడుతూ, కరెంట్ బిల్లు గృహ జ్యోతి లో లబ్ధి పొందని వారు ఉంటే విద్యుత్ శాఖ వారి సహకారంతో వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు ఇప్పటివరకు పొందినవారు మీ సేవలో వెంటనే దరఖాస్తు చేసుకొని కొత్త రేషన్ కార్డులను పొందాలని సూచించారు. గ్రామసభలో వార్డు సభ్యులు, అధికారులు, గ్రామస్తులు వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు. వారి అభిప్రాయాలను తీసుకొని కొన్ని విషయాలను గ్రామ సభలో కార్యదర్శి జ్యోతి తీర్మానం చేసి గ్రామ సభలో వెల్లడించారు. గ్రామ సభలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి అధికారులు కృషి చేయాలని, గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ వనజ కళాధర్ కోరారు. గ్రామసభలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామంలో ఇతర అధికారులు, అంగన్వాడి టీచర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వివిధ శాఖల అధికారులు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో వార్డు సభలు...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మొదటగా ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించి, తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతం ఆలపించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూం, గృహజ్యోతి, చేయుత పెన్షన్స్, గ్యాస్ సిలెండర్ సబ్సీడి, తడి పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరి శుభ్రత ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఇంటి పన్ను, నల్లా పన్ను, ట్రేడ్ లైసెన్స్ సకాలములో చెల్లించడం, మంచినీటిని వృదా చేయకుండా చూడడం, వన మహోత్సవము పాటు ఇతర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. వార్డులలో మున్సిపల్ కౌన్సిలర్లు అవసరమగు చోట ప్రజలు రోడ్లు, డ్రైనేజ్ వంటి సమస్యలపై వినతి పత్రాలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్స్, మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ బడ్జెట్ 34 కోట్ల 70 లక్షలు పాలకవర్గం ఆమోదం...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మున్సిపల్ బడ్జెట్ సమావేశం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్




సమావేశంలో ప్రవేశపెట్టిన 34 కోట్ల 70 లక్షల బడ్జెట్ ను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో 2026, 2027 ఆర్థిక సంవత్సరం క్యాపిటల్ గ్రాండ్ 24 కోట్ల 69 లక్షలు , 2026, 2027 ఆర్థిక సంవత్సరం జనరల్ ఫండ్ ఆదాయము 9 కోట్ల 64 లక్షలు, మున్సిపల్ కార్మికుల, ఉద్యోగుల జీతాలు ఆదాయ, వ్యయాలు వంటి పలు అంశాలను పొందుపరచగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్ కుమార్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్ లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ పీహెచ్సీలో, హెచ్.పి.వి, వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం..

**గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్.పి.వి, వ్యాక్సిన్..**

**కమలాపూర్: ప్రభాతవార్త..**

కమలాపూర్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఇచ్చే హెచ్.పి.వి, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యులు ఆరోగ్య శాఖ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా



డాక్టర్ నాగరాజు, డాక్టర్ అరుణ్ మాట్లాడుతూ, పద్నాలుగు నుండి 15 ఏళ్లలోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ ఎంతో అవసరమని, దీని ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం పలువురు బాలికలకు మొదటి డోసు టీకాను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు పాఠశాల విద్యార్థినులకు ఈ వ్యాక్సిన్ పట్ల అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్.పి.వి, వ్యాక్సిన్ ఎంతో అవసరమని, దీని ద్వారా భవిష్యత్తులో వచ్చే క్యాన్సర్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని వైద్యులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, రవీందర్ హెల్త్ సూపర్వైజర్లు: వెంకటరమణ రెడ్డి, అమృత టి.బి. నోడల్ పర్సన్: ప్రభాకర్ స్టాఫ్ నర్సులు: ప్రమీల, సుమైరా, ఎ.ఎన్.ఎం.లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## వార్డు సభలను వినియోగించుకోవాలి--

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ప్రజల ప్రయోజనం కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో వార్డు సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఆర్ఐ కిరణ్, టిపిఓ అశ్విని గాంధీ, ఇతర సిబ్బంది, వార్డు అధికారులు పాల్గొని ప్రజల నుండి వివిధ రకాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు వార్డుల్లో డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ప్రజలు వార్డు సభల్లో వినతి పత్రం అందజేశారు.

## ఆర్టీసీ స్వీపింగ్ కార్మికులను తొలగించడం చాలా అన్యాయం

మంథని రూరల్ ప్రభాతవార్త :



మంథని డిపోలో పనిచేస్తున్న స్లీపింగ్ కార్మికులను అన్యాయంగా తొలగించారని తిరిగి వారిని నియమించాలని కోరుతూ బుధవారం మంథని లోని మంత్రి శ్రీధర్ బాబు క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం అందించారు. ఆర్టీసీ యాజమాన్యం తొలగించిన స్విపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యాలయంలో మంత్రి పిఏ ఆకుల చంద్రశేఖర్ కు స్వీపింగ్ కార్మికులతో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని పట్టణంలోని ముత్యాలమ్మ వాడకు చెందిన నిరుపేద దళిత మహిళలు గత 20 సంవత్సరాలుగా ఆర్టీసీ డిపో మరియు బస్టాండ్ ప్రాంగణంలో స్లీపింగ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు ఉద్యోగాల కుదింపు పేరుతో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులను తొలగించడం చాలా అన్యాయమని అన్నారు అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పనిచేస్తున్న కార్మికులను తొలగించడం సరికాదని అన్నారు దీంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని దిక్కు దోచని స్థితిలో నిరుపేద దళిత కార్మిక కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిగారు వెంటనే స్పందించి నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన మహిళ కార్మికులను విధుల్లోకి తీసుకొని యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏల్పుల సురేష్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య డివైఎఫ్ఐ నాయకులు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబు రవి, స్వీపింగ్ కార్మికులు రాజమణి, రాజేశ్వరి ,వెంకటమ్మ, శంకరమ్మ ,రాజేశ్వరి, మమత ,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ

**మంథని రూరల్ ప్రభాతవార్త ;** ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం మండలం లోని మల్లేపల్లి గ్రామంలో సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం జల్ బంధన్ జల్ ఫన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎరుకల రాయమల్లు, వార్డుసభ్యులు గువ్వల ప్రశాంత్ ,బూడిద సందీప్, కొవ్వూరి శైలజ, గోసిక సునీత, ఎంపిడిఓ ఎం .డీ షబ్బీర్ పాషా , ఏ ఈ శ్రీధర్ , స్పెషల్ ఆఫీసర్ విజయ కుమార్, పంచాయతీ కార్యదర్శి రవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మహనీయునికి ఘన నివాళి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మహనీయులను స్పూర్తిగా తీసుకొని సామాజిక న్యాయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో ముఖ్య అతిథులు జగిత్యాల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## రామగిరిలో అంగరంగవైభంగా హనుమాన్ జయంతి వేడుకలు

సర్పంచ్ ప్రతిమ పివిరావు ఆధ్వర్యంలో శోభాయాత్ర

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం లో రత్నాపూర్, పన్నూరు, కల్వచర్ల ,బేగంపేట, నాగపల్లి, ఆదివారం పేట, బుధవారం పేట, చందనాపూర్, ముస్త్యాల, సుందిళ్ల, లద్నాపూర్ గ్రామాలలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో హనుమాన్ ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .అడ్రియాల గని జమ్ కో కంపెనీ జనరల్ మేనేజర్ వల్లేటి నరసింహారావు ఆధ్వర్యంలో సుమారు 800 మందికి అన్నదానం ఏర్పాట్లు చేశారు. అడ్రియాల గని ఎస్ ఓ టు జి ఎం బండి సత్యనారాయణ, జంకో కంపెనీ మేనేజర్ వల్లేటి నరసింహారావు, ప్రాజెక్టు మేనేజర్ బల్ల శ్రీధర్, మేనేజర్ ఎస్పీ సింగ్, ఇంజనీర్ చైతన్య, విఠల్ కంపెనీ ప్రతినిధి బండారి శ్రీకాంత్ ను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. వీరితోపాటు కల్వచెర్ల సర్పంచ్ రేండ్ల.శారద కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, బూరుగు రాజు గౌడ్ పూజలో పాల్గొన్నారు. రత్నాపూర్ నుండి సెంటినరీ కాలనీ, రాంనగర్ మీదుగా రత్నాపూర్ వరకు ద్విచక్ర వాహనాలతో శోభాయాత్ర భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు హనుమాన్ దేవాలయంలో హోమం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ సభ్యులు అబ్బా స్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, కేక్కర్ల ఉషా అశోక్, బత్తిని ప్రశాంత్,అల్లి రమేష్, పున్నం మనితేజ, బత్తుల రాజమణి రమేష్, స్థానిక నాయకులు సందెవేన. కుమార్, కొండు అంజన్న, కొండు లక్ష్మణ్,పబ్బా మొగిలిలతో పాటు బొంగురాల రవి,కెక్కర్ల.మోహన్, కేశవన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి

సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్

మంథని రూరల్ ప్రభాతవార్త:

గ్రామ ప్రజల సహకారంతో బిట్టుపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ తెలిపారు. గురువారం బిట్టుపల్లి గ్రామంలో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా గ్రామ ప్రజలకు విస్తృతంగా లబ్ధి చేకూరుతోందని అన్నారు. రైతులకు బోనస్, రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామంలో రైతు భరోసా పథకం కింద 834 మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 2 మంది, మహాలక్ష్మి ్మ పథకం కింద 110 మంది, గృహజ్యోతి పథకం కింద 149 మంది, పెన్షన్ లబ్ధిదారులు 52 మంది, కొత్త రేషన్ కార్డులు 36 మందికి మంజూరు అయినాయని అలాగే కళ్యాణ లక్ష్మి ్మ పథకం కింద 6 మంది లబ్ధి పొందినారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు, వార్డు సభ్యులు చిలివేరి కోమలత మల్లయ్య, కాసు ధర్మరాజు, గ్రామస్థులు పోగుల సాగర్, చేరుకుతోట భగత్, చల్ల సమ్మయ్య, మాధవరావు, నర్సయ్య, కాసు సమ్మయ్య, తుండ్ల సంతోష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ పాపన్న

ప్రభాతవార్త కోనరావుపేట

బడుగు, బలహీనవర్గాల ప్రజలు ఏకమైతేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కోనరావుపేట మండల గౌడ సంఘం అధ్యక్షుడు అబ్బసాని శంకర్ గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా గురువారం కోనరావుపేట మండల కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహం వద్ద పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి వారి త్యాగాలను కొనియాడారు. దోపిడి దారుల అరాచకాలను ఎదిరించి బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం నాయకులు కొనియాడారు. వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు.

## వార్డు సభలతో సమస్యల పరిష్కారం

\- కమిషనర్ హెచ్ఎం స్పందన



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" వార్డు సభలతో వార్డుల్లో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో, శాసన సభ్యులు సహకారంతో, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించబడినట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, వార్డు స్థాయి సమస్యలను గుర్తించి పరిష్కరించడం ఈ సభల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి, లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించినట్లు వెల్లడించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను నమోదు చేసి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

## జగిత్యాల కలెక్టరేట్‌లో దివ్యాంగుల సహాయ ఉపకరణాల దరఖాస్తుల పరిశీలన

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం దివ్యాంగులు, వయోవృద్ధులు,ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో సహాయ ఉపకరణాల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు,హైబ్రిడ్ వీల్ చైర్ల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధృవపత్రాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణ దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ చైర్‌పర్సన్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత అధ్యక్షతన ఈ పరిశీలన ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా బధిర, అంధ,భౌతిక దివ్యాంగులను అధికారులు వ్యక్తిగతంగా కలిసి వారి అర్హతలను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ప్రభుత్వ సాయం అందేలా చూడడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి,జిల్లా రవాణా అధికారి,జిల్లా సంక్షేమ అధికారులు పాల్గొని దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేశారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామం వైపు అంతర్గామ అడుగులుగ్రామ పంచాయతీకి బైక్ విరాళం ఇచ్చిన సుభాష్ ఘనంగా సన్మానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గురువారం అంతర్గామ గ్రామంలో గ్రామ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు మండల పంచాయతీ ప్రత్యేక అధికారి కందుకూరి రవిబాబు,సర్పంచ్ రమ్య నోముల శేఖర్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు హాజరయ్యారు. మార్చి 6 నుండి 15 వరకు గ్రామంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా ప్రతిజ్ఞ చేశారు. దీనికి నిదర్శనంగా,గురువారం చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్లేట్లను కాకుండా,కేవలం స్టీల్ ప్లేట్లను మాత్రమే వాడి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలోని ఇరుకైన వీధుల్లో చెత్తను సేకరించేందుకు రెండు ప్రత్యేక ట్రై సైకిళ్లను సిద్ధం చేశారు. ఈ ట్రై సైకిళ్లను లాగేందుకు వీలుగా గ్రామానికి చెందిన ఖ్యాతం సుభాష్ తన మోటారు బైక్‌ను గ్రామ పంచాయతీకి విరాళంగా అందజేశారు. గ్రామాభివృద్ధిపై ఆయన చూపిన చొరవను అధికారులు,ప్రజా ప్రతినిధులు కొనియాడుతూ,ఆయనను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, గ్రామానికి చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలిచింది

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



ప్రజా ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా గురువారం గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించగా, వేములవాడ పట్టణంలోని!!25!!వార్డులో వార్డు సభ నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. !!ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. వేములవాడ పట్టణంలోని 25!!వార్డులో ఆరు గ్యారెంటీల అమలు, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న వారి వివరాలు చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్లు, ఇతర ప్రభుత్వ పథకాలతో లబ్దిపొందుతున్న వారు తమకు జరుగుతున్న మేలు వివరించారు. వివిధ పథకాల ద్వారా ఆదా అవుతున్న డబ్బులను తమ పిల్లల ఉన్నత చదువులకు, పొదుపు వైపు మళ్ళిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.!!ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ఉన్నారని తెలిపారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి!!15!!లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్దిదారులకు త్వరలో!!5!!లక్షల జీవిత బీమా కల్పించనున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ. 2!!లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామని వివరించారు. రూ.14,!!600!!కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల సన్న బియ్యం పంపిణీ చేసి సంవత్సరం అయిన సందర్భంగా!!అసెంబ్లీ లో!!ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు సన్నం బియ్యంతో భోజనం చేశారని గుర్తు చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రకియ అని ప్రకటించారు. ఎప్పుడు దరఖాస్తు చేసుకున్న నూతన రేషన్ కార్డు,!!కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఉందని చెప్పారు.!!200!!యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,!!సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దేశంలో ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు లేదు.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. చెక్కపల్లివట్టేముల రోడ్డు నిర్మాణానికి అదనంగా నిధులు మంజూరు చేసి పనులు త్వరలోనే ప్రారంభం చేస్తామని వెల్లడించారు.

## అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ ముందంజ

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరు కాగా జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపేదప్రజలకు అండగా నిలుస్తుందని. తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మాడల్ గా మారిందని కొనియాడారు. జూన్ 2నుండి రాష్ట్రము లోని 1 కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు లబ్దిదారులకు 5 లక్షల జీవితబీమా కల్పించనున్నట్లు అయన ప్రకటించారు గత పదేళ్లలో నిలిచిపోయిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియను పునరుద్దించామని ఇది నిరంతర ప్రక్రియగాకొనసాగుతుందని స్పష్టం చేసారు



## ఆశిరెడ్డిపల్లి లో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పుస్తక ప్రదర్శన, సామూహిక పుస్తక పఠన కార్యక్రమాన్ని నిర్వహిం చారు,. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత మాట్లాడుతూ...మంచి పుస్తకాలు పిల్లలకు మంచి స్నేహితులుగా, మార్గదర్శకులుగా నిలుస్తాయన్నారు. పుస్తక పఠనం పిల్లలలో ఊహాశక్తి, సృజనాత్మకత, ఏకాగ్రతను పెంపతాయన్నారు. భాషా నైపుణ్యాలను, పదజాలాన్ని మెరుగుపరుస్తుంది. నేటి డిజిటల్ యుగంలో పిల్లలు మొబైల్ ఫోన్లతో కాలాన్ని వృధా చేసుకోవద్దన్నారు. నిత్యం పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోనీ గొప్పగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపతి రమేష్, అర్చిత, తిరుమల విద్యార్థులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో బుధవారం రాత్రి చందుర్తి సాధు సజ్జన భజనమండలి కళాకారులచే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి చరిత్ర నాటక ప్రదర్శన నిర్వహించారు, తిప్పని శ్రీనివాస్ ,తిప్పని రవి తిప్పని నరేష్, తిప్పని సురేష్ ,తిప్పని శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరిగింది, కళాకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎల్లపోశెట్టి, కళాకారుల ఫోరం రాష్ట్ర నాయకులు బొజ్జ కనకయ్య, బొడ్డు రాములు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నాటకంలో పాత్రధారులుగా మర్రి లక్ష్మయ్య, దేవుడు మల్లేశం ,పులి సత్తయ్య, మేడిశెట్టి రాజు, రాజూరి జనార్దన్ ,షిరిడి మల్లేశం, లక్ష్మణ్ ,సందీప్, దారం నరసయ్య మర్రి శంకరయ్య, మల్లేశం, తిప్పని శ్రీనివాస్ వేణు ,మర్రి నికిత మర్రి భుమేష్ ,తిప్పని భుమేష్ ,చింతం వెంకటి ,కోన దేవరజం తదితరులు నాటకంలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ పోతరాజు భారతి నాగేశం ఉప సర్పంచ్ వేణు, చందుర్తి సర్పంచ్ పులి సత్తయ్య , మాజీ సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు ,కత్తి తిరుపతి , మాజీ సర్పంచ్ ఆనందం, మాజీ సర్పంచ్ బీమారాజు కనుకరాజు, దేవస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇక్కడ సర్పంచ్ కుంటెల్లి నాగరాజ్, ఉప సర్పంచ్ శ్రీరామోజి సాయికిరణ్, గౌడ కులస్తులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

సీఐ వెంకటేశ్వర్లు

చందుర్తి ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రత పాటించాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ అన్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో పిటిక్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాల పరిశుభ్రతను పాటించి సమాజానికి మంచి సందేశం ఇవ్వాలన్నారు. ప్రతివారం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు,ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సతీష్, హెడ్ కానిస్టేబుల్స్ రామస్వామి, మల్లేశం, కానిస్టేబుల్స్ ప్రమోద్, రవి, ప్రవీణ్, కిషన్, మహేష్, సిరి వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట గ్రామసభ రసాభాస

ఆరు గ్యారెంటీలపై నిలదీసిన గ్రామస్తులు

సమాధానం చెప్పలేని ప్రజాప్రతినిధులు, అధికారులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామసభలలో ప్రభుత్వం తీరు పై గ్రామస్తులు మండిపడ్డారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని నిలదీశారు. కోనరావుపేట మండలంలోని రామన్నపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. ముందుగా ప్రభుత్వం అమలు చేసిన పథకాలను అధికారులు వివరించారు. దీంతో ఒక్కసారిగా గ్రామస్తులు లేచి ఆరు గ్యారెంటీలు ఎక్కడ అమలయ్యాయని ప్రశ్నించారు. రైతు భరోసా రెండు దఫాలు రాలేదని, రూ.500లకే గ్యాస్ సిలెండర్, గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లు కరెంటు ఫ్రీ వంటి పథకాలు ఏ ఒక్కరికి కూడా పూర్తిస్థాయిలో అందడంలేదని అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్లు సైతం అర్హులకు కాకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు తమకు నచ్చిన వారికి ఇచ్చారని విమర్శించారు. గ్రామస్తులు పథకాలపై ప్రశ్నిస్తే ప్రజాప్రతినిధులు, అధికారులు సమాధానం చెప్పలేక ఉండిపోయారు.

## హనుమాన్ దేవాలయంలో ఎస్పీ పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:



చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అగ్రహారంలోని హనుమాన్ దేవాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బిగితే గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ స్వామివారిని దర్శించుకొని పూజలు చేపట్టారు. తదనంతరం ఎస్పీకి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎస్పీ వెంట డీఎస్పీ శ్రీనివాస్, పట్టణ సిఐ వీరప్రసాద్, ఆర్ఐ సురేష్, ఎస్ఐ రాజు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న దేవస్థానంలో ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దేశస్థానం అభివృద్ధిలో భాగంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారికి ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా వీరాంజనేయ స్వామివారికి మంత్రోచ్ఛరణల మధ్య సుప్రభాత దారాభిషేకం, మహాపూజలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం పరిధిలోని అనుబంధ ఆలయాలలో పరివార దేవతలకు, ఆలయంలో ఉన్న హనుమాన్ మూల మూర్తులకు మేళ తాళాల మధ్య వేద స్వస్తి మంత్రాలతో చందనాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న భీమన్న ఆలయాలతోపాటు అనుబంధ ఆలయాలను మామిడాకులు, కొబ్బరాకులతో చేసిన తోరణాలు, రంగు రంగుల పూలతో అందంగా అలంకరించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. దీంతో ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ అర్చకులు, వేద పండితులు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

**నెల రోజుల పాటు పోలీసుల నిఘా**

**అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిషేధంనిబంధనలు**

**ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:**

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ నెల రోజుల పాటు జిల్లా అంతటా పోలీసుల కట్టుదిట్టమైన నిఘా కొనసాగుతుందని ఆయన తెలిపారు.పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు మరియు నిరసన కార్యక్రమాలు నిర్వహించరాదని ఎస్పీ ఆదేశించారు. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా గుంపులుగా ఏర్పడటం, బహిరంగ ప్రదేశాల్లో ఆందోళనలు చేపట్టడం నిషిద్ధమని



పేర్కొన్నారు.నిబంధనలను అతిక్రమించి ఎవరైనా సమావేశాలు లేదా ర్యాలీలు నిర్వహిస్తే, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు మరియు రాజకీయ నాయకులు ఈ విషయాన్ని గమనించి శాంతిభద్రతల నిర్వహణలో పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు

# నిందితుల పై పలు జిల్లాలో కేసులు

**.తంగళ్ళపల్లి ప్రభాతవార్త..**

ముగ్గురు అంతర్ జిల్లా దొంగలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.నిందితులపై పలు జిల్లాల్లో కేసులు ఉన్నట్లు సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరరావు సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం తాడూరి గ్రామానికి చెందిన సాసాల లక్ష్మి ్మ అనే మహిళ తన ఇంటికి తాళం వేసి తన కూతురు వద్దకు వెళ్లగా ఈనెల 30న తెల్లవారు జామున ఎవరో గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న సుమారు 02 తులాల బంగారం,11 తులాల వెండి ఆభరణాలు,03వేల నగదును ఎత్తుకొని పోగ సాసాల లక్ష్మి ్మ తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ఎస్.ఐ ఉపేంద్ర చారి కేసు నమోదు చేసి స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా సాంకేతికత ఆధారంగా నిందుతులను పట్టుకున్నట్టు తెలిపారు.చందుర్తి మండలం జోగపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అజ్గర్ పాషా,చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన పిట్టల రవీందర్,వేములవాడ మండలం సుభాష్ నగర్ కి చెందిన సామల బాలకిషన్ లుగా గుర్తించి మండపెల్లి గ్రామ శివారులో పట్టుకొని విచారించగా వారి వద్ద దొంగిలించిన 02 తులాల బంగారు ఆభరణాలు,11 తులాల వెండి అభరణాలను స్వాధీన



పర్చుకొని రిమాండ్ కి తరలించడం జరుగుతుందన్నారు.నిందితులపై వివిధ జిల్లాలో నమోదైన కేసుల వివరాలు మహమ్మద్ అజ్గర్ పాషా సిరిసిల్ల జిల్లాలో దొంగతనం కేసులు 21,పిట్ల అరవింద్ కరీంనగర్, జగిత్యాల,సిరిసిల్ల జిల్లాలో 08 దొంగతనం కేసులు,బాలకిషన్ పై సిరిసిల్ల,సిద్దిపేట జిల్లాలో దొంగతనం కేసులు 06 ఉన్నాయని తెలిపారు.చాకచక్యంగా వ్యవహరించి కేసు ఛేదించి దొంగలను పట్టుకున్న తంగళ్ళపల్లి ఎస్సై ఉపేందర్ చారి,పోలీస్ సిబ్బంది సంపత్, అరవింద్, శ్రీనివాస్ లను అభినందించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రూరల్ నాగేశ్వరరావు,ఎస్సై ఉపేందర్ చారి,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# ఇండేన్ గ్యాస్ పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**ముస్తాబాద్ ప్రభాతవార్త**

:ప్రాత్యాత్య దేశాల్లో యుద్ధం అరంభం నుండి డీజిల్,పెట్రోల్,గ్యాస్ కొరత ఉందని సోషల్ మీడియా లో ప్రజలు దుష్ప్రచారాలు చేశారు.ఈ అంశాన్ని ఉద్దేశించి మండల ఎస్సై గణేష్ డీజిల్,పెట్రోల్,గ్యాస్ కొరత లేదు,సరిపడా స్టాక్ వుందని,ఎవరైనా సోషల్ మీడియాలో పెట్రోల్,డీజిల్,గ్యాస్ పై వదంతులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని ఎస్సై తెలిపిన,మండలములో వున్న సరోజా ఇండేన్ గ్యాస్ పై కొందరు కావాలనే కక్ష ్యసాధింపు చర్యల్లో భాగంగా గ్యాస్ మాపియా అంటూ,హోటళ్లకు,ఇతరులకు గ్యాస్ ను అక్రమంగా విక్రయిస్తున్నామని అసత్య ఆరోపణలు చేస్తున్నారు.దీనిపై మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, కనీసం ఇండేన్ గ్యాస్ యజమాని వివరణ తీసుకోకుండా కొన్ని పత్రికల్లో కథనాలు వ్రాయడం చాలా బాధాకరమని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలములో గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ ను పంపిణీ చేస్తున్నాము,అందుబాటులో వున్న సిలిండర్ లు ఇచ్చే క్రమములో కొంతఆలస్యం అవుతుందని అన్నారు.మాపై కావాలనే కక్ష ్యపూర్వకంగా పత్రికల్లో కథనాలు,సోషల్ మీడియాలో వదంతులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని దామోదర్ రావు అన్నారు

# ఆలయ అఖండ జ్యోతికి ప్రత్యేక గుర్తింపు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

చాళుక్యుల కాలంలో నిర్మించబడి ఎంతో విశిష్ట గల గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలోని అఖండ జ్యోతి కి గుర్తింపు లభించింది. దాదాపు 700 సంవత్సరాలుగా నిరంతరాయంగా వెలుగుతున్న అఖండ జ్యోతి (నందా దీపం) కు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ప్రత్యేక గుర్తింపు లభించింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ డాక్టర్ చింతపట్ల వెంకటాచారి, డాక్టర్ టీ.వి అశోక్ కుమార్ తిరునగిరి చేతుల మీదుగా గుర్తింపు పత్రాన్ని గురువారము ఆలయ ప్రతినిధులకు అందజేశారు. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో విశేషంగా నిలిచిన పవిత్ర జ్యోతి, నిజాం కాలం నుండి నేటి వరకు ఆరిపోకుండా వెలుగుతుండటం గ్రామ ప్రజల భక్తి, సంప్రదాయ పరిరక్షణ, ఆధ్యాత్మిక నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. జ్యోతి నిరంతరం వెలుగుతుండడం గ్రామంలోని ప్రజలు సుభిక్షం గా ఉండి, ఐశ్వర్యం, ధాన్య అభివృద్ధితో విరుజిల్లుతారని స్థానిక భక్తులు ప్రగాఢ విశ్వాసంతో భావిస్తారు. నిత్యం ఇంధనం సమకూర్చి ఈ పవిత్ర జ్యోతిని కొనసాగిస్తూ రావడం ఆధ్యాత్మిక సేవగా గుర్తించబడింది. శతాబ్దాలుగా కొనసాగుతున్న విశిష్ట అఖండ జ్యోతి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేక రికార్డుగా గుర్తించింది. అఖండ జ్యోతి ప్రత్యేక గుర్తింపు ద్వారా ఆలయ గ్రామ ఆధ్యాత్మిక వైభవాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత వెలుగులోకి తీసుకురానుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గుర్తింపు పత్రం అందింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లు గారి నర్సాగౌడ్, కలకుంట్ల కిషన్ రావు, అక్కపల్లి బాలయ్య, చేపూరి కిషన్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# గ్రామ గ్రామాన గ్రామసభలు

**వలిగొండ ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రగతి ప్రణాళిక గ్రామసభలు గురువారం గ్రామ గ్రామాన సర్పంచుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. వలిగొండ మండల కేంద్రంలో ని స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచి కుంభం వెంకట పాపిరెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, తహసిల్దార్ దశరథ, ఎస్సై యుగంధర్ గౌడ్ వివిధ శాఖల అధికారుల, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల సమక్షంలో గ్రామసభ సాఫీగా సాగినది. ఈ సందర్భంగా వివిధ శాఖ అధికారులు ప్రగతి నివేదికను వినిపించారు. ఇలాంటి సమస్యలు ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలియజేయాలని వాటి పరిష్కారం కోసం సర్పంచ్ తో పాటు పాలకమండలి సభ్యులు అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట పాపిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పార్టీలకతీతంగా పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సహకరించితే అభివృద్ధి పరుచుకుందామని అన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ సందీప్ రెడ్డి,వ్యవసాయ శాఖ మండల అధికారిని అంజనీ దేవి, మండల విద్యాధికారి భాస్కర్, విద్యుత్ ఏఈ నరసింహ, వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రముఖులు, అమ్మ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# శుభోదయ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**




శుభోదయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో సిరిసిల్లలో పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందాం కళా చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అకాడమిక్ సిలబస్ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. సంస్కృతిక కార్యక్రమాలతో పిల్లలు చాలా బాగా అలరించారన్నారు.అనంతరం కరస్పాండెంట్ శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది చేరేవరకు నిరంతరం కృషి చేయాలన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి లతారెడ్డి,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ పద్మ శ్రీ,ఉపాధ్యాయులు సరిత, కీర్తన,లావణ్య,లావణ్య,సాయి ప్రియ, విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాలదారులకు పండ్లు మజ్జిగ పంపిణీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



హనుమాన్ జయంతి పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని ఉస్మాన్ పూరాలో హనుమాన్ మాల దారుల స్వాములకు గురువారము పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. పలువురు స్వాములకు పండ్లను అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, వార్డు సభ్యులు ఆమెర్ యువకులు అదిప్ అర్మాన్, జవాద్ అహ్మద్, అజీమ్, సూఫియాన్, రిజ్వాన్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తుల ర్యాలీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త**

:హనుమాన్ నామస్మరణ మార్మోగింది. హనుమాన్ జయంతి పురస్కరించుకొని హనుమాన్ భక్తులు గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా ర్యాలీ కొనసాగింది. పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు ర్యాలీలో పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు నిత్య వసర సరుకులు పంపిణీ

**్ర ముస్తాబాద్ ప్రభాత వార్త**

:చికోడ్ గ్రామానికి చెందిన కరెడ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతానికి సిద్దిపేట1టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు.గ్రామ సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు ఎస్సై శ్రీనివాస్ రెడ్డికి పంచాయతీ కార్మిక సిబ్బంది యొక్క పరిస్థితుల గురించి తెలుపగా వెంటనే స్పందించిన శ్రీనివాస్ రెడ్డి గురువారం పారిశుధ్య కార్మికులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు,మహిళలకు అదనంగా చీరెలు,తువలాలు అందజేశారు.అనంతరం కార్మికులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అస రంజిత్,వార్డు సభ్యులు కారేడ్ల మల్లారెడ్డి,తిర్మల్ రెడ్డి,నర్సా రెడ్డి,రాజిరెడ్డి,యాదగిరి రెడ్డి,గ్రామ మహిళా సంఘాల నాయకులు,నాయకురాలు లు పాల్గొన్నారు.

